THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES.

OFFICIAL REPORT

Fity second day of the First Session of the

Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 3rd August, 1962.

The House met at Three of the Clock.

(*Mr. Speaker in the Chair*)

ORAL ANSWERS TO QUESTIONS

LEASE OF THE HYDERABAD PALACE AT NEW DELHI

781—

1869 Q.—*Sri A. Ramachandrareddy* (*Bhongir*) :- Will hon. the Chief Minister be pleased to state :

(*a*) the amount being paid per annum by the Central Government towards the lease of the Hyderabed Palace at New Delhi ;

(*b*) whether the Central Government have purchased that building; and

(*c*) if not, the price at which the Government is prepared to sell that building ?

The Chief Minister (*Sri N. Sanjeeva Reddy*) :-

(a) Rs 1,25,000/- per annum

(b) Not so far.

(c) The Government of India expressed its desire to purchase it. This State Government offered to sell it at its market price of about a crore of rupees.

(శ్రీ) ఏ. రామచంద్రారెడ్డి .— గత పాలుగు ఐదు సంవత్సరాలనుండి, కేంద్ర ప్రభుత్వము కొనడానికి సిద్ధంగా వున్నదనే సమాధానం వస్తున్నది. మరి ఎందుకు ఆలస్యం అవుతున్నది ?

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి — అదీ ప్రభుత్వమే; ఇదీ ప్రభుత్వమే. Book value కు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం వారు ప్రయత్నము చేస్తున్నారు. Market price కు అమ్మాలని మనము ప్రయత్నం చేస్తున్నాము. కాబట్టి ఆలస్యం అవుతున్నది. మన ఆస్తి మన దగ్గిరనే వున్నది. వారు ఆలోచనలో ఉన్నారు.

(శ్రీ సి. బాలిరెడ్డి (పులివెందుల) :—మన రాష్ట్రంనుండి ఎవరైనా వెళ్లితే అక్కడ దిగడానికి ఒక భవనం వుంటే మంచిది గదా! ఎందుకు అమ్మాలి? అమ్మకుండా ఉండడానికి ఏమైనా ఆలోచన చేస్తారా?

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— ఎవరైనాపోతే దిగడానికి ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించినది ఒక చిన్న Guest House వేరేవుంది. ఇదిమాత్రం పెద్ద ఇల్లు. The biggest building, perhaps in Delhi. అంత పెద్ద ఇల్లును మనం భరించ లేము, మనకు అవసరం లేదు. దానికి maintainance ఖర్చులు చాలా అవు తాయి. వారు దానిని All India Guest House క్రింద పెట్టుకున్నారు. ఎవరైనా Russians గాని లేక ఇతర పెద్ద పెద్ద Guests గాని వస్తే అందులో ఉంచడానికిగాను ఏర్పాటు చేసుకున్నారు. దాని ప్రక్కనే, ఆ compound లోనే మనకు చిన్న Guest House వున్నది. అది మనకు చాలు.

(శ్రీ వి. విశ్వేశ్వరరావు :— దానికి అద్దె ఎంత వస్తుంది? Central Government ఏ purpose కొరకు దానిని వినియోగిస్తుంది?

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— ఈ రెండు ప్రశ్నలకు answer చేశానండి. రూ. 1,25,000 Guest House క్రింద ఉపయోగించుకుంటున్నారు.

(శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ)—అధ్యక్షా, Centra Government వారు Book value కు కొనాలని, మరి మనమేమో market value కు అమ్మాలనే ప్రయత్నం చేస్తున్నప్పుడు, Central Government గాక, ఇంకా private వ్యక్తులు ఎవరైనా కొనడానికి వస్తే, మనము అమ్మడానికి సిద్ధంగా వున్నామా?

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—Central Government వారు మాకు వద్దు, మీరు అమ్ముకోండి అంటే, ఆ విధంగా చేయడానికి వీలవుతుంది. బొంబాయిలో వున్న ఇల్లును ఆవిధంగానే చేశాము. మొదట వారు వద్దు అన్నారు. తరువాత advertise చేసి Tenders Call for చేసిన తరువాత one week notice ఇస్తే, Tenders ఏ ధరకైతే వచ్చినాయో, ఆ ధరకే వారు కొన్నారు. దీనిని కూడా వారు వద్దు అంటే, అప్పుడు మనము ఎవరికైనా అమ్ముకోడానికి ప్రయత్నం చేయవచ్చును.

10% Cut in the Secretariat Staff.

782—

*1940 *Q.—Sri P Subbaiah (Yerragondipalem)*:—Will hon. the Chief Minister be pleased to state:

(*a*) whether it is a fact that State Government has ordered for 10% cut in the Secretariat staff;

(*b*) if so, what are the reasons for such a retrenchment;

(*c*) how many are going to be affected; and

(*d*) what would be the amounts that could be saved therefrom?

Sri N Sanjiva Reddy —

It has been decided to secure a 10% economy in the establishment charges.

(*b*) It is felt that the growth of establishment in recent years has been very much in excess of actual requirements and that a 10% cut in the establishment charges can be secured without detriment to efficiency.

(*c*) It is difficult to give an estimate of the number of persons who are likely to be affected by this measure since the 10% cut applies to the establishment charges and not to the number of persons in each category It has been left to the Departments to secure economy to the extent of 10% in the existing establishment charges. They will secure this economy by avoiding filling up of vacant posts, abolishing some of the existing posts, wherever found possible, etc. Care will be taken to see that cases of discharge and hardship are minimised

(*d*) So far as the Secretariat is concerned, the measure when fully implemented, is estimated to result in savings to the extent of about Rs. 7.69 lakhs per annum

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి)—అధ్యక్షా, ఇదివరలో Economy Committee వచ్చినప్పుడే చాలావరకు Economy observe చేయడం జరిగింది. అప్పుడు ఆయా Departments లో retrenchment జరిగింది. ఈ retrenchment Finance Department కు కూడా apply అవుతుందా?

(శ్రీ) ఎన్. సంజీవరెడ్డి:—Economy observe చేయాలని అన్ని Departments కు తెలియజేయడం జరిగింది. ఈ రెండు మూడు సంవత్సరాలలో కొత్తగా సృష్టించబడిన posts ఏవైనా superfluous గా వుంటే, వాటిని తగ్గించడం జరిగింది. ఉదాహరణకు, Fire Servise లో ఒక D. I. G. of Police ఉండడం అనవసరమనుకొని, వెంటనే ఆ post ను abolish చేసి ఆయనను Commissioner గా post చేయడం జరిగింది. ఇలాగా కొత్తగా సృష్టించబడినవి, అనవసరమనుకుంటే వాటిని తగ్గించమని చెప్పాము. తగ్గిస్తున్నారు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఈ పద్ధతి ఆయా Gazetted Posts కా? లేక Non Gazetted Posts కు కూడానా?

(శ్రీ) ఎన్. సంజీవరెడ్డి:—ఇది Non-Technical administrative Posts కే వర్తిస్తుంది. Fire Service లో D. I. G. post Technical post కాదు. It is not a technically administrative post.

Sri Vavilala Gopalakrishnayya:—My point is whether it is for Gazetted posts or for the non-Gazetted Posts?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి —ఏది అంటారు?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఈ retrench విషయం.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి.—ఇది పైనుంచి క్రిందివరకు అన్ని Posts కు apply అవుతుంది. For instance there is additional Secretary who is newly created and we don't feel it. He may be Gazetted man but still he will be posted some where else and some other.

శ్రీ వి. సత్యనారాయణ — ఈ retrenchment విషయములో ఏమైనా సూత్రాలునిర్ణయించారా? లేకపోతే indiscriminate గా తీసి వేస్తారా? అట్లా చేస్తే చాలా మందికి నష్టం రావచ్చు. అందుకొరకు ఏ ఏ సూత్రాలు నిర్ణయించారో తెలవిస్తారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి.— Economy సంపాదించడం మొదటి సూత్రం. తరువాత ఏది అవసరమైన post ఏదికాదు అనే విషయము చూసుకొనేది Head of the Department కు వదిలి పెట్టాము.

శ్రీ సి. బాలిరెడ్డి.— Clerk level లో చాలా super fluous గా వుంది. అది చాలా ముఖ్యమైనది. ఆ విషయము ఏమైనా ఆలోచన చేస్తారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి.—అది All India pattern పై ఏర్పాటు చేయబడినది. నాకు కూడా తెలుసు-కొన్ని superfluous గా కనబడుతాయి. మన State లోనే కాదు మిగతా States లో కూడా ఈ staff ను ఏర్పాటు చేశారు. కాబట్టి అది రద్దు చేసే ముందు supperfluous గా వుంచని చెప్పితే, వారు ఆలోచించితే, అన్ని States లో రద్దు చేయడానికి వీలు అవుతుంది.

శ్రీ కె. వి నారాయణరెడ్డి (కమలాపూర్) :—10 % economy తో ఎంత saving అవుతుందని అంచనా వేశారు?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి.—చెప్పాను. If he wants some information, Sir, I am prepared to give again. ఒక Secretariat లో మాత్రమే 7.69 lakhs.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇదివరలో Additional Secretaries అనిచెప్పి, అవసరం లేకున్నా, promote చేయడం జరిగింది. అందువల్ల ఆ posts ను తిరిగి Assistant Secretary posts చేస్తే బహుశా economy చాలా observe చేసినట్లు అవుతుంది. అదేమైనా ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి.—సరిగా వినబడలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అప్పుడు కొందరు Assistant Secretaries ను promote చేయాలనే ఇబ్బంది వస్తే, వారికి ఆ cadre లేనందున, అందరిని Additional Secretaries గా promote చేయడం జరిగింది. ఇప్పుడు వారందరు superfluous గా వున్నారు. వారందరిని కూడా degrade చేసినట్లయితే economy చాలా వరకు observe చేసినట్లవుతుందని నా మనవి. మీరు కోరిన ఆరు లక్షల రూపాయల డబ్బు తేలికగా వస్తుంది. అదేమైనా ఆలోచిస్తారా?

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి —That is the thing, Sir, which I am not able to answer. క్రింది వారిని ముట్టుకొనక పై వారిని ఇద్దరు ముగ్గురిని తగ్గిస్తే మాత్రం ఆరు లక్షల రూపాయలడబ్బు వస్తుందని చెప్పడం, ఊరికే ఏదో-facts and figures ఏమీ లేకుండా irresponsible గా మాట్లాడడం అవుతుందేమోగాని నేను మాత్రం చెప్పలేను ఆ మాట Economy observe చేయాలంటే ఎక్కడ అవసరమైతే అక్కడ తీసివేయాలిగాని క్రింద పైన అనే సమస్యకాదు. పై వారినే తీసివేయాలి, పైననే వుంది ఖర్చు అనే insulation నేను ఒప్పుకోను.

(శ్రీ ఎన్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినదాని ప్రకారం, ఎంతమంది effect కాబోతున్నారనేది ఇప్పుడు చెప్పడం సాధ్యం కాకపోయినప్పటికి, implementation అయినతర్వాతనుండి ఇప్పటివరకు ఎంతమంది Gazetted Officers మరి ఎంతమంది non-Gazetted Officers తగ్గించ బడ్డారు? అదేమైనా సెలవిస్తారా?

Sri N Sanjeeva Reddy —It is a separate question, Sir.

(శ్రీ కె ఎల్. నరసింహారావు (ఎల్లందు) —అధ్యక్షా, ఈ 10% cut వచ్చినప్పుడు, ఎలాగో కొంతమందిని తగ్గించక తప్పదు అట్లా తగ్గించే సందర్భంలో వీరిని ఇండ్లకు పంపిస్తారా? లేక ఇతరత్రా సర్దడానికి ఏమైనా ఆలోచిస్తారా?

(శ్రీ ఎన్ సంజీవరెడ్డి —ఇండ్లకు పంపించే ప్రశ్నే రాదండి. They will be observed some where for instance (As I said) Director of Fire Service post ను తీసివేశాము-అతడు ఇంటికి పోతాడా? He has come as Commissioner of Police ఆ రకంగా సర్దుతారు కాని ఎవరినీ ఇంటికి పంపరు. No permanent staff can be sent.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం (మాడుగుల)·—మరి 10% cut ఎలా వస్తుంది?

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి —అధ్యక్ష మహాశయా, Service Commission ద్వారా కాకుండా, Temporary Staff intimated గా పెరిగిపోయిన సంగతి అందరికి తెలుసు. Regular staff appointment కాదు. అవి Permanent Posts కావు. Temporary గా ప్రతి Department లో appointment చేసుకోవడం జరిగింది. వాటికి ఎప్పుడో రెండు, మూడు సంవత్సరాల తర్వాత exemptions మొదలగునవి కావాలని అడగడం జరుగుతుంది.

(శ్రీ తెన్నేటి విశ్వనాథం·—ఈ recruitment stage లో కొంత జాగ్రత్తగా ఉంటేనే మంచిది. ఎందుకంటె వాళ్లను 3, 4 ఏళ్లు ఉంచుకొన్న తరువాత పంపించడం అంటె, వారికి, వారి భార్యా బిడ్డలకు కొంచెం కష్టంగా ఉంటుంది.

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి —అది నిజమేగాని, ఇప్పుడు circulars strict గా issue చేయబడినాయి. ఎప్పుడు కూడా ఈ temporary staff ను తీసుకోకూడదని, Service Commission వాళ్లే direct గా recruit చేయాలని కాని emergency గా అప్పుడుడప్పుడూ చేస్తూ ఉంటారు. One year లోపల వారిని

regularise చేయవలెనని కూడా చెప్పాము. కాబట్టి అంత ఎక్కువ additional staff లేకుండా, అంచె non-selected candidates లేకుండా ఉండేటట్లు చేసుకొంటున్నాము.

(శ్రీ) మహమ్మద్ ఇస్మాయిల్ (సామల్‌కోట):—ఈ Economy drive లో Heads of Departmentsకు, వారి ఉద్దేశం ప్రకారంగా ఏవిధంగా economy చేయాలో ఆవిధంగా చేయడానికి వారికి అధికారం ఇచ్చామని చెప్పినారు. ఆవిధంగా కాకుండా, ఏ డిపార్టుమెంటులోనుంచి ఎంత economy చేయవచ్చు, ఏ ఆఫీసరును తీసివేయవచ్చు, ఎంతమంది క్రింది ఉద్యోగస్తులను staff ను తీసివేయవచ్చునని ప్రతి Department నుంచి ఒక రిపోర్టు తెప్పించి దాన్ని ఆలోచించి ప్రభుత్వమే ఈ economy పని చేస్తే బాగుంటుందేమో ఈ సూచనను గురించి ఆలోచిస్తారా ?

(శ్రీ) ఎన్. సంజీవరెడ్డి:—ఆదేశం ఇచ్చామంటే, వారే తీసివేస్తారని కాదు. ఆ రిపోర్టుకూడ వస్తుంది. ఉదాహరణకు Social Welfare Department ఉన్నది. దానికి Concerned Minister నేను. ఈ economy విషయంలో వాళ్ల proposals set up చేశారు, ఈ Sections లో ఇంతమందిని తీసివేయడానికి వీలు అవుతుందని, అవతల మేము దానిని approve చేస్తేనే తీసివేస్తారు గాని, వాళ్లంతకు వాళ్లే తీసివేయడానికి అధికారం ఇవ్వలేదు. ఆ Department లో ఎవరెవరిని తీసివేస్తే, వాళ్లకు ఇబ్బందిగాని, అభ్యంతరంగాని లేకుండా ఉంటోంది, అది వాళ్లనే చెప్పమని అన్నాము.

(శ్రీ) ఎమ్. రామగోపాలరెడ్డి (మైదారం):—ఈ excess staff ను appoint చేయడం అనేది 1959 కి 1962 కి మధ్య జరిగిందా లేక అంతకుముందు జరిగిందా?

(శ్రీ) ఎన్. సంజీవరెడ్డి:—ఇది అప్పుడప్పుడు ఎప్పుడు కూడా జరుగుతూనే ఉంటుంది. ఈ ప్రభుత్వము ఉన్నప్పటినుంచి జరుగుతూనే వచ్చింది. అది కొత్త వ్యవహారం కాదు.

I.A.S. Training Centre.

783—

*2035 *Q.—Sri V Satyanarayana*:—Will hon. the Chief Minister be pleased to state :

(*a*) whether it is a fact that Central Government are considering a proposal for establishing one I.A.S. Training Centre in Andhra Pradesh, and

(*b*) if so, its location

Sri N. Sanjiva Reddy:—

(*a*) No proposal for establishing an I.A.S. Training Centre in Andhra Pradesh has been received from the Central Government.

(*b*) Does not arise.

(శ్రీ) వి. సత్యనారాయణ —ఈ I. A. S. selections విషయంలో మన రాష్ట్రాన్ని పోల్చుకొన్నప్పుడు, ఈ competitive examinations, చాలా తక్కువ results వస్తున్నాయి అటువంటప్పుడు ప్రభుత్వము ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని ఏదైనా ప్రయత్నం చేస్తుందా?

(శ్రీ) ఎన్ సంజీవరెడ్డి:—మనము కావలసివస్తే, మన candidates కు యూనివర్సిటీలో ఏదైనా training course ఏర్పాటు చేసుకోవచ్చు. దానికి కావలసిన training ఇచ్చి, మన candidates ను train up చేయవచ్చు. మన centre నుంచి proposal వచ్చిందా అన్నారు. అలాంటిది ఏమీ రాలేదు వాళ్లనుంచి. కాని మనము ప్రత్యేకంగా దానికి ఒక course పెట్టుకొంటే వాళ్లకు ఏమీ ఆక్షేపణ లేదు. కొన్ని యూనివర్సిటీలు ఆవిధంగా చేసుకొంటూ ఉన్నాయి. M. A. అయిన తరువాత, prospective గా I. A. S. కు appear అవడానికి, కొంతమంది brilliant students ను train up చేయడం జరుగుతున్నది. మన ఉస్మానియా యూనివర్సిటీ కూడా ఆలోచిస్తున్నదని విన్నాను. అంతకంటె ఎక్కువ నాకు తెలియదు.

Ban on Government Servants for Attending Political and Public Meetings.

784—

*2198 *Q—Sri G Rama Rao (Gudivada)*:—Will hon. the Chief Minister be pleased to state·

(*a*) whether any circular was issued by Government banning Government Servants from attending political or public meetings; and

(*b*) if so, under what rules ?

Sri N Sanjiva Reddy —

(*a*) No, Sir.

(*b*) Does not arise.

(శ్రీ) జి. రామారావు —కాబట్టి ఉద్యోగస్తులందరుకూడా స్వేచ్ఛగా అన్ని public meetings కు వెళ్ళవచ్చుననే కదండి.

(శ్రీ) ఎన్. సంజీవరెడ్డి — Political activities లో పాల్గొనకూడదని ఉన్నది గాని, ఎవరైనా ఉపన్యాసంచేస్తూవుంటె అవి వినకూడదని కాదు. political activities లో, subversive activities లో వాళ్ళుగాని, వాళ్ళ భార్య పిల్లలుగాని పాల్గొనకూడదని, వాటిలో active part తీసుకోకూడదని general circulors ఎప్పటినుంచో ఉన్నాయి. అంతేగాని, ఎక్కడికీ పోవద్దని కాదు.

(శ్రీ) టి. నాగిరెడ్డి (పుట్లూరు):— ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ subversive political activities లో పాల్గొనకూడదని అన్నారు. అంటే

ఇంకొక political activities ఏవైనా ఉన్నాయా? అటువంటివి ఏమైనా ఉంటె వాటిలో పాల్గొనవచ్చునా?

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— Political activities లో పాల్గొనకూడదని, subversive activities లో అంతకూ పాల్గొనకూడదని ఉద్దేశము.

(శ్రీ వి. సత్యనారాయణ :—Officers ఎవరైనా political activities లో పాల్గొంటె, వారిని తీసివేయడం న్యాయం అనుకోండి. కాని వారిభార్య, పిల్లలు పాల్గొంటెకూడా, వారిని తీసివేయడం ఏ రకంగా న్యాయమండి? అది natural justice అనిపించుకొంటుందా?

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—ఉద్యోగస్తులు కేవలం తాము పాల్గొనడంలేదు, బాగున్నాము అని చెప్పితే చాలదు, వారి dependants, పిల్లలుగాని భార్యగాని, వీరుకూడా అంట్లాంటివాటిలో పాల్గొనకూడదని, పాల్గొంటె తప్పు అనే ప్రభుత్వముయొక్క భావన.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం :—వాళ్ళు ఆర్థికంగా dependants కావచ్చుగాని mental గా వాళ్ళకు indepedence ఉందికదా? అందుచేత అది కొంచెము liberalise చేస్తేగాని లేకపోతే అసలు fundamental freedom పోతుంది. ఆడ వాళ్ళందరు complain చేస్తారేమో జాగ్రత్త.

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—అదికాదండి. ఆర్థికంగా freedom వచ్చేవరకు, కొంచెము dependant గా, ఈ విధంగా ఉండవలసి యుంటుంది.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఉద్యోగస్థులమీద disciplinary procedure అమలు జరుపుతామని అన్నారు. సరేకావచ్చు. కాని, భార్యమీద, పిల్లలమీదకూడా అమలు జరుపుతామంటె, ఆ discipline ఎంతవరకు పోతుందండి. Fundamental Rules ప్రకారం officers అటువంటివాటిలో పాల్గొనకూడదని ఉన్నది. కాని భార్య, పిల్లలకుకూడా ఆ Fundamental Rules వర్తిస్తుందా?

మిస్టర్ స్పీకర్ :—విశ్వనాధంగారు అడిగినది ఇదేకదా?

(No answer)

(శ్రీ కె. యల్. నరసింహారావు :— ఇప్పుడు మంత్రిగారు చెప్పుతూ political activities అన్నారు. వాటిలో officers గాని, వారిభార్య, పిల్లలు గాని పాల్గొనకూడదని అన్నారు. అసలు భార్యలు పాల్గొంటూ ఉన్నట్లు ఉదాహరణలు చెప్పాలంటె చెప్పవచ్చు. క్రితం మన అసెంబ్లీలో ఉండేవారు, ఇప్పుడు పార్లమెంటు మెంబరుగా ఉన్న లక్ష్మీకాంతమ్మగారు ఉన్నారు. మరి వారి husband Forest Department లో conservator ఉద్యోగంలో ఉన్నారు కదా. ఆటువంటప్పుడు భార్య, పిల్లలు పాల్గొనకూడదు అనేదిమాట వరుసకేనా? లేక strict గా వర్తింపజేస్తున్నారా?

(శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—అసెంబ్లీలోగాని, పార్లమెంటులోగాని పాల్గొనడం అది subversive activity కాదు. ఆ విధంగా మన state నుంచేశాదు,

అన్ని states నుంచికూడా వచ్చినవారు పార్లమెంటులో ఉన్నారు. ఒకచోట. Chief Secretary గా ఉన్నవారి భార్య మంత్రిగా ఉండేటటువంటి instances కూడా ఉన్నాయి అప్పుడు ఆ మంత్రిగారిదగ్గరకుపోయి your honour అనవలసిన పరిస్థితికూడా భర్తలకు పర్వడింది ఈ రకంగా ఉండేది ఏమీ విశేషము కాదండి.

శ్రీ వి శ్రీకృష్ణ (మంగళగిరి) —ప్రభుత్వము కొన్ని political activities organise చేస్తూ ఉంటుంది దాంట్లో, Heads of Departments మొదలు కొని క్రింది ఉద్యోగస్థులవరకు పాల్గొంటూ ఉంటారు మరి అటువంటివాటికి కూడా ఆ Rules వర్తిస్తాయా ?

శ్రీ యస్ సంజీవరెడ్డి —Political activities అన్నప్పుడు, కాంగ్రెస్ లోకి రమ్మని, ఇంకొకచోటికి పోవద్దనికాదు. Better to keep off such things వాళ్ళకు చాలా పనులు ఉన్నాయి చేసేందుకు. అవన్నీ వదులుకొని దీనిలోకి దిగిరావడం మంచిదికాదు

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —ఉద్యోగాలలో ఉండేవారు, వారియొక్క dependents political activities లో పాల్గొనకూడదు అని సెలవిచ్చారు. ఇప్పుడు సరోజినీనాయుడుగారు మన అగ్రనాయకులలో ఒకరు. కాంగ్రెస్ జాతీయోద్యమంలో వారియొక్క పతి Major Naidu పెద్ద Gazetted Officer గా హైదరాబాద్ ప్రభుత్వములో ఉండినారు ఆనాడు ఉన్న ప్రభుత్వము దానికి ఏ విధమైన నిబంధనలు, నిషేధాలు పెట్టనప్పుడు, మన జాతీయ ప్రభుత్వము ఇలాంటి నిషేధాలు, నిర్బంధాలు పెట్టడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను

శ్రీ ఎన్. సంజీవరెడ్డి —నేను ఇప్పుడే చెప్పాను, అధ్యక్షమహోదయా ఒక state లో Chief Secretary గారి భార్య మంత్రిగా ఉన్నదని ఇటువంటి instances ఉన్నాయి అప్పుడుకూడా. ఎప్పుడో జరిగిన విషయం గురించి సరోజినీనాయుడుగారిపేరు ఎందుకు ఇప్పుడు. ఈనాడుకూడా జరుగుతున్నాయని చెప్పుతున్నాను. ఇది కొత్తగా నా దృష్టికి తేవలసిన అవసరంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — మన రాష్ట్రములో మంత్రుల భార్యలుగాని, లేక మంత్రుల భర్తలుగాని ఎవరైనా ఉద్యోగస్థులుగా ఉన్నారా?

శ్రీ ఎన్ సంజీవరెడ్డి —Separate question వేయండి

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ)—మంత్రిగారు చెప్పినదాన్ని బట్టి, political activities లో పాల్గొనవచ్చుగాని subversive activities లో పాల్గొనకూడదు అనేటటువంటి అభిప్రాయము ఒకటి ఉన్నది అంతేనాఅండి? లేక దీనినుంచి వెనుకకు పోతారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి — వెంకటేశ్వర్లుగారు అది కొంచెము correct గానే interpret చేసినట్లు ఉన్నారు.

(శ్రీ ఎస్. వేమయ్య.— ఎవరు ఉద్యోగము చేస్తున్నారో వారి భార్య కూడా dependent అన్నప్పుడు, కొన్ని సమయాలలో భర్తకూడా dependentగా ఉండవచ్చుకదా?

Mr. Spraker — O' yes.

(శ్రీ ఎన్ సంజీవరెడ్డి.— అది జరుగుతున్నదే కదండి.

(శ్రీ టి. నాగిరెడ్డి:— ఈ politics కు కొన్ని హద్దులు ఏర్పాటు చేస్తున్నట్లు కన్పడుతున్నది. Political activities లో పాల్గొనవచ్చునా కూడదా అంటే, పాల్గొనవచ్చును అని అన్నారు. Subversive activities లో పాల్గొనకూడదని అన్నారు. ఈ ప్రశ్న ఒకసారి ఇదివరకే వచ్చింది. ఈ subversive activities అంటే ఏమిటో, దాని definition ఏమిటో దానిని దయచేసి table మీద పెడితే సంతోషిస్తాము.

(శ్రీ యన్. సంజీవరెడ్డి — ఆ definition ఎవరికి తోచినట్లు వారు వ్యాఖ్యానం చేస్తున్నట్లు ఉన్నదండి. దానికి వ్యాఖ్యానం ప్రత్యేకంగా చెప్పడం కష్టము.

Sri Venkateswara Paper Mill and Straw Board Mill at Tirupathi.

785—

* 1859 *Q*—*Sri A Ramachandrareddy*:—Will hon. the Chief Minister be pleased to state:

the steps so far taken by the Government for starting Sri Venkateswara Paper Mill and Straw Board Mill at Tirupathi, as contemplated under the 2nd five-year plan?

Sri N Sanjiva Reddy :—

The Government decided to run Sri Venkateswara Straw Board Paper Mills as departmental unit at Tirupati during the Second Five-Year Plan period Meanwhile a private firm from Madras offered to purchase the factory. Negotiations with the firm are under finalisation by the Government, and the question of running the Mills departmentally will be considered on merits.

ఇది చాలామార్లు answer చేసినానండి. ఇక్కడే కాబట్టి, I don't think there is any new information, which I can give.

Co-operative Farming Society in Pinapaka Village

786—

*1700 *Q*.—*Sri K. Butchaiah* (*Burgampahad*):—Will the hon. Minister for Finanace & Co-operation be pleased to state:

(*a*) whether it is a fact that a co-operative farming society was registered in Pinapaka village, Boorgampad taluq, Khammam district;

(*b*) the date on which the society was rgistered;

(*c*) the extent of land assigned to the said society,

(*d*) whether possession of the said land was given to the society; and

(*e*) if not, the reasons therefor?

The Minister for Finance and Co-operation (Sri K. Brahmananda Reddy) —

(*a*) Only a co-operative land colonization Society was registered.

(*b*) 11-8-1958

(*c*) Acres 158 and 36 guntas

(*d*) Yes

(*e*) Does not arise.

(శ్రీ) కె బుచ్చయ్య — అక్కడ ఆసొసైటీ పేరుతోనే register అయింది ఎక్కువఅని చెప్పుతున్నారు. వాళ్లఆస్తి ఉన్నది మాత్రం 160 ఎకరాలు. అయితే వాళ్లదగ్గర శిస్తు వసూలుచేయడం మాత్రం 200 ఎకరాలకు వసూలు చేస్తున్నారు. అది ఏమిటో చెప్పగలుగుతారా?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి — ఆవిధంగా నేను చెప్పలేదండి. 158 ఎకరాలు 36 కుంటలని చెప్పినాను. దానికే వసూలుచేస్తూ ఉంటారు.

(శ్రీ) కె ఎల్. నరసింహారావు — ఇప్పుడు assign చేసి possession ఇచ్చింది 158 ఎకరాలకు. Assign చేసింది మాత్రము 200 ఎకరాలకు, ఆ 200 ఎకరాలలో మిగతా దానిని possession ఇవ్వకుండానే వసూలుచేయడం అనేది, అక్కడ Forest Department కొద్దిగా అడ్డము రావడం అనేది జరుగుతున్నది. ఇది ప్రభుత్వానికి తెలుసునా లేకపోతే విచారిస్తారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి — ప్రభుత్వానికి తెలియదు. ఇక్కడ (e) కి "the extent of land assigned to the said society is 158 acres and 36 kuntas" అని చెప్పాను. (d) తో "whether the possession of the said land was given to the said society" అంటే "yes" అని జవాబు.

(శ్రీ) యస్ వేమయ్య — ఇచ్చిన విస్తీర్ణంలో actual గా ఎంత విస్తీర్ణం సాగుక్రిందకు తెబడింది.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి — చాల కాలము అయినది - 1958 లో ఇచ్చారు. అంతా సాగుక్రిందకు వచ్చినదని అనుకొంటున్నాము.

(శ్రీ) ఇ. సుబ్బారావు (కూచినపూడి) — రైతులు సహకార సంఘాలుగా form అయితే minimum and maximum extension prescribe చేసియున్నారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి — Maximum లేదు Minimum నిర్ణయించారు.

(శ్రీ) జి. రామారావు — సొసైటీలు ఏర్పడిన తరువాత వెంటనే అప్పులు యివ్వటానికి కూడా బైలాస్‌లో ఏర్పాటుచేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —చేస్తున్నాను. [illegible] ఉన్నది. Government accorded sanction to the grant of subsidy of Rs. 6715/— and an interest-free loan of Rs 5,975/—to the society for the purchase of bulls, implements etc

AMOUNT BORROWED BY THE STATE GOVERNMENT FROM THE CENTRAL GOVERNMENT

787—

*1784 *Q*—*Sri V Viswesvara Rao (Mylaveram)* —Will the hon. Minister for Finance & Co-operation be pleased to state

(*a*) the amount borrowed by the State Government from the Central Government, and

(*b*) what is the rate of interest over these loans ?

Sri K Brahmananda Reddy —(*a & b*) The information required by the hon. Member may please be found at pp 161 to 169 of the Explanatory Memorandum on the budget for 1962-63 as also at pp. 284-295 of the Finance Accounts, 1959-60, copies of both of which have already been placed on the Table of the House

శ్రీ వి విశ్వేశ్వరరావు.—అప్పులమీద వడ్డీ [illegible] రకాలుగా ఉంటున్నది. దానికి 3% కు తీసుకురావటానికి చర్చజరిగింది. [illegible] ఏమి జరిగిందో వివరాలు చెబుతారా ?

Sri K Brahmananda Reddy— The total amount borrowed from the Central Government from 1-10-1953 to 1-11-1956 is Rs. 51.70 crores of which a sum of Rs. 25.88 crores is outstanding on 31-3-61. The total amount borrowed from the Central Government by the Andhra Pradesh State from 1-11-56 to 31-3-1961 is Rs. 1 2 60 crores out of which a sum of Rs 86 04 crores is outstanding on 31-3-61. The rates of interest on these loans vary with reference to the terms of payment of the loan. These rates vary from 3 per cent per annum to 5 per cent per annum as can be seen from column 4 of the statement at pages 176 to 179 of the budget memorandum 1962-63.

శ్రీ వి విశ్వేశ్వరరావు.—మొత్తం వడ్డీ సంవత్సరానికి ఎంత చెల్లించి ఉంటారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి.—నాకు జ్ఞాపకం లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం —సుంబ్రితిగారు మొదటనే చెదివితే బాగుండేది. లేకపోతే answer ఇవ్వము - అంటే తీరిపోయేది. ఇప్పుడు వడ్డీ ఎంత? నాగార్జునసాగర్ అప్పులు 2,73 లక్షలు ఉంటుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి.—నాగార్జునసాగర్ దానిపైన దాదాపు 2 కోట్లు ఉంటుంది. ఈ information కాకుండా ఇంకా కావలిస్తే గౌ॥ సభ్యులు వారివద్ద యుండే బడ్జెటు మెమోరాండం పుస్తకాలలో చూసుకోనవచ్చు ననే ఉద్దేశంతో మనవిచేశాను.

(శ్రీ యస్. వేమయ్య —వడ్డీ ఎక్కువగా ఉంటోంది రిజర్వు బ్యాంక్ ఇచ్చే రేటు ప్రకారం 3% నుంచి 5% వరకు ఉంటోంది కాబట్టి తక్కువ వడ్డీకోసం ప్రయత్నించేందుకు పూనుకొంటారా ?

(శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —ఇదివరకే మనవి చేశాను. Second Finance Commission, consolidation of loams అనీ ఒక పద్ధతి సిఫార్సు చేశారు. ప్రభుత్వం ఒప్పుకొన్నారు, మళ్లీ వెనక్కు వెళ్లారు ఆ విషయం అట్లాగే ఉన్నది

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన Pre-Hyderabad State loan ఎంత ఉన్నది

Sri K Brahmananda Reddy.—The total amount including Maharashtra was about Rs 43 crores and odd out of which Telangana's portion was about Rs. 20 crores and odd.

(శ్రీ టి నాగిరెడ్డి —Interest rates 3 నుంచి 5 % వరకు ఉన్నవి అన్నారు. ఒక్కొక్క పద్దుక్రింద interest rate fix చేయుటలో rules and regulations ఉన్నవా ? లేక సెంట్రల్ గవర్నమెంట్ తమకు ఇష్టం వచ్చిన పద్ధతిలో interest నిర్ణయం చేస్తున్నారా.

(శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి — Rules and regulation ఉన్నట్లు లేదు. ప్రతిలోను ఇచ్చే సందర్భంలో వడ్డీరేటు చెబుతుంటారు.

(శ్రీ కె. యల్. నరసింహారావు —సెంట్రల్ గవర్నమెంటు interest free loans మన industrialist కు ఇతర సందర్భంలో ఇస్తున్నది. అట్లాగే State Government కు ఇచ్చేటప్పుడు ప్రత్యేకంగా ఇండస్ట్రీస్‌కు, ముఖ్యంగా మన నాగార్జునసాగర్ కు ఇచ్చే డబ్బు interest free గా ఇస్తుందేమో ప్రయత్నం చేశారా ? లేకపోతే ఇప్పుడు ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —Interest free loans విషయం నాకు జ్ఞాపకం లేదు. నేను మనవి చేశాను-కొన్ని periods లోపల తీసుకొన్న లోన్సుకు ఇన్ని సంవత్సరాలలో repayment చేయాలి, ఈ rate of interest carry చేయాలని Second Finance Commission's report లో చూస్తే తెలుస్తుంది. దానివే State Governments అడిగాయి. మొట్టమొదట కేంద్ర ప్రభుత్వం వప్పుకున్నది. కాని, ఆ interest కేంద్ర ప్రభుత్వానికే వస్తుంది కాబట్టి తిరిగి వారినుంచి అప్పులి రూపములో State Governments కే వస్తుందని చెప్పి వారు మళ్లీ agree చేయలేదు. తరువాత కేంద్ర ప్రభుత్వానికి ఈ ప్రభుత్వం వ్రాసింది. ఇతర ప్రభుత్వాలుకూడ వ్రాసి ఉండవచ్చు

(శ్రీ టి. నాగిరెడ్డి :— బడ్జెటు మెమోరాండంలో interest rates చూచినప్పుడు రోడ్లు వేయుటకు తీసుకొన్న లోన్సుకుగాని, హాస్టల్సు మొదలైనవాటికి తీసుకున్న లోన్సుకుగాని సెంట్రల్ గవర్నమెంటు విపరీతముగా interest వేయటం పరిపాటిగా ఉన్నది. కాబట్టి productive purposes కు అని un-productive purposes కు అని loans - రెండువిధాలుగా విభజించి తగు

విధముగా interest pay చేయటానికి ప్రభుత్వం మార్గాలు ఆలోచిస్తున్నదా? కేంద్రప్రభుత్వంపైన వత్తిడి తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నదా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి — Consolidation of loans అనే సిఫార్సును కేంద్రప్రభుత్వం అంగీకరిస్తే స్టేటుగవర్నమెంటుకు కొంత benefit ఉంటుందని మనవిచేశాను.

(శ్రీ) వి. విశ్వేశ్వరరావు — నాగార్జునసాగర్ ప్రాజెక్టును సెంట్రల్ గవర్నమెంటు తీసుకు చేయాలని చాలసార్లు కోరుతున్నాము. దానికి ఇచ్చేలోనుకు వివరీతంగా 5% వరకు interest ఉన్నవనుకుంటాను, గవర్నమెంటు 2వ ప్లానులో చేర్చిన స్కీమ్సుకు చాల పెద్దపెద్ద ప్రాజెక్టులకు interest free loans ఇస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు యిచ్చేలోనును interest తగ్గించమని కేంద్రప్రభుత్వంవారి దృష్టికి మరియొకసారి తెస్తారా?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి — Industrialists కు interest free loans ఇచ్చారని అంటున్నారు; అది నాకుతెలియదు. ఇచ్చారని అనుకోను. నాగార్జునసాగర్ మొత్తము ప్రాజెక్టు సెంట్రల్ గవర్నమెంటు చేయాలనేది ఇదివరకు ఈ శాసనసభగాని, ప్రభుత్వంగాని అనేకసార్లు కేంద్రప్రభుత్వానికి చెప్పటం జరిగింది, ఇంకా benefits కూడ ప్రతిసంవత్సరం interest క్రింద 2 కోట్లు పైగా చెల్లించవలసి వస్తోంది. Interest ప్రతిసంవత్సరం తీసుకోకుండ అసలు లోనులో కలిపితే బాగుంటుందని ప్రభుత్వ అభిప్రాయం.

Telengana Scales of Pay

788—

*1913 *Q.—Sri V Ramachandra Rao (Medchal)* — Will the hon Minister for Finanace & Co-operation be pleased to state:

(*a*) why the Telangana scales of pay given to promotees to higher posts after 1-11-1958 have not been shown along with the Andhra Pradesh scales and its corresponding revised scales of pay shown in the G O No. 426 of 15-11-61 relating to revision of pay scales from 1-11-1961.

(*b*) whether it is a fact that Telangana employees promoted between 1-11-58 and 1-11-61 are not given the benefits of fixation in terms of formula prescribed in the said G O.; and

(*c*) if so, whether the Government consider to extend the fixation benefits under the said G O uniformally to all employees?

Sri K Brahamananda Reddy —

(*a*) The Telangana scales given to promotees to higher posts after 1-11-58 are purely personal to them under the protection afforded under the S R Act Such personal scales have not been revised either during 1958 or 1961. So, it was not necessary to include them in the Schedule of Revised scales The scales sanctioned in G.O.Ms. No. 426, Finanace, dated 15-11-61 correspond to those sanctioned in G.O.Ms. No 1044, Finanace, dated 24-6-1959, after merger of D.A. in the pay scales.

(*b & c*) The Telangana employees promoted between 1-11-1958 and 1-11-61 have generally opted to the more beneficial Telangana scales, which are personal to them under S R safeguards. As such scales are not revised in G O.Ms. No 426, Finanace, dated 15-11-61, the question of extending the benefits of pay fixation in terms of the formula prescribed in the G.O. does not arise. However, they are allowed to come into the revised scales under normal rules, as per G O Ms. No 156, Finanace, dated 20-4-1962 Govrnment have no proposal under consideration to extend the pay fixation benefits under the above G O uniformly to all, As such employees are already enjoying the benefits of the higher Telangana scales under S R safeguards, no uniform procedure is possible

(శ్రీ) వి. రామచంద్రరావు — మల్టిబులిటి ఆఫ్ పే స్కేల్స్ తొలగించి యూనిఫార్మిటి తీసుకురావటం అనేది పే కమిటీ టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో ప్రధానాంశము. అటువంటప్పుడు బెనిఫిషియల్ ఫెక్సేషన్ ఇవ్వకుండా వుండటంలో కారణం ఏమిటి ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి — పే కమిటీలో వున్నమాట వాస్తవమే. సాధ్యమైనంతవరకు డిస్‌ప్యూట్స్ లేకుండా యూనిఫారమిటి తీసుకురావాలని ప్రయత్నించటం జరిగింది. కొన్ని కేటగిరీస్‌లో ఎక్కడయితే తెలంగాణా స్కేల్స్ ఎక్కువగా వున్నాయో వారి పే రివైజ్ చేయటం అసాధ్యమైనది.

(శ్రీ) వి. రామచంద్రరావు — దీనిపై ఎ. జి. గారి రిమార్క్స్ ఏమిటి ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి — ఎ. జి. కి ఏమి సంబంధం వుందండి.

Service Rules of Elementary School Teachers

789—

*1427 Q —*Sri K. Satyanarayana (Repalle)*:—Will the hon. Minister for Education be pleased to state :

(*a*) whether the Service Rules of Elementary School Teachers under various managements are similar; and

(*b*) if not, the reasons therefor?

The Minister for Education (Sri P. V. G. Raju):—(*a*) No, Sir.

(*b*) The variations in the different sets of rules applicable to Elementary school teachers under the various managements, such as the local bodies Government managements and aided schcools are due to the varying conditions, of services under each of those managements as legacy of the post.

(శ్రీ) కె. సత్యనారాయణ :—వివిధ మేనేజిమెంటులలో తేడాలు వున్నాయని మంత్రిగారు చెప్పారు. ఏ ఏ విషయాలలో తేడా వున్నదో మనవిచేస్తారా ?

Sri P. V. G. Raju :—That is a general question, Sir We have different sets of rules under Zilla Parishads, Panchayat Samithis and District Municipalities and so on. There are different Acts and different sets of rules.

(శ్రీ ఎస్. వేమయ్య :—అన్ని ఎలిమెంటరీ స్కూల్స్‌లో ఒకే విధానం వుంటే బాగుంటుంది. కనుక రూల్స్ అన్ని సిమిలర్‌గా వుండేట్లు చేస్తారా?

Sri P. V. G. Raju :—Each one of these bodies is governed by a particular Act, Sir There are different Acts for different bodies. Therefore if a consolidated Act has to be brought into force to deal with the three agencies, that is a very major question. I cannot committ off-hand to any position at the moment. It may be examined but no commitment can be made.

(శ్రీ వి. సత్యనారాయణ —కొన్ని కొన్ని మేనేజిమెంట్స్ కొన్ని కొన్ని యాక్ట్సు క్రింద రిజిస్టర్ కాబడ్డాయి. వారి వారికి పరు వేరు రూల్స్ వున్నాయి కాబట్టి ఒకేసారి చేయలేమని చెబుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం — ప్రాథమిక పాఠశాలలలో వున్న రూల్స్ అంతరుమిండు వున్న రూల్స్‌కు భిన్నంగా వున్నాయి. కనుక ప్రభుత్వం టేకోవర్ స్కూల్స్‌లో అయినా ప్రభుత్వంవద్ద వున్న రూల్స్‌ను త్వరగా నప్లయి చేయటానికి ఆలోచిస్తారా?

Sri P. V. G. Raju:—It all depends on when we take over a school and on whether a Municipality or a Zilla Parishad or a Samithi takes over the school. As I said there are differences in the Act at the moment, Sir

(శ్రీ వి. విశ్వేశ్వరరావు :—టేకోవర్ స్కూల్స్ కాకుండా ఎయిడెడ్ స్కూల్స్ వున్నాయి. ప్రక్కనే వున్న జిల్లా పరిషత్ స్కూల్స్‌లో వున్న రూల్స్, సమితి స్కూల్స్‌లో వున్న రూల్స్ ఎయిడెడ్ స్కూల్స్ అనులు జరిపేటట్లు చూస్తారా?

Sri T Nagi Reddy:—Does it mean that every municipality has a set of its own rules or does every Zilla Parishad and Panchayat Samithi have their own rules. So far as the Municipalities are concerned, all of them put together have a set of rules and all the Zilla Parishads put together have a set of rules. If these rules are consolidated and made into one piece, what is the difficulty in implementing them? Why can't that be done?

Sri P. V. G. Raju: —The District Municipalities Act is the same for all municipalities in the State; within the municipalities there are no different sets of rules. I have already answered the question. I have said that bringing the three agencies together along with rules applicable to private schools is a major question which can be examined, but no commitment can be made and I cannot make the commitment for purposes of answering this supplementary.

Sri T Nagi Reddy :—Does the Zilla Parishads Act consist of rules about the elementary schools also. I do not think it does.

Sri P. V G. Raju:—Hon. Member knows that the Zilla Parishads have their rules under which the schools, run under the auspices of the Zilla Parishads, are governed. As such we cannot directly interfere with the Zilla Parishads and the working of the schools under the Zilla Parishads. However correct the hon. Members may be, they must kindly accept that when there are three different agencies and when there are private schools, there are bound to be differences in the management structure of the various schools.

(శ్రీ జె వెంగళరావు (వేమూరు).— జిల్లా పరిషత్ స్కూల్స్‌కు, మునిసిపల్ స్కూల్స్‌కు, ఎయిడెడ్ కాడిస్‌కు సెపరేట్ రూల్స్ లేవు. వేకమిటీ రిపోర్టు వచ్చిన తరువాత యూనిఫార్మిటి రూల్స్ వున్నాయి సెకండరి గ్రేడ్ టీచర్స్ గ్రేడ్ ఇంత అని, హైయ్యర్ గ్రేడ్ టీచర్స్ గ్రేడ్ ఇంత అని, గ్రాడ్యుయేర్స్‌ని గ్రేడు ఇంత అని వున్నాయి. తేడా వుంచే డి ఎ. లో వుండేమో దానికి వర్తిస్తుందని ఈ మధ్యనే వచ్చింది కనుక తేడాలు లేవని మనవిచేస్తున్నాను.

(శ్రీ కె. సత్యనారాయణ — రూల్స్ ఏ యాక్టు క్రింద చేసినా అన్నీ గవర్నమెంటు చేసేవే. అటువంటప్పుడు వివిధ తేడాలతో ఎందుకు చేయవలసి వచ్చింది ? త్వరలో ఈ తేడాలు లేకుండా చేయటానికి ప్రయత్నిస్తారా ?

Sri P, V G. Raju — Again, Sir, Sri Vengal Rao has pointed out that there are no fundamental differences between the various rules applicable to the three agencies, that is so, that does not negative the fact that there are three separate agencies governed by their own rules. The similarity of rules does not mean the non-existence of differences.

PRIMARY SCHOOL UNDER PRIVATE MANAGEMENT

790—

*1428 *Q—Sri K Satyanarayana* —Will the hon. Minister for Education be pleased to state

(*a*) the district-wise number of primary schools under private managements by the end of 1961-62, and

(*b*) when the nationalisation of all the primary schools will be completed ?

(*a*) *Sri P.V.G. Raju* :—

S No.	*Name of the Educational District.*	*No. of Elementay schools still under aided management at the end of the year, 1961-62.*
(1)	(2)	(3)
1.	Srikakulam	28
2.	Vizianagaram	51
3.	Visakhapatnam	30
4.	Rajahmundry	31
5	Kakinada	31
6.	Tanuku	44
7.	Eluru	208
8.	Krishna East	211
9.	Krishna West	352
10.	Guntur	86
11.	Bapatla	115

(1)	(2)	(3)
12.	Narasaraopet	45
13.	Nellore	68
14.	Kanigiri	26
15.	Chittoor	40
16.	Anantapur	20
17.	Cuddapah	55
18.	Kurnool	80
19.	Adoni	89

(*b*) No time limit can be prescribed now, Sir.

శ్రీ కె. సత్యనారాయణ:— నేషనలైజ్ చేయటానికి కార్యక్రమం ప్రారంభించిన తరువాత కొత్తగా ఎలిమెంటరీ స్కూల్స్ ను పేట్ మేనేజిమెంటు క్రింద వుండటానికి అనుమతి ఇచ్చారా ?

Sri P.V.G. Raju:—Under the Andhra Educational Institutions Requisition Act 1956, we take overschools: that is the position. Whenever necessary we are taking over schools for bad management or for any fault of the management; otherwise they are continuing under the rules of the department.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— మంత్రిగారు చేసిన Statement ప్రకారం కృష్ణాజిల్లాలో 500 Schools పైగా ఉన్నాయి. మొత్తం రాష్ట్రంలో కృష్ణా జిల్లాలోనే ఎక్కువ ఉన్నట్లు కనబడుతున్నది. ఇప్పుడు ఉన్న Schools Private management క్రింద ఉండడానికి కారణం ఏమిటి ? అక్కడి management గవర్నమెంటు prescribe చేసిన rules అన్నీ అమలు జరుపుతోందని ప్రభుత్వం భావిస్తున్నదా ?

Sri P. V. G Raju:— The hon. Member has raised two seprate points. There are so many private management schools in Krishna. I think that was because the demand was greater there and greater number of sanctions was given; I do not feel sorry for that because it means that Krishna district is more in advance of other districts So far as the other point is concerned, I have already said— I have answered that in an indirect way and also directly. There is nothing wrong with the management of the schools unless it is specifically brought to our notice.

Sri S. Vemayya:— May I know, Sir, whether the Government applied the Act for taking over these schools and can the Government

give any figure and are they going to apply this Act to take over the management of these schools?

Sri P.V G Raju.— That is a specific question The number of schools taken over under this Act does not fall under the purview of this particular question. If a seperate question is asked I can give the information. So far as applying this Act is concerned certainly we are applying the Act as and when necessary. That is the position as it is to-day.

(శ్రీ) కె. సత్యనారాయణ —ఇందాక నేను వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదు. Nationalisation ప్రారంభించిన తరువాత ప్రాథమిక పాఠశాలకు Private Agencies క్రింద క్రొత్తగా అనుమతి యిచ్చారా? అని అడిగాను.

Sri P. V G Raju —Again that a separate question, Sir whether during the last few months and during last few years after the passing of this Act in 1956 private management schools are being allowed or permitted, I have no information with me at the moment A separate question may be asked. I shall answer.

DISPARITY BETWEEN THE PERCENTAGE OF PASSES IN THE MULTI-PURPOSE AND H S C. EXAMINATIONS.

791—

*1591 Q —*Sri J T Fernandez (Nominated Anglo-Indian)* –Will the hon Minister for Education be pleased to state:

(*a*) whether it is a fact that there is great disparity between the percentage of passes in the Multi-purpose Examination and the H.S.C. examination;

(*b*) how do these results compare;

(*c*) is it a fact that the results of multi-purpose candidates are based on class records also; and

(*d*) whether the Government propose to extend the same procedure to H.S.C. candidates also?

Sri P V G. Raju —(*a*) It is a fact that there is disparity between the percentage of passes in Higher Secondary (Multipurpose) School Certificate Examination (Telangana Area) and Higher Secondary Certificate Examination held in March 1962.

(*b*) The percentage of passes of pupil candidates in the Higher Secondary (Multipurpose) School Certificate Examination (Telangana area) is higher than that of the pupil candidates in the Higher Secondary Certificate Examination during the year 1960-61 and 1962 and so is the case with the private candidates also.

(*c*) Yes, Sir.

(*d*) There is no such proposal, Sir.

Sri J.T. Fernandez –Will the hon. Minister kindly give the percentage of results showing the comparison.

Sri P.V G Raju : Higher Secondary Multipurpose School certificate examination -

Public cadidates –

1960	45.6%
1961 .	.. 52 7%
1962	61.7%

Private Candidates for Multi-purpose School Certificate Examination: —

1960 ..	.. 26%
1961 ..	. 26 4%
1962	.. 34 3%

Higher Secondary Certificate Examination :

1960 .	. 40.1%
1961	.. 36 3%
1962 .. .	37 1%

Private Candidates : -

1960 . .	.. 18.4%
1961	.. 19 7%
1962 . ..	. 22.5%

Sri J.T Fernandez:- It would appear that in the case of multi-purpose school examination, it is possible to get higher marks. Is the standard of the multi-purpose school examination comparatively lower than the H.S C. ?

Sri P V.G Raju –The standard of the multi-purpose school examination is much superior to H.S C.; it is a much higher standard. We should congratulate the students for getting the better results.

PERMISSION TO THE TEACHERS AND LADIES TO SIT FOR THE 7TH FORM PUBLIC EXAMINATION.

792—

*1655 *Q Sri V Satyanarayana:* Will the hon. Minister for Education be pleased to state.

(*a*) Whether there is any proposal before the Government to allow teachers and ladies sit privately for the 7th form Public Examinations in multi-purpose High Schools ;

(*b*) if so, the year from which the facility will be provided ?

Sri P V G Raju:—

(*a*) There is no such proposal, sir.

(*b*) Does not arise.

శ్రీ వి. సత్యనారాయణ:—ఉపాధ్యాయులకు, స్త్రీలకు ఉద్యోగులలో ఉన్నవారుకాని, బైటవారుకాని school final కు, Intermediate కు, B. A పరీక్షలకు కూర్చొనే అవకాశం ఉన్నది. అట్లాగే seventh form కు కూడ కూర్చునే అవకాశం కల్పిస్తారా ?

Sri P V G Raju —There is a difference in the type of examination in the two systems In the multi-purpose system as compared to the H S L C, i e, the school-leaving certificate, there are practical school records that have to be maintained before the candidate comes up for the examination. Therefore it is not possible to have private candidates in that particular system in which they have to keep practical of the candidate's work.

(శ్రీ జి రామారావు —Education లో differnet systems ఉన్నాయి. అన్నికలిపి ఒకే system H S C., S. S L. C, 7th form యివన్ని లేకుండా—తీసుకురావడానికి ప్రభుత్వం వారు ప్రయత్నిస్తారా?

Sri P. V G Raju — We have one educational system and different types of teaching is imparted We have multi-purpose high schools which have a particular type of approach towards education. we have the general high schools which have a different approach. There is no proposal with the Government to abolish one system and to encourage the other exclusively

Sri Vavilala Gopalakrishnaiah —For VII from (Higher Secondary) there is no difficulty about the maintenance of practical records etc. Will Government consider permitting private candidates to appear for VII form?

Sri P. V G Raju.–We are upgrading Higher Secondary into Multi-purpose schools. There is no proposal before Government to allow private candidates. I already answered the hon. Member. If he still wants, he may write to the Chairman of the Board of Studies; it may be examined He may also write to me, we will forward it to the Board of Studies.

LUNCH ROOM FOR THE LAST GRADE EMPLOYEES IN GOVERNMENT HOSPITALS AND MEDCAL COLEGES

793

*1227 *Q.–Sri P V Ramana (Kondakarla)* '—Will the hon Minister for Health & Medical be pleased to state

in how many Government hospitals and medical colleges in Andhra Pradesh a separate place (room) is provided to the last grade employees to take their food?

The Minister for Health and Medical (Sri Y. Sivarama Prasad).–

Facilities exist in most of the hospitals for the last grade employees to take their food in a separate place (room) Similar facilties existe in three Medical Colleges in the State

(శ్రీ పి. వి. రమణ.—Hospitals అన్నింటిలో 'many' అన్నారు. అసలు ఇలాంటి అవకాశాలు ఎన్నిటిలో ఉన్నవి? ఎన్నిటిలో లేవు?

(శ్రీ వై శివరామప్రసాద్ —ఆ information రాలేదు. Most of th hospitals అని information వచ్చినది. అదే చెప్పాను.

(శ్రీ పి. వి. రమణ —అసలు అడిగిన ప్రశ్నే అది. "Hospitals లో 4వ తరగతి ఉద్యోగులకు భోజనము చేయడానికి Separate గా వసతి ఏర్పాటు చేయడమైనదా?" దానికి వచ్చే సమాధానం అర్థంకాకుండా ఉన్నది.

Sri Y. Sivarama Prasad.—It is reported that facilities have already been provided for most of the hospitals for the last grade employees to take their food in a separate place. It is also reported that where there are no facilities at present, the heads of medical institutions have been asked to provide such facilities under the new construction programmes.

(శ్రీ) కె. గోవిందరావు (అనకాపల్లి) —Most of the hospitals లో యిలాంటివి ఉన్నాయి అన్నారు. లేనిచోట తప్పనిసరిగా పెట్టించడానికి మంత్రి గారు శ్రద్ధతీసుకుంటారా?

(శ్రీ) వై. శివరామ ప్రసాద్:—ఇదివరకే instructions యిచ్చాము అని చెప్పాను. క్రొత్తగా construction programme ఉన్నచోట ఈ facility కూడ include చేయమన్నాము. ప్రస్తుతం ఉన్న hospitals లో చాలమటుకు ఏర్పాట్లు జరిగినాయని మనవిచేస్తున్నాను. లేనిచోట ఏర్పాట్లు జరిపించడానికి అభ్యంతరం లేదు అని చెపుతున్నాను.

(శ్రీ) జి. సంజీవరెడ్డి —ఏ ఏ పట్టణాల్లో యీ rooms కట్టించారో ఆ వివరాలు Table పై పెడతారా?

మిస్టర్ స్పీకర్ .—"In many hospitals " అని చెప్పారు.

(శ్రీ) జి. సంజీవరెడ్డి:—జనరల్‌గా చెప్పారు. వివరాలు చెప్పమంటారా?

మిస్టర్ స్పీకర్ .—నాకి సమాధానం సంతృప్తికరంగా లేదు. మీకెలాగున వుందో తెలియదు. సరియైన సమాధానం తెప్పించడానికే ప్రయత్నించారు.

(శ్రీ) వై. శివరామ ప్రసాద్:—అలా గే.

DIFFERENT COURSES OF STUDY IN AYURVEDIC, UNANI AND HOMEOPATHIC COLLEGES.

794—

*1335 Q —*Sri Vavilala Gopalakrisnayya :* —Will the hon. Minister for Health & Medical be pleased to state :

The different courses of study in the Government Ayurvedic, Unani and Homeopathic colleges in Hyderabad and elsewhere in our State ; and

(*b*) whether any changes have been affected therein now ?

Sri Y Sivarama Prasad : (*a*) The following are the different courses of study in the Government Ayurvedic and Unani Colleges at Hyderabad

(1) Government Ayurvedic College, Hyderabad.

(*i*) Ayurveda Visharad (GCAM).

(*ii*) Suddha Ayurveda.

(2) Nizamia Tibbi College, Hyderabad.

(*i*) Tabʾeb-e-Mustanad (GCUM)

(*ii*) Pure Unani.

There are no Government Homeopathic Colleges in the State.

(*b*) A decision was taken in 1960-61 to discontinue the integrated courses of " Ayurveda Visharad " and Tabeeb-e-Mustanad " in Government Ayurvedic College and Nizamia Tibbi College after the four batches of the student studying the said courses at that time passed out of the colleges and to introduce the " Sudhda " Ayurveda" and " Pure Unani " courses. Since then, no change has been effected.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — అసలు అక్కడవారికి ఏమైనా సిలబస్ అంటూ వుందా, వుంటే ఏ సిలబస్ అమలుజరుపుతున్నారు ?

(శ్రీ) వై. శివరామప్రసాద్ — సిలబస్ వున్నదని మనవిచేస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — ఈ సిలబస్ విషయంలో మేల్కొల్పే కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటామని యిదివరకు ఒకసారి చెప్పారు ఇప్పుడేమో 'సిలబస్ వున్నది' అంటున్నారు. ఇదివరకు అమలులో వున్నదే సిలబస్ అంటారా, లేక యిప్పుడేమైనా కొత్తసిలబస్ అమలులోకి తీసుకు వచ్చారా ?

(శ్రీ) వై. శివరామప్రసాద్ — మేల్కొల్పే కమిటీ interim report ను ఆధారంచేసుకుని, లక్నోయూనివర్సిటీ సిలబస్‌ను అనుసరించి కొద్దిమార్పులతో యిప్పుడు అమలుజరుపుతున్నది.

(శ్రీ) యస్. వేమయ్య — గ్రామీణప్రాంతాలలో వైద్యవసతులు కల్పించే నిమిత్తం యిదివరకు 'వివేక వైద్యాస్ ట్రయినింగ్' యిచ్చి కొంతమందిని తయారుచేసి పంపించేవారు. అది ఏ కారణంచేతనో నిలిపివేశారు. చాలమంది ఎప్పుడు దానిని తిరిగి ప్రారంభిస్తారని మాకు ఉత్తరాలు వ్రాస్తున్నారు. మంత్రిగారు దానినిగూర్చి వివరాలు చెబుతారా ?

(శ్రీ) వై శివరామప్రసాద్ — ప్రత్యేకప్రశ్న వేయమనండి చెబుతాను.

(శ్రీ) టి నాగిరెడ్డి — ఆయుర్వేద కాలేజీలో వుండే విద్యార్థులు తమ కోర్సు బాగాలేదని, సిలబస్ బాగాలేదని, ఒక సంవత్సరంవున్న సిలబస్ మరొక సంవత్సరం వుండడంలేదని, అనాటకి ఒకసంవత్సరం యింగ్లీషులోను, మరొక సంవత్సరం తెలుగులోను, మరొక సంవత్సరం ఉర్దూలోను చెబుతున్నారని వారు సమ్మెచేస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వం గమనించిందా, పరిశీలించి వెంటనే దీనిని సరిచేస్తారా ?

(శ్రీ) వై. శివరామప్రసాద్ — దానిని పరిశీలించి, సరిజేస్తానని నేను బడ్జెటు చర్చల సందర్భంలో చెప్పాను. ఇప్పుడుకూడా అదే చెబుతున్నాను.

Purchase of Medical Supplies

795—

*1402 Q —*Sri Ramachandrarao Deshpande (Narayankhed)* —Will the hon Minister for Health and Medical be pleased to state :

(*a*) the reasons for not releasing the budget allotments for the purchase of Medical supplies such as medicines and injections and the

like to the taluq Dispensaries immediately after it is sanctioned and make the same available at least 4 or 5 months before March, lest it should lapse ;and

(*b*) the reasons for not supplying the Taluk Dispensaries, especially of the Telangana area with adequate medical supplies to meet with the needs and requirements of the taluks ?

Sri Y. Sivarama Prasad :- (*a*) The provision made in the budget for the purchase of Medicine etc., in respect of various Medical Institutions including the Taluk Dispensaries are communicated to the respective Institutions as soon as possible after the printed Budget is received in the Medical Directorate.

(*b*) No such complaints have been received by Government I may also inform the hon'ble Member that Medical Officers incharge of the Taluq dispensaries can purchase medicines locally to meet emergencies and put forward supplementary indents with a view to ensuring that the Medical supplies to the Hospitals are adequate.

JUNIOR ANALYSTS IN THE DIRECTORATE OF PREVENTIVE MEDICINE

796—

*1989 *Q —Sri P. Subbaiah :*—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(*a*) whether there are any junior Analysts' Posts vacant in the Directorate of Preventive Medicine, Hyderabad ;

(*b*) if so, the qulifications required for the said posts ;

(*c*) since how long the posts are existing ; and

(*d*) the reasons for not filling up them ?

Sri P. V. G. Raju:— Previously, there was an Aided Elementary School at Topugunta village with three teachers, run by an individual manager. For reasons of uneconomic strength and conditions of people, its recognition and aid were withdrawn. In its place, the Panchayat Samithi, Chengerla, started a school with two teachers at Tipugunta and sought for the permission of the District Educational Officer concerned to run the school. As the allotment of 120 posts of teachers sanctioned to Nellore District was exhausted, the matter was referred by the District Educational Officer to the Regional Deputy Director of Public Instruction, Anantapur, and the matter was under correspondence. Meanwhile, the Block Development Officer, Chengerla, closed down the Pachayat Samithi Elementary school, Topugunta, on 12-6-1962, without obtaining Departmental orders of the D. E. O. the Block Development officer, Chengerla has been requested by the D.E.O. to report the reasons for the closure of the school without obtaining the Departmental orders and to reopen the school in the same locality out of the allotment sanctioned for the Block for the year 1962-63. A further report of the Director of Public Instruction is awaited.

Reg· PROPOSAL FOR UPGRADING THE PRIMARY SCHOOL AT VEPAGUNTA, CHITTOOR DISTRICT.

* (శ్రీ తెన్నేటివిశ్వనాధం:—నేను చెప్పినదానిలో ఒక sentence మిగిలి పోయింది. వేప గుంటకు 4 ఫర్లాంగుల దూరములో ఒక Higher Elementary School వుంది. ఆ కారణము చేత వేప గుంటలోని Primary School ను upgrade చేయడానికి permission ఇవ్వలేదు. జిల్లా పరిషత్తువారు గరవ్న మెంటు ఆర్డరుతో సంబంధం లేకుండా దానిని run చేయడానికి Order ఇచ్చినట్లుగా తెలుస్తున్నది. ఆది షమీటులో తెలుసుకొందామని అడుగుతున్నాను.

(శ్రీ పి వి జి. రాజు:—షమీటులో తెలుసుకోవాలని అంటున్నారు.

I am reading the statement of fact. It is a fairly long statement of about four typed pages. I can provide the information separately to the member concerned.

re Difficulty in obtaining backward class certificate for getting educational concessions

Mr. Speaker —Place it on the Table of the House.

Sri P V G Raju —I can give a copy to the hon Member straightway For others, I will place a copy on the Table of the House

Difficulty in obtaining Backward Class Certificate for getting Educational concession.

శ్రీ జి. సి. కొండయ్య (నెల్లూరు) —అధ్యక్షా ! ఇదివరకు కొండ కాపులు తూర్పుకాపులు Backward Communities గా వుంటూ education concession తీసుకొంటూ వుండేవారు. గత ప్రభుత్వము కాపుకులస్థులకు సంబంధించినవారు అంతా backward communities అని వారికి అందరికి education concession ఇచ్చారు. వీరంతా ఏ కొండల నుంచి, ఏ అడవుల నుంచి దిగివచ్చారో, అక్కడ నుంచి certificate తెస్తే తప్ప concession రాదని విద్యాశాఖాధికారులు చెపుతున్నారు కొండలకు వెళ్ళి certificates తేవాలంటే చాల కష్టము. ఇది వరకు గ్రామాధికార్లు, తహశీలుదారులు certificates ఇస్తే ఎట్లా ఒప్పుకొనేవారో అట్లాగే చేయడం మంచిది. అలా చేయకపోతే వెనుకపడిన జాతులవారికి ఇచ్చిన concession కు అర్థము వుండదు. ఇది ఒకవైపు జరుగుతుంటే, రెండోవైపు మా నెల్లూరుజిల్లాలో ఏమిజరుగుతోందో మనవి చేస్తాను. అక్కడ కాపుకులస్థులుకూడ యీకన్ సెషన్స్ తీసుకోవచ్చునని ఈ మధ్య ప్రకటించారు కొంతమంది అగ్రకులాల వారు తామంతా కాపులమనిచెప్పి అర్జీలు పెట్టుకొని ఆ కన్ సెషన్స్ కొట్టేయటానికి ప్రయత్నిస్తున్నారట. ఈ కన్ సెషన్స్ ఎవరికి ఉద్దేశించాయో వారికి చెందకుండా కన్ ప్యూజన్ క్రియేట్ చేయటం జరుగుతున్నది. ఇప్పుడు స్కూల్స్ తెరుస్తున్నారు కాబట్టి, యీ కన్ సెషన్స్ ఎవరికి ఉద్దేశించబడ్డాయో వారికి అందేటట్లు చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri P V. G Raju.—In G O. No. 3250 (Education—Social Welfare) dated 14th October 1961, the communities of Telagas and Kapus in Circar Districts have been included in the list of backward classes and in Government Memo 3722 P. 2 61-1 (Education) dated 31-10-1961 consequential amendment to Appendix 17-A of the Madras Educational Rules has been issued. (Now Andhra Pradesh Rules). Since pupils belonging to these communities of Circar Districts alone are eligible to enjoy the fee concessions admissible under the Madras Educational Rules, the Heads of Institutions in those districts may be insisting on the production of nativity certificates of pupils belonging to those communities for claiming educational concessions According to the existing procedure, nativity certificates have to be issued by an officer of the Revenue Department not below the rank of a Deputy Tahsildar after proper enquiry and as such the nativity certificates obtained from the village officers cannot be accepted for purposes of allowing the fee concession. The statement of the hon. Member that

the nativity certificates obtained from Tahsildars are not being acted upon is not correct. So far, no complaints either from the parents or from the public stating that Heads of Institutions have not accepted nativity certificates obtained from Tahsildars in this regard have been received. If, however, specific instances are brought to the notice of the Department, they will be enquired into.

Re:—Necessity for repairing the breach to the canal bund at Bhimunigundam.

*(శ్రీ కె. బుచ్చయ్య (బూర్గంపాడు) —అధ్యక్షా! భద్రాచలం బూర్గంపాడు తాలూకాలోని నెల్లిపాక అనే గ్రామంలో గుమ్మలచెఱువు ఉంది. ఆ చెఱువుకాలవ భీమునిగుండం వరకు వచ్చి గత సంవత్సరం ఆగష్టు 17వ తేదీన తెగిపోయింది. దానివిషయంలో అక్కడి రైతులు ప్రభుత్వానికి దరఖాస్తుల ద్వారా తెలుపుకొన్నారు. ప్రభుత్వం 5 వేల రూపాయలు మంజూ చెట్టి తాత్కాలికంగా దాని మరమత్తులు చేసుకోవటం జరిగింది. రైతులే స్వయంగా మరమత్తులు అక్కడ చేయటం జరిగింది. తర్వాత ఇంజనీర్ అక్కడకు వచ్చి పడువేల రూపాయలు అంచనాలు తెచ్చి, అందులో ఇసుక నింపి, ఆ కాలవకు అడ్డుకట్ట కట్టుకొంటే క్రిందిపొలాలు సాగవుతాయని చెప్పారు. కాని, ప్రభుత్వంవారు ఆరువేల రూపాయలే ఇచ్చారు. తిరిగి మొన్న జూన్ 17వ తారీఖున ఆ భీమునిగుండంవద్దనే గండి పడింది. ప్రభుత్వం అక్కడ వెంటనే మరమత్తులు చేయించకపోతే ఈ సంవత్సరం 850 ఎకరాల తరిభూములకు నష్టం ఏర్పడుతుంది. 300 ఎకరాల పొగాకుకు నష్టం ఏర్పడుతుంది. ఇప్పుడు పోసుకున్న నార్లుకూడ ఎండిపోతున్నాయి కాబట్టి ప్రభుత్వంవారు తక్షణమే అక్కడ మరమత్తు చేయించటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

The Minister for Irrigation and Power (Sri A. C. Subba Reddy):— The bund of the Bheemunigundampad which receives water through a channel from Nallipaka tank breached in the rainy season of 1961. In order to save the standing crops in the Abi season of 1961, ring bund with sand bags was laid across the breach with the help of ayacutdars and the crop was saved. An emergent repair estimate amounting to Rs 22,500 for filling the breach was framed by the Executive Engineer, I P. Khammam and there was no response to the call of tenders. On negotiation, one ayacutdar, Sri G P Ramiah came forward to take up the work but his rates were nearly 22% above the estimate rates. He also failed to deposit the required earnest money and also backed out saying that he would take up the work in January 1963 if a bull dozer was given to him. Permanent repairs to the breach could not, therefore, be carried out during the last season. But some of the ryots however, expressed their desire to cultivate their lands during the current Abi season even without repairs and they were informed that the maintenance of the ring bund would rest solely on them, On 14-7-1962, there were heavy rains and the ring bund has given way again. About 600 gunny bags have been lent to the ryots for refilling the breach in the ring bund. The total ayacut under the Kundaram canal which

takes from Bheemunipatnam 500 acres. The whole area has not been planted in this season. It is difficult to maintain the water level high enough to maintain the flow in the channel with the help of sand bags. The bund is the height of the bund will have to be more than 15 feet, and also temporary arrangements can stand in the rainy season. Permanent measures to fill the breach in Bheemunigundampad will be carried out immediately after the rainy season is over.

PAPER LAID ON THE TABLE OF THE HOUSE.

AMENDMENT TO THE A. P. BUILDINGS (LEASE, RENT AND EVICTION CONTROL) RULES 1961.

Notification issued with G.O.Ms. No. 251 General Administration (Accommodation-B) Department dated 8-2-1962.

The Minister for Revenue (*Sri V. Rinachandra Reddy*) (On behalf of the Minister for Endowments and Accommodation):

Sir, I beg to lay on the Table a copy of the notification issued with G.O.Ms. No. 251, General Administration (Accommodation-B) Department dated 8-2-1962 making amendments to the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction Control) Rules, 1961 in accordance with sub-section (1) of section 30 of the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction Control) Act, 1960.

Mr Speaker:—Paper laid on the Table.

BUSINESS OF THE HOUSE.

(శ్రీ కె. రాజమల్లు — అధ్యక్షా, వారం రోజులక్రితం నేను ఫారెస్టు మినిస్టర్ గారికి కాలింగ్ ఎటెన్షన్ క్రింద— ఒక నోటీసు ఇచ్చాను. ఆ నోటీసు మినిస్టర్ గారికి పంపించినట్లుకూడ మీ ఆఫీసునుండి నాకు ఉత్తరము వచ్చినది. రేపటితో యీ సమావేశము పూర్తపుతున్నది. అది రేపటికైనా వచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ .— నిన్ననే నేను మీకు చెప్పాను.

I told you the Speaker's position correctly yesterday, and if you have understood me, I do not think you will put this question again.

We are also sitting tomorrow morning. We will go on till 1-30 p.m. I would only request the hon. Members who may perhaps be still thinking of speaking to cut short their speeches. Of course, I do not want to stand in their way. I would like to give them an opportunity. But let us try to finish this Bill by tomorrow afternoon. That is one suggestion.

Sri Tenneti Viswanatham :— Your request is a command, Sir. It will be obeyed.

Mr. Speaker .— I thank you very much.

What Mr. Sundarayya ? I think finishing the Bill to day is impossible.

Sri P Sundarayya :— We shall try our best. In fact we too have got other work, Sir.

Mr Speaker — You have been sitting too long and the hon Members must be anxious to go home.

Sri P. Sundarayya — Not too long, Sir. I am not at all anxious to go home.

Mr Speaker — Not you, but some of the other hon Members or many of them may like to go home I do not say that you are anxious, perhaps you are having your home here itself.

Sri P. Sundarayya — My home is always wherever my work is, Sir. Apart from that Sir, if the Congress Members also intervene in the debate it is quite likely that we cannot possibly finish the Bill by tomorrow afternoon. If the Government is prepared to accept their sugestions, I have no objection to the Congress members speaking

Mr Speaker:—If the Government is prepared to accept your amendments it will be over in five minutes

Sri P. Sundarayya —I am not saying about our amendments It is about the Congress members' suggestions If the Government is prepared to accept them, then there won't be any necessity for us to speak

Mr Speaker:-I won't allow many of them to speak Only one or two will be allowed, if they are very anxious to participate in the debate I think about 12 hon. Members have spoken yesterday on the sub-clause and hon Sri A Ramachandra Reddi has to continue

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH LAND REVENUE ADDITIONAL ASSESSMENT BILL, 1962 (AS REPORTED BY THE SELECT COMMITTEE).

CLAUSE 4

* శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భోన్‌గిరి) — అధ్యక్షా ! నాల్గవ క్లాజులోని షెడ్యూల్ క్రింద 79 ప్రాజెక్టులను చేర్చారు. అచ్చన్నపట్ల; గాయిళ్ళ పురం, బండ్లవాగులాంటి రెండు, మూడు వందల ఎకరాలు ఆయకట్టుకూడలేని ప్రాజెక్టులను ఈ షెడ్యూలులో చేర్చడం న్యాయం కాదు. ఈ క్లాజు క్రింద ఉన్న భూములపై ప్రభుత్వము చెపుతున్నట్లు 100% మాత్రమేగాక 400% వరకు కూడ పెరుగు సందర్భాలున్నవి కృష్ణా, గోదావరి జిల్లాలలో ఇలాంటి భూములెన్నో ఉన్నాయి. కాని ఇప్పుడు సమయంలేనందున నేను వాటిని ఉదహరించలేక

(Mr Deputy Speaker in the Chair)

పోతున్నాను. అనంతపురం జిల్లా కరువు కాటకాలకు పుట్టినిల్లని మనమంతా గుర్తిస్తున్నాము. ఆ జిల్లాలో 6, 7, 8 తరాలక్రింద 60298 ఎకరాలున్నవి. వాటిపై 820% నుండి 600% వరకు కూడ తరి భూములపై పన్నులు

పెంచింపబడుతున్నవి, ఇలాంటిసందర్భాలు కడప, తదితర రాయలసీమ జిల్లాలలో అనేకం ఉన్నవి తెలంగాణలో తరిరేట్లు అధికంగా ఉన్నవి. వాటిని తగ్గించాలని అనంతరామన్ కమిటి రిపోర్టులోనే ఉన్నది. అందుపల్లనే ప్రభుత్వం సర్చార్జీని తరి భూములపై విధించకుండా డ్రైర్ భూములపై వేయడం జరిగింది. పోచారం, అచ్చన్నపల్లి, గాగిల్లపురంలాంటి చిన్న చిన్న చెరువులను ఈ షెడ్యూల్‌లో ఎలా చేర్చారో అర్థం కాకుండా ఉన్నది కడం ప్రాజెక్టు క్రింద 67 వేల ఎకరాలు అయకట్టు ఉన్నట్లు సెటిల్‌మెంటు రికార్డులలో ఉన్నది. కాని actual గా అక్కడ 2414 ఎకరాలు మాత్రమే సాగౌతున్నది 1958 సంలో గండిపడి నీరంతా గంగపాలైనది దానిని పెద్ద ప్రాజెక్టుగా తీసుకొని షెడ్యూల్‌లోపెట్టుట సరిగాదు దానిని తొలగించాలని కోరుతున్నాను. జనగాం తాలూకాలోని పోచారం, అచ్చన్నపల్లి స్కీముల క్రింద 1287 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు సెటిల్‌మెంటు రికార్డులలో ఉన్నది కాని వాస్తవంగా హబీలో 60 ఎకరాలు, తాబీలో 152 ఎకరాలు మాత్రమే కాస్తు బౌతున్నది. అలాగే వరంగల్ జిల్లాలోని గాగిల్లపురం స్కీము క్రింద 680 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు చూపబడింది కాని హబీలో 214 ఎకరాలు, తాబీలో 150 ఎకరాలు మాత్రమే ఉన్నది అదేవిధంగా పండవాగు ప్రాజెక్టు క్రింద 3, 4 వందల ఎకరాలే సాగౌతున్నా దానిని ఒక పెద్ద ప్రాజెక్టు క్రింద భావించి షెడ్యూల్‌లో చేర్చారు అలాగే పిండిపాకల, భీమునిపల్లి; ఊటుకూరు, మాలపల్లి చెరువుల క్రింద 850 ఎకరాలున్నవి. అక్కడ ఆబీలో సాగౌతున్నది గాని తాబీలో జరుగుటలేదు. వాటిని షెడ్యూల్ నుండి తొలగించాలని కోరుతున్నారు. ఈనాడు తెలంగాణలో ఒక పంట పండే ప్రాంతాలలో రు. 10/— నుండి 12/— రూపాయల వరకు చెల్లిస్తున్నారు. ఈ బిల్లు ప్రకారం వారు రు 20/— నుండి 28/— రూపాయల వరకు చెల్లించవలసి ఉంటుంది గాన చాలా కష్టంగా ఉంటుంది కాబట్టి నేను సూచించిన ఈ చెరువులన్నింటిని ఈ షెడ్యూల్ నుండి తొలగించాలని మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే 1947 తర్వాత నిర్మాణమైన ప్రాజెక్టుల క్రింద 100/- గాక 10% మాత్రమే పెంచు చేయాలని నేను ఒక సవరణ ప్రతిపాదించాను. తెలంగాణలో 200 ఎకరాల ఆయకట్టు కలిగిన చెరువులు కేవలం 20, 30 మాత్రమే ఉన్నది తక్కిన వాటి క్రింద 40 నుండి 50 ఎకరాలపరసు మాత్రమే ఉన్నవి వీటినిగురించి సరిగా పరిశీలించకుండ ప్రభుత్వం వీటిని షెడ్యూల్‌లో చేర్చింది కాబట్టి వాటి నన్నింటిని, తరువాత 1947 తర్వాత నిర్మాణమైన ప్రాజెక్టుల క్రిందఉన్న భూములను మినహాయించాలని నేను కోరుతున్నాను.

* పిల్లలమట్టి వెంకటేశ్వర్లు (నందిగామ) — అధ్యక్షా! ఇంత ముఖ్యమైన క్లాజు మీద వివరంగా మాట్లాడుటకు సమయం చాలదు. కృష్ణా జిల్లాలో ఏవిధంగా రేట్సు ఉన్నదీ అనంతరామన్ కమిటి 165 పేజీల రిపోర్టులో వివరంగా తెలియజేశారు 10-10-0, 9-8-0, 8-4-0, 7-2-0, 5-15-0, 4-12-0, 4-2-0, 3-8-0, 8-0-0 రేట్లు ఉన్నవి. అవి ఇప్పుడు minimum 22 రూపాయలు

బౌతుంది. డెల్టా ప్రాంతం Zoneలో ఉండుట వల్ల కైకలూరు, మొదలైన ప్రాంతాలపై ఆ రేటు పడుతున్నది దానిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. అలాగే మున్నేరు సిస్టెం క్రింద 6-2-0 నుండి ఇప్పుడు రు. 20 లు పరకు పెరిగే ప్రమాదమున్నది. అందువల్ల 100% మాత్రమేగాక 300% పరకు పెరుగుతున్నదని మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ సభ్యులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు, లక్ష్మణదాసుగారు, కృష్ణంరాజు బహద్దూర్ గార్లు జనరల్‌గా మాట్లాడేరు. "మా ప్రాంతాలకు మాత్రం మినహాయింపండి, మిగిలిన ప్రాంతాలకు వేయండి" అట్లా వారు ఉపన్యసించారు. ఎందుచేతనంటే దీనియొక్క ప్రభావం చాలాదారుణంగా ఉంటుంది. ఒక Single principle మీద ఆధారపడి వేసిన పన్నులుకావు ఇవి. అన్ని ప్రాంతాల వారికి ఈ పన్నులబాధ, భారం పడుతున్నవి. Land standardisation Principles ఆమోదించామని అంటున్నారు. అలాఅంటూ Capital and Revenue Accounts maintain చేయాలనే సూత్రాన్ని ప్రవేశపెట్టారు. ప్రతిచిన్న మొత్తాలు ఖర్చుఅయినది maintain చేస్తున్నారు. 5 లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగితే Capital and Revenue Accounts maintain చేయడం జరుగుతున్నది. అలాచేయుటవల్ల ఎన్నో చిక్కులు వస్తున్నవి. 1953-54 సంవత్సరంలో ప్రకటించిన Taxation Enquiry Committee Report ను తుణ్ణంగా పరిశీలించవలసి ఉంటుంది. అందులో Revision of Settlement మొదలైన విషయాలు ఉన్నవి. "Even if appreciable variations take place, it would not be right to raise or reduce the demand proportionately for, the significant factor in determining the incidence of land revenue demand is the change in the net income, not the produce or profit of the cultivator and not the value of his gross produce". అందుచేత దీనిని భూమిమీద వచ్చే net income మీద నిర్ణయించాలి. దీని ప్రకారం చూచిన, ప్రభుత్వం అందజేసిన, ప్రచురించిన సమాచారాలవల్లకూడ డెల్టా ప్రాంతాలలోకూడ రైతుకు మిగిలేది ఏమీ కనబడడంలేదు. అందుచేత పూర్తి సమాచారాన్ని దగ్గర పెట్టుకొని ఈ Revision చేసి ఉంటే బాగుండేది ఇక ధరల విషయం చూచినట్లయితే, ఎంతగా ధరలు పెరిగినప్పటికి food crops పైన వారికి వచ్చే లాభం ఏమీ ఉండదు. పైగా పెక్కుమంది రైతులు తమ తిండికొరకు యితరచోట్ల కొనుక్కొంటున్న పరిస్థితులుకూడ ఉన్నవి. ఏదైన Comercial Crops పండినట్లయితేనే, వారికి కొద్దిగా ఆదాయం లభిస్తుంది. ధరలు పెరిగాయి కాబట్టి, వారి ఆదాయాలు పెరిగినవనడం సబబు కాదు, సరియైన విధానం కాదు. అసలు ఈ బిల్లే ఒక సూత్రంమీద ఆధారపడి ఉండలేదు. 100% పెంచి, మినిమమ్ అంటూ ఒకటి పెట్టి, కొన్నిచోట్ల 4 5 రెట్లు పెంచేశారు. ఇలా పెంచుట ఏ విధంగా చూచినా, న్యాయంగా తోచుటలేదు. కనీసం ప్రతిపక్షం ప్రవేశపెట్టిన సవరణలైన ఆమోదించినట్లయితే కొంతవరకైనా ప్రమాదం తప్పి ఉండేది. దానికికూడ ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ 4, 5 రెట్లు పెంచడమే కాకుండా, సెస్సులనుకూడ పెంచుతువ్వారు. ఈ అధిక పన్నులతో పాటు, సెస్సులనుకూడ కలుపుకొంటే అధికభారం అవుతున్నది. నేను ఆ సెస్సులను

మినహాయించాలని ఒక సవరణ యిచ్చాను. ఆ సవరణను బలపరస్తూ, ఈ క్లాజును వ్యతిరేకిస్తూ, నెలవు తీసుకొంటున్నాను

*శ్రీ యన్. వెంకటస్వామి (పరుచూరు)— అధ్యక్షా! ఈ నాగ్గవ క్లాజు మెట్ట భూములకు సంబంధించిన క్లాజు. 75% పెంచుటను గురించి ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఎంత వ్యతిరేకించినా, ప్రభుత్వం దానిని ఆమోదింప బేసుకొంది. నూటికి నూరు రూపాయలు పెంచడమే కాకుండా, ఎక్కడైతే 20 రూపాయలకు తగ్గిందో, అక్కడ 20 రూ॥ లకు తగ్గకూడదని అన్నారు. ఇది మరీ అన్యాయం. ప్రభుత్వం అందరిమీద ఒకే సిద్ధాంతాన్ని అమలు జరుపుట న్యాయం కాదు. తక్కువరకం భూములకు, ఎక్కువతరం భూములకు ఒకే రకంగాకూడ వేయుట జరిగింది కృష్ణా గోదావరి ప్రాంతాలలో ఉన్న ఇసుక భూములను చూస్తే చాలా భాగం అవి నుంపుతో ఉంటవి. మురుగుపారుదల సౌకర్యాలు అచట లేవు. వాటికికూడ ఇదే రేటును వర్తింపజేశారు. గుంటూరు జిల్లాలో రేపల్లె తాలూకా. బాపట్ల తాలూకాలలోకూడ యిటువంటి భూములు ఉన్నవి. వాటికి నీరు సరిగా అందనే అందదు బాపట్ల తాలూకాలో అప్పాపురం ప్రాజక్టు క్రింద ఉన్న ఆయకట్టు భూములకు కూడ కొద్దిగా మాత్రమే నీరు అందుతున్నది. ఆ ప్రాజక్టును సరియైన పద్ధతులలో నిర్మించలేదు. ఆ భూములకు అక్టోబరు, సెప్టెంబరు ప్రాంతాలకుగాని, నీరు అందుటలేదు. ఎకరానికి నాలుగు బస్తాలుకూడ పండడం లేదు. అటువంటి రైతు యిప్పుడు 13, 14/— రూపాయలు పన్ను చెల్లిస్తూ ఉంటే, ఈ బిల్లువల్ల 34,35/— రూపాయలు పన్ను కట్టవలసి ఉంటుంది. ఈ పరిస్థితులను తప్పనిసరిగా మంత్రిగారు తిరిగి పరిశీలించవలసి ఉంటుంది. ఇక మా జిల్లాలో Lift Irrigation ఉంది. ఎకరానికి 200/— 300/— రూ. లు స్వంతముగా పెట్టుబడి పెట్టుకొని ఖర్చు చేస్తూ, తూములు, కాల్వలు త్రవ్వుకొని, వారు వ్యవసాయాన్ని సాగించుకొంటూ ఉంటే, మాగాణీ పన్నులుగాక అదనంగా యెకరానికి 25/— 30/— రూ.లు వేస్తున్నారు. వారు ప్రతి నెలకు 30/— రూ లు Oilకు ఖర్చు పెట్టవలసి ఉంటుంది. ఈ అదనపు పన్నులవల్ల ఎకరానికి యిపుడు 50/— 60/— రూ.లు చెల్లించుకోవలసి ఉంటుంది. మెట్టని, మాగాణీగా మార్చి, అధికోత్పత్తికి పాటుపడుతున్నందుకు ఆ రైతులకు ఇది ఒక రకంగా శిక్ష క్రింద ఉన్నది. అందుచేత ఈ క్లాజును మార్చవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవి చేస్తున్నాను. బ్రిటిష్ ప్రభుత్వం ఆ రోజులలో భూమిని 20, 50 తరాలుగా విభజించారంటే వారు ఏమీ తెలివి తక్కువవారు కారు. ప్రజలను పీడించి పరిపాలన చేయరాదని ఆ విధంగాచేశారు. కనీసం వారు అనుసరించిన సూత్రాల నైనాదృష్టిలో పెట్టుకుని, ఈ బిల్లును సవరిస్తే బాగుంటుంది అలా చేయకపోతే రైతులు పెద్ద ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది

*శ్రీ కె. వి. నారాయణరెడ్డి (కమలాపూర్). అధ్యక్షా, నేను ఒకటే point clear of చేయదలచుకున్నాను. Select committee లో దీనిపై చర్చించినాము. నేను Sub-clause (1) of clause (4) పై amendment తెచ్చాను. దానిపై రెండు

నిమిషాలు మాట్లాడదలచుకున్నాను. General Discussion లో చర్చ చేసినాము. Consolidated rate split up చేసి వేరే రేయాలని అన్నదాన్నిగురించి మంత్రిగారు వారి ఉపన్యాసంలో చెప్పలేదు. ఆ విషయంకూడా చర్చించాలని నేను కోరుకున్నాను. అనంతరం ఎనిమిది గంటలనుంచి నేను కొన్ని విషయాలు చదివి వినిపించాను కూడా. 4 లేక 5 మాసాలు Dry land component గా పర్వరచడానికి వీలవుతుంది. అది అయినప్పుడు డిసెంబరులో అయినా దీనిని split up చేసి uniform rate చేస్తే బాగుంటుందని చెప్పుతున్నాను. తరువాత Schedule లో 75 పాయింట్లు మార్పించారు. అవి సరిగా ఏమో Schedule లోనికి వస్తాయో? రావో? అన్న విషయాలన్నీ పరిశీలించడానికి తొందరలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని మేము యిచ్చిన note of dissent లో సూచించాము. దానిగురించి గవర్నమెంటు త్వరగా ప్రయత్నం చేస్తే బాగుంటుంది. చాలామంది సభ్యులు చెప్పారు, అనిబుసుకు యిచ్చిన యీ షెడ్యూలులో కొన్నికొన్ని చెరువులను ప్రాపోజ్ చేయలేదని. గాని యీ చెరువులు ప్రాజెక్టులు కావు వాటిల్లో సంవత్సరం మొత్తంమీద నీరు వుండదు. కాబట్టి ఒక కమిటీని ఏర్పాటు చేసియీ షెడ్యూల్సును పున:పరిశీలింప చేయాలనికోరుతున్నాను. లేకపోతే తర్వాత ఎన్నో చిక్కులు రాగల అవకాశాలు వున్నాయి. Village officers, Tahsildars నుంచి వచ్చిన లిస్టులలో కొన్ని sources కు water supply వుండకపోవచ్చును. ఎందుచేతనంటే పైన వర్షాలు పడకపోవడమే దానికి కారణము. అలాంటప్పుడు డిస్ట్రిక్ట్ కలెక్టర్, డిస్ట్రిక్ట్ జడ్జి, concerned M L. A. లతో ఒక శాశ్వత కమిటీని ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఈ కమిటీకి పనివుండదని చెప్పకుండా National calamities వచ్చి పంటలు చెడిపోయినప్పుడు రిస్తు రిమిషన్ యివ్వడం మొదలగు పనులను చూడడానికి యీ కమిటీ అక్కరకు వస్తుంది కాబట్టి నా యీ సూచనలను మంత్రిగారు అంగీకరిస్తారని నేను అనుకొంటున్నాను.

*శ్రీ తెన్నేటి విశ్వనాధం.—అధ్యక్షా, ఇందులో చాలమట్టుకు వారు ఎరిగే వున్నారు ఇది వరలో చెప్పినటువంటి మాట వాస్తవమే. ఐనప్పటికి particular గా మొదటి clause లో "In the case of wet land in the State, which is served by a Government source of irrigation, an additional assessment shall be levied and collected by the Government from the person liable to pay the assessment for each fasli year." అనిఉంది. మొదట ఒక point మాత్రం మనవిచేస్తాను. రెండు విధాలుగా దీనికి argument వెల్లుతున్నది.

శ్రీ పి. సుందరయ్య:—దానిలో ఒక amendment చేసారు మంత్రిగారు "specified in the Schedule or from any such tank fed by such source".

Sri N. Ramachandra Reddy —That is the amendment.

శ్రీ తెన్నేటి విశ్వనాధం.—దానికేం బాగానేవుంది.

అసలు Source వాగు అయినప్పుడు (Tank fed by 'vagu') మళ్లీ tank fed by rain ను (ఉదాహ. భవానీ tank, త్రిపాయపాలెం tank) మరొక source ను చూపించారు. It was an another point. మేము మనిషి యిచ్చుకోలేడని గట్టిగా argue చేసినప్పుడల్లా " the tax is up on the land" అని మన్మారు చెప్పారు. పోని Land సంగతి చూడండి, land ఎటువంటిదో చూడండి అంటే యివన్నీ ఎక్కడ చూడగలం. 8వ తరం, 4వ తరం, 14వ తరం అనే భేదం లేకుండా ఏకం చేస్తామంటున్నారు. మేము మనిషి యిచ్చుకోలేడు అన్నంకదా- Land ఎక్కడ అయినా శిస్తు యిస్తుందా ? ఇవ్వదే. land ఒక్కటి మేము Consideration లోనికి తీసుకుంటామన్నది గవర్నమెంటు. గాని ఒక విషయం వారి దృష్టికి తేవడానికి నేను చెప్పుతున్నాను. దీనికి మనిషి, లాండు యిద్దరూ liable, ఈ land మీద at the rate of 100 o/o of the standard Assessment అన్నారు. ఎవరి దగ్గరనుంచి వసూలు చేస్తారు? మొదటి క్లాజులో "shall be levied and Collected by the Government" అని అన్నారు. From whom? Not from the land, from the person liable to pay the assessment for each fasli. మేము ఏమి చెప్పుతున్నాం అంటే ఆ Land అనేది ఒక పరికరం తప్ప దానికి ఆదాయం రాదు అందు చేత మనిషి దానిని ఉపయోగించి తీరాలి. ఆ విధంగా మనిషి లాండు యీ రెండూ కలిస్తేనే payment జరుగుతుంది అందు చేత అస్త మానమూ లాండు లాండు అనకండి. ఒకవేళ Land మీదనే consider చేస్తామని మీరు అంటే దాని మీదే ఆధారపడి వుండండి. లాండులోవున్న తరతమ భేదాలను అట్టేపెట్టండి. వాటికి మేము చాలమందిమి సవరణలు యిస్తున్నాం. ముఖ్యంగా మాకైము waste కాకుండా మేము మాట్లాడుతున్నాం. కాలహరణం కావడం అని గాని మేమంతా కూర్చుని ఒక్క కాంగ్రెస్ వారినే మాట్లాడమంటే సరిగ్గా మేము అనుకున్న మోస్తరుగానే అన్ని సవరించవలసి వుంటుంది నిన్న మొన్న చాలా మంది కాంగ్రెసు వారుమాట్లాడారు నా లాండు ఫలానా తరానికి చెందినది, నా లాండ్సు 8వ తరానికి చెందినవని మాది పెత్తెన్ ల్యాండు, కనుక 20 రూపాయలు వరకు భరించడం కష్టం అని యీ విధంగా చాలా మంది మాట్లాడారు. 'Land' అనేటప్పుడు యీ విధంగా arguments వచ్చాయి. ఈ విషయాన్ని మంత్రిగారు దృష్టిలో వుంచుకోవాలని మనవిచేస్తున్నాను. వేరే Section లో person నుంచి వసూలు చేస్తున్నాముగాని లాండు నుండి కాదు అంటున్నారు. అలాంటప్పుడు ఆ person యిచ్చుకోగలడా లేడా అనేది చూడాలి. మీరు పెంచించాలని అనుకుంటున్నారు కాబట్టి 10 ఎకరాలు ఆపైబడి వున్నవారిపై 10 % వరకు వేయండి అంటున్నాము. 20 ఎకరాలు ఆపైబడివుంటే 20 % వరకు వేయమంటున్నాం. ఈవిధంగా ratio చేసి విడదీస్తే చాలా బాగుంటుంది. ఎందుచేతనంటే 'person' పై వేసినప్పుడు వాడు యిచ్చుకొనే శాహత్ కలిగివున్నాడా లేదా అన్న సంగతి పరిశీలించాలి. ఎంత మంది భూమి అయినా అది ఒక పంట పండడానికి ఒక పరికరము మాత్రమే. అనంతరామన్ గారు తమ రిపోర్టులో (పేజి 875) లో Paddy cultivation

జరిగితే ఏజిల్లాలో ఎంత net income వస్తుందో చెప్పారు. అంతేకాకుండా Director of Bureau of Economics and Statistics యిచ్చిన లెక్కలుకూడా వున్నాయి. ఈ యిద్దరు యిచ్చిన లెక్కలు చూపించి భూమి ఎంత మంచిదయినప్పటికి, అందులో పండే ధాన్యం, తనకు తన కుటుంబానికి పోషణకు కొంత పోగా ఏమంత మిగలదు అని స్పష్టంగా చెప్పారు. ఇదివరలో తమపై వేసిన శిస్తును, తరతరాలుగా వస్తున్న అలవాటునుబట్టి యిస్తున్నాడేగాని తాహత్ వుండి కాదు. అందుచేతనే యీ అదనపు భారము వేయకండని మేము ప్రార్థిస్తున్నాము. అందుచేత 'the tax is upon the land' అని అన్నప్పటికి యిందులో చాలా తగ్గించ వలసి వుంటుంది. "The tax upon the man" అన్నాకూడా చాలావరకు యిందులో తగ్గింపులు చేయవలసి వుంటుంది నిన్న schedule లో యిచ్చిన Irrigation sources విషయమని యీవన్నింది సభ్యులు చాలా బాగా చెప్పారు. ఈ చర్య Sub cl (1) పై ప్రత్యేకంగా మనము చేయడంవల్ల బాగా లాభించింది. Taxation purposes కోసం అని యీ schedule లో చెప్పినవి తప్పు అని అందరు విమర్శించారు మేము Financial accounts లోనూ Capital and revenue accounts లోనూ అట్టే పెట్టుతామంటే అది వేరే సంగతి డబ్బు ఖర్చు పెడుతున్నప్పుడు అది హామీగా వుందా లేదా ? ఎంత వరకు పంట వచ్చింది ఎంత వరకు పోయింది అనే లెక్కలు Irrigation accounts ఆరంభం అయినప్పటి నుంచి అట్టే పెట్టుతున్నాము, అందులోనే తేలింది. ఆంధ్రరాష్ట్రం separate అయిన తరువాత 1956వ సంవత్సరానికి క్రిష్ణ, గోదావరి పెన్నా, యీ మూడు ప్రాజెక్టులు కలసి Common treasury కు 32 కోట్ల రూపాయలు Capital కాకుండా, working charges పోనూ produce చేశాయని ఆ accounts వల్ల తెలుస్తుంది. ఈ లెక్కలు తప్పని మనకు తెలుసు. వాటిని తెచ్చి శిస్తు పెంచు చేయడానికి ఉపయోగించడము ద్వారా చాలా గట్టి అయిన మాటల్లో చెప్పాలంటే అసభ్యంగా వుండవచ్చును గాని నిజంగా చాలా తప్పుపని చేశారు. అసలు ఏ విధమైన taxation సూత్రానికి దీనికి ఏమి సంబంధం ? మేము capital accounts maintain చేస్తున్నాం కాబట్టి మాకు అన్ని విషయాలు తెలుసును మీపై రు. 20 లు వరకు లేకపోతే 26 రూ ల వరకు వేస్తాం అనిగాని లేకపోతే 3 రూపాయలు వున్నచోట (14వ తరం భూమి అయినా సరే) 20 రూ.లు చేస్తాం అని అనడం ఏ విధంగా న్యాయమో నాకు అర్థం కావడంలేదు. గోదావరి, క్రిష్ణ క్రింద వున్న భూములు చాలా మంచి భూములనీ, బాగా పంట నిచ్చేవని చెప్పడం ఒక దిగ్భ్రమ అయిపోయింది. మంచిభూమి అయినట్లయితే గోదావరి-క్రిష్ణ డెల్టా ప్రాంతంలో 10 నుంచి 20 బస్తాలు దిగుబడి వుంటుంది. గాని అన్ని భూములకు అదే రకంగా వుంటుంది అంటే ఎట్లా! ఈ డెల్టాలు ఒక్కటే ఫలసాయం ఇచ్చే టటువంటివి అని ఎవ్వరూ చెప్పడంలేదే. మీ revenue accounts లో గాని మీ settlement accounts లో గాని ఎక్కడా చెప్పడంలేదే 20 బస్తాలు పండేవి ఉన్నాయి, ఆరు బస్తాలు పండేవి ఉన్నాయి. ఆ రెండు భూములపై ఒకే శిస్తు వుండాలని చెప్పినట్లయితే, పన్నులు విధించే సూత్రానికే

చాలా వ్యతిరేకమని నా మనవి. ఆ పన్నును land భరించలేదు, మనిషి భరించ లేడు. అమాంబాబతు అయిదు ఎకరాలు, 10 ఎకరాలలోపు ఉన్నవాడు అనవసరపు శిస్తును భరించలేడు, భూమికూడా భరించలేదు. ఎందుకంటే అది సారవంతమైనది కాదు. 20 బస్తాలు పండే భూమి భరించిన మోస్తరుగా అయిదు బస్తాలుపండే 14వ తరంభూమి భరించలేదని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు సుందరయ్యగారు చెప్పినట్లు బిల్లు ఏలాగైన pass అయిపోవాలని చూస్తున్నట్లు కన్పిస్తున్నది. ఈ బిల్లులోవున్న పొరపాట్లు అన్ని ఈపాటికి మంత్రిగారికి అవగాహన అయ్యాయి అని అనుకుంటున్నాను ప్రభుత్వ ప్రతిష్ఠ అనే సమస్య లేకపోతే ఈ బిల్లును Select Committee కి పంపవలసిన అవసరముండదు. తిరిగి 15 రోజులు శాసనసభ పెట్టించండి. ఇంకకన్న ఎక్కువ బోగట్టా సేకరించి దీర్ఘంగా ఈ బిల్లుపై చర్చించుదాము. పన్నులు వసూలు చేయవద్దని, పన్నులు లేకుండా రాజ్యం చేయమని మేము చెప్పడంలేదు. భరించే టటువంటి భూమిమీద పన్ను వేయండి, భరించటుటువంటి మరుమీద పన్ను వేయండి అని మేము చెప్పుచున్నాము. భరించలని భూమిని, భరించలేని మనిషిని వదిలిపెట్టుమంటున్నాము; మేము చెప్పేదానిలో ఏవైనా తప్పువుంటే International Court కు పెళ్ళి మేము వాదించుకొని తీర్పు ఎలాగైనా తెచ్చుకుంటామని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. మీరు చెప్పింది బాగానే వుంది, ఇది నిర్ణయించడం ఎలాగని అన్నారు. కాస్త మీమ్ములను confidence లోకి తీసుకుంటే నిర్ణయించడం ఎలాగో ముందు నిమిషాలలో చెబుతాము. ఇదేమి కష్టమైనది కాదు ఎంతకంటే Economic Reports వున్నాయి. Agricultural Indebtedness Report వున్నది. భూమి సారాన్ని గురించి పంటల రాబడి గురించి Reports వున్నాయి. పూర్వం రు. 100లు వున్నచోట ఇప్పుడు రు. 500లు వస్తున్నాయి (భూమిమీద) ఇది మరి పన్నులు ఎందుకు పెంచకూడదు అంటున్నారు. అప్పటికి ఇప్పటికి purchasing power ఎంత వున్నదనే విషయమై ఎన్నో Economic Reports ఉన్నాయి. రూపాయి విలువ తగ్గిపోయింది. రైతు వ్యవసాయం చేసి పంటను అమ్ముకొని ఎంచ్చించుకొని సంపాయించినప్పటికి మిగతా ఇతర అవసరాలను పెంచుకుంటూ భరించలేని పన్నున్నందువల్ల, అతనికి వచ్చేరాబడి అంతా పోతుంది. దానిని purchasing value తగ్గిపోవడం అంటున్నారు. పూర్వం purchasing value ను ఇప్పటి purchasing value ను (equate చేసి) compare చేసి 40 సంవత్సరముల క్రింద settlement చేసినప్పుడు ఇంత వస్తుంది, ఇప్పుడు ఇంత వస్తుంది అని న్యాయం చేయమని మనవి చేస్తున్నాను. ఈనాడు పార్టీ విభేదాలతో సంబంధం లేకుండా, ఈ పన్నులు విధించే విషయంలో, ఒక Economic Commission వేసి మంచి చెడ్డలు ఆలోచించి report ఇవ్వమని అడగండి. మేము ఆ report కు బద్ధులము అవుతాము. ఈ పన్నుల విధింపును political weapon గా Government use చేసుకుని, లేక political reasons కోసం opposition parties వారు oppose చేయవలసిన, వ్యవహారం కాదని మనవి చేస్తున్నాను. ఇది డబ్బుకు సంబంధించిన విషయం.

Government కు పన్నులు కావలసిందే కాని ability to pay అనేది ముఖ్య సూత్రం. Poor man యొక్క marginal utility చాలా ముఖ్యమైనది. ఈ schedule కొరకు ప్రత్యేకంగా discussion వుంటుంది కాబట్టి చెరువుల విషయం అప్పుడు మాట్లాడుతాను ఒక విషయంమాత్రం తమ దృష్టికి తెస్తున్నాను. ప్రతివారుకూడా East Godavari బాగా కలిగివున్న district అని అంటున్నారు. అక్కడ ధనవంతులు లేరని నేను అనను. వారెవరిని ఒదిలిపెట్టమనడం లేదు. కాని ఇవ్వలేనివారిని వదిలిపెట్టమంటున్నాము. Pattipadu రెండవ class క్రింద వస్తుంది అనుకోండి. అక్కడ రు. 91/– ల నుండి రు. 15/– ల వరకు వుంది. ఇప్పుడు అక్కడకూడా 100 %, 242 % వరకు పెరుగుతుంది. East-Godavari లో 48 వేల ఎకరాలకుమాత్రం 43 % enhancement అవుతుంది. 77 వేల ఎకరాలకు 80 % పెంచు అవుతుంది. నాలుగవ తరము భూమి వచ్చేసరికి, అక్కడ, 58 వేల ఎకరాలకు 110 % పెంచు అవుతుంది. 5 వ తరానికి వచ్చేసరికి 20 వేల ఎకరాలకు 137 % పెంచు అవుతుంది. ఆరవ తరానికి వచ్చేసరికి 21 వేల ఎకరాలకు 186 % పెంచు అవుతుంది 7 వ తరానికి 11 వేల ఎకరాలకు 285 %, 8 వ తరానికి 10 వేల ఎకరాలకు 280 %, 9 వ తరానికి 17 వేల ఎకరాలకు 320 %, 10 వ తరానికి 17 వేల ఎకరాలకు 385 %, 11 వ తరానికి 33200 ఎకరాలకు 470% పెంచు అవుతుంది. 14 వేల ఎకరాలకు ఇంకా తరువాత క్రిందివాటికి కూడా 500 %, 600 % పెంచు అవుతుంది. భూమిమీద పన్ను, భూమిమీద పన్ను అన్నట్లయితే భూమియొక్క తరాన్నిబట్టి వేయాలని మనవి చేస్తున్నాను. ప్రతి సాంఘిక సంస్కరణకూడా తారతమ్యాలనుబట్టి వుండాలని తెలుగులో సామెత వుండనే వుంది. ఈ సామెతను భూమికికూడా వర్తింప చేయాలి. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలోకూడా ఈ విధంగానే జరుగుతుంది. మంత్రిగారు ఈ విషయా లన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలి. కొన్ని ఋణప్రాంతాలుకూడా—30" వర్షపాతం లేని ప్రాంతాలు—wet lands క్రింద చేర్చబడ్డాయి. అందులో K. C Canal వచ్చిందనుకోండి. అక్కడ వచ్చేసరికి ఏమి అవుతుందో చూడండి. ఇప్పుడు 3 వేల ఎకరాలకు 122 per cent పెంచు అవుతుంది. 7 వేల ఎకరాలకు 150 per cent పెంచుఅవుతుంది. 47 వేల ఎకరాలకు 185 per cent పెంచు అవుతుంది. 12 వేల ఎకరాలకు 233 per cent పెంచు అవుతుంది. 11 వేల ఎకరాలకు 320 per cent పెంచు అవుతుంది. ఇంకా అదేమోస్తరుగా ఉంటుంది. తరువాత కడపలోకూడా అదేమోస్తరుగా 3,4,5,6,7,8, అన్ని తరాలకు 122 మొదలుకొని 560 per cent వరకు పెంచు అవుతుంది. అనంతపురం జిల్లాలో famine relief measures ఏవో చేస్తున్నామని ఏదో Press Note ఇచ్చారు. అక్కడ ఉన్నటు వంటి wet lands విషయంకూడా చూడండి. రెండవ తరం భూమికి 2 వేల ఎకరాలకు 122 per cent పెంచు అవుతుంది. 3,4,5, తరాలకు 45 వేల ఎక రాలకు 150, 180 per cent పెంచు అవుతుంది. ఆలాగే 6,7,8 తరాలకు అనంతపురంలో 250 per cent పెంచు అవుతుంది. ఇది 30 inches కూడా

rainfall లేని scarcity areas లో ఉన్నటువంటి పరిస్థితి. 22, 23 inches rainfall ఉన్నటువంటిదాంట్లో 60 వేల ఎకరాలకు 820 మొదలుకొని 600 per cent వరకు పెంచు అవుతుంది అధ్యక్షా, మనము భూమిని బట్టి tax వేస్తున్నామా ? కొంతమంది మెంబర్లు అక్కడ మనిషి ఇచ్చుకోలేడయ్యా అంటే, మాకు ప్రత్యుత్తరంగా ఇచ్చినటువంటి ఉపన్యాసములో, మంత్రిగారు, " the tax is upon the land " అనేటటువంటిది ప్రతిపక్షంవారు గ్రహించలేదు అన్నారు. ఈ land కైనా పెంచు చేస్తున్నారనే నేను మనవి చేస్తున్నాను. రెండవది, మేము మనుష్యులకోసం మనవిచేస్తున్నాము ఎందుచేతనంటే, పెద్దల land ఏలాగో ఉన్నప్పటికి ఇవ్వవలసినటువంటి వాడు మనిషి. మొదటితరం భూమిలో increase లేనటువంటిచోట్లకూడా ఇప్పుడే మనవిచేశాను అనంతరామన్ గారి రిపోర్టులో net income అని వ్రాసింది Net income అనేటటువంటిది బ్రహ్మాండమైన test Purchasing power కూడా మనము చూడనట్లయితే అక్కడ కూడా taxation యొక్క పద్ధతిని అవలంబించినటువంటి వాళ్లముకాము అందుచేత ఇవి మేము ప్రత్యేకంగా opposition side న ఉండి మాట్లాడుతున్నామని మన మంత్రిగారు భావించకూడదని మనవిచేస్తున్నాను. మనందరికి కూడా ఈ ప్రజా రాజ్యంలో దైవము అవకాశం కల్పించినందుకు. మన ప్రజలందరికి, ముఖ్యంగా బీద జనాలకు, బీదరైతులకు, మనందరమురలసి వారికి సౌకర్యము కల్పిస్తాము, సౌఖ్యము కల్పిస్తాము అనేటటువంటి ఉద్దేశ్యంతోనే ఈ విషయాలన్ని మీ ముందు మనవిచేస్తున్నాను అందుచేత, ఏదో opposition వాళ్లు చెప్పుకుంటూ ఉంటారు, ఏ జిల్లావారు ఆ జిల్లాకు తగ్గించమని అంటారు అనేటటువంటి భావన మాత్రము మంత్రిగారు పెట్టుకోకూడదు అని మనవిచేస్తున్నాను. ఇది న్యాయంగా ఆలోచించండి. పన్నులు వేసే విధానము ఆలోచించండి. మనుష్యులయొక్క శక్తి ఆలోచించండి భూమియొక్క శక్తి ఆలోచించండి. దానికి ఉన్నటువంటి నీటి ఆధారలను చూడండి. నీరు అనేసరికి అడగకూడాను దానికి సరిపోయెటంత ఉన్నదని భావించకండి. పన్నులు ఇచ్చుకోలేనటువంటి వారిని, భూమికి నీటి ఆధారం లేనటువంటి వారికి ఇప్పుడు శ్రమ కలుగజేసి దేశంలో 3 కోట్లు, 50 లక్షల ఎంది ప్రజలకు కూడా ఒక బ్రహ్మాండమైనటువంటి ఆందోళన తీసుకు రావడానికి కారకులయ్యారు. అది తప్పించి కొంచెము మంచి పేరు తెచ్చుకోండి బీద ప్రజలకు మంచి చేయండి. వారికి కాస్త సౌకర్యము కలుగజేయండి అని ప్రభుత్వానికి మనవి చేస్తూ నా amendments ను బలపరుస్తూ, ముగిస్తున్నాను. తరువాత అవసరంఉంటే మాట్లాడతాను.

(శ్రీ) రాజా వి. వి. కృష్ణంరాజు బహద్దూరు (తుని) —అధ్యక్షా, విశ్వనాథం గారు మాట్లాడుతూ మనుష్యులనుబట్టి వేయండి అని చెప్పుతున్నారు ఎప్పుడైతే మనుష్యులకు సమానత్వం వచ్చిందో, అప్పుడు మనుష్యులయొక్క విశేషము పోయింది కదా ! గత ఎసెంబ్లీ మెంబరుగా ఉండి వారు ఈ విధంగా మాట్లాడడం సబబుకాదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి సుందరయ్య —అధ్యక్షా, మెట్ట శిస్తు నూటికి 75 పాళ్లు ప్రభుత్వము పెంచడం జరిగింది. దాని పర్యవసానంగా మెట్ట భూముల మీదనే రెండు కోట్లు, 40 లక్షల రూపాయలు అదనంగా ప్రభుత్వానికి ఎస్తుంది. Commercial crops మీద surchagre విధించడంలో అర్థం ఏమీలేదు. ఎందుకంటే ఈ surcharge తెలంగాణాలో మెట్ట భూములకు మాత్రమే ఉన్నది, మాగాణి భూములకులేదు. అది ఆంధ్రప్రాంతంలో ఉన్నది, అదే రీతిగా commercial crops వచ్చేటప్పటికి వేరుశనగ మీదగాని, పత్తి మీదగాని, ఇదివరకు వసూలు చేయలేదు. Surcharge కి కూడ లెక్కలు తయారు కాలేదని వాటినికూడ వసూలు చేయలేదు. అందుచేత ఈ రోజు అమలు చేస్తున్నటువంటి దాని ప్రకారం 2 కోట్లు, 40 లక్షల రూపాయలు ఒక మెట్ట భూమిలోనే వసూలు చేస్తారు. ఈ మెట్ట భూమి విషయంలో, బాగా పండలేనటువంటి ప్రదేశములోకూడా ఎక్కువ అవుతుంది. ఈ రోజు వాటిమీద పెంచడం మొదలు పెట్టారు. వీటి మీద బాగా పన్ను పెరుగుతున్నదని 2, 3 సార్లు తర్జన భర్జన జరిగింది. ఈ సందర్భములో నిన్న నాగిరెడ్డిగారు మాట్లాడుతూ ఏ రీతిగా మెట్ట ప్రాంతాలలో పంటలో పెరుగుదల లేదో మొత్తంమీద పంటలోనే పెరుగుదల లేదని చెప్పారు. Groundnut గాని, ఇతర millets, జొన్నలు, రాగులు, సజ్జలు. మొక్కజొన్న ఏ మెట్టపైరు తిసుకొన్నగాని, ఎకరానికి ఎంత పండిందని 1951, 52, 53, 54 లో పండినదాని sample survey, at random figures తీసుకొని, survey చేసిన దాన్ని బట్టి చూస్తే అసలు ఏమి పెరగలేదని అపి రుజువు చేయడం జరిగింది.. కాని మంత్రిగారు దానికి సమాధానం చెప్పుతూ వారు Agriculture Director ను అడిగితే, వారు, ఈ వ్యాపార పంటలకంటే ఆహార పంటలే ఎక్కువ లాభకరంగా ఉండడం చేత వ్యాపార పంటలు మానివేసి, ఆహార పంటలే ఎక్కువగా పెడుతూ ఉండడమే దానికి కారణమని వారు చెప్పారని మంత్రిగారు సమాధానంలో చెప్పారు కాని, ఉదాహరణకు కావాలంటే, ఎన్నో references ఉన్నాయి. Bureau of Economics and Statistics ఉన్నది. Food Production Statistics of the Government of India ఉన్నాయి. ఏ పుస్తకమైన చూడండి. మెట్ట ధాన్యాలలో, yield per acre పెరగలేదని తెలుస్తుంది. ఎక్కడైనా పెరిగితే, నామ మాత్రంగా పెరిగి ఉంటుంది గాని చెప్పుకోదగినంత ఏ మాత్రము పెరగలేదు ఈ విధంగా పంట పెరగనప్పుడు, రైతుయొక్క వ్యవసాయపు ఖర్చులుకూడా పెరిగి నప్పుడు, వ్యవపాయపు ఖర్చులు 20 రెట్లు పెరిగి, ధాన్యం ఖరీదు 5, 6 రెట్లు మాత్రమే పెరిగినప్పుడు, ఏ రీతిగా రైతుకు అదనంగా ఆదాయం వచ్చిందో నాకు అర్థం కావటంలేదు సరే, మాగాణి భూములకు పరిమితం చేసుకొని చూచినపుడు, వరిధాన్యం చూచినపుడు, 1953-54 sample survey, at random తీసుకొని చేసినటువంటిది. Crop cuttings survey లెక్కలుకూడ చూచినపుడు, 1018, 1086 per acre yield అని ఉన్నది. అది కూడా బాగా పంటలు పండిన సంవత్సరంలో per acre Yield 1960-61 లో 1110 కన్నా పెరగలేదు. 35 నుండి 60, 70 పౌనులు పెరిగిందనేది బ్రహ్మాండంగా పెరిగినట్లు దానివల్ల ఆదాయం బ్రహ్మాండంగా వచ్చినట్లు, మంత్రిగారు చెప్పారు. ఆ రీతిగా

ఎట్లు చెప్పగలుగుతున్నారో నాకు అర్థం కావడంలేదు. అందుచేత, రైతుయొక్క ఆదాయం పెరగక పోయినా సరే, రైతు మీద పన్ను వేసి తీరుతామని ఆ విధంగా చేయడం మాత్రం చాలా విచారకరము. దానిని సమర్థించుకోవడం రైతుకు ఆదాయం పెరిగిందని చెప్పుతున్నారు. రైతుకు ఆదాయం పెరగక పోయినప్పటికి రైతులు భరించలేకపోయినా, మేము వేయదలచుకున్నాము అంటే అర్థం ఉన్నది గాని పంట పెరగలేదని, ఆదాయం పెరగలేదని ఒక వైపున government statistics రుజువుచేస్తూ ఉంటే, ఎకరాకు ఇంత అదనంగా వేస్తామని చెప్పడం సమర్థనీయమైనది కాదు. ఇక ఈ Schedule లో మేమే చాలా సవరణలు ఇచ్చాము. సరే, మంత్రిగారు తమ ఆఖరు ఉపన్యాసములో plan కోసం పన్ను వేయక తప్పదు అని జెప్పి, ఆఖరున అన్ని వోటుకు పెట్టమని చెప్పగచ్చు. కాని, మంత్రి గారు దీనిని rationalisation అని అంటున్నారు. కాని ఈ బిల్లులో ఎన్ని అవక తవకలు ఉన్నాయో, ఎంత అన్యాయంగా ఎక్కువ చేస్తున్నారో చూడమని మరొకపర్యాయం మంత్రిగారిని కోరుతున్నాను. ఒకే గ్రామంలో ఒకేరకమైన భూమిమీద, ఒకే నీటివనరులమీద ఒకేచోట ఎక్కువరేటు, ఒకచోట తక్కువరేటు వేయడం అంటే, ఒకప్రాంతానికి ఇంకొక ప్రాంతానికి కడుపులుతెచ్చే విధానం తినిపిస్తున్నదేతప్ప మరేమీకాదు. ప్రాంతీయ తత్వాన్ని, అది ఆంధ్ర, తెలంగాణా రూపములోగాని, సర్కార్ రాయలసీమ రూపములోగాని, మెట్టాకాలూ కాలు మాగాణి తాలూకాలు రూపములోగాని, తూము మొదలు, tail end రూపములో గాని, ఇటువంటి విభేదాలు, ప్రాంతీయ తత్వాలు రెచ్చగొట్టడానికే ఈబిల్లు ఉపయోగపడుతుంది తప్ప మరేమీకాదు. నేను ఒకటే అడుగుతున్నాను. దానికి ఇదివరకు మంత్రిగారు మొట్టమొదట general discussion లో గాని, తరువాత రెండవ discussion లో గాని సమాధానం చెప్పలేదు. Irrigated dry మీద Irrigation Act ప్రకారం ఈరోజు irrigation cess, water cess ఎంత ఉంటుందో దానికి నూరుపాళ్లు మాత్రం పెంచడం, అంటే రెండింతలు చేయడం అని మాత్రం చెప్పారు Dry irrigation rates ఏమిటో చూచాను; అనంతరామన్ రిపోర్టులో రెండురకాలు ఉన్నవి. చెరుకు, ఆకుతోటలు, ఇటువంటి పంటలు, లేక అరటితోటలు పెట్టితే 6-4-0 మిగిలిన వాటన్నింటికీ 6 రెండలకు మించి వండేవి, 6-4-0 మిగిలినవాటన్నింటికి 4 కంటే ఎక్కువలేదు. ఇప్పుడు 12½ అవుతోంది. Dry rate కొన్నిప్రాంతాలలో 6, 8, 10, ఉన్నది మినహాయిస్తే అనేక ప్రాంతాలలో భూమి తరమునుబట్టి 3, 4 ఉన్నది. ఈ రెండు కలిపితే minimum రు 20/— లగు కూడ పోదు. ఒకేగ్రామంలో, ఒకేసోర్సు క్రింద పండితే irrigated dry కి రు 20/— లోపు ఉంటుంది. Consolidated wet అయితే అదేవంటకు, అదే నీటివనరుక్రింద, అదేగ్రామంలో రు. 28/—లకు పోతుంది. ఇది rationalisation అవుతుందా? న్యాయమా. అందుచేత బిల్లులో ఎంత అవకతవక ఉన్నదో చూపించుటకు ఆ పాయింట్ తెచ్చాను.

షెడ్యూలు ఉన్నది. నారాయణరెడ్డిగారు ఒక సవరణ ఇచ్చారు, irrigated dry కు, consolidated wet కు తేడా చూపించనక్కరలేదని, ఒకే చెరువుక్రింద,

ఒకే గ్రామములో ఒకేరకం పన్ను వేయాలని, consolidated rate రు. 26/—లకు పెంచకుండ ఆ చుట్టుప్రక్కల మెట్ట శిస్తునుసరించి నీటితీరువ ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం రు. 15/— ల కంటె ఎక్కువ తీసుకోకుండ dry rate, water-rate రెండు కలిపి రు. 20/— లకు మించకుండ చేయమండని వారి సవరణ. ప్రభుత్వం పెట్టిన minimum 20, maximum 26 కంటె వారు చెప్పింది - Consolidated wet, dry, రెంటికి కలిపి maximum 20 కన్న ఎక్కువ చేయవద్దని కోరుతున్నారు. గవర్నమెంటు కోరినదానికి, దీనికి తేడా రు. 6/— లు. ప్రభుత్వానికి ఎంత దగ్గరకు రాగలరో అంత దగ్గరకువచ్చి ఆ సవరణ యిచ్చారు. కనీసం ఆ సవరణ అయినా ప్రభుత్వం అంగీకరిస్తుందా ? ఆ 20 తో సంతృప్తి పడుతున్నామని కాదు, రు. 26 లు వేయదలచు కొన్నప్పుడు రు, 6/— లు తగ్గినా తగ్గుతుందని అంగీకరిస్తున్నాము. అయితే దానికికూడ ప్రభుత్వం తయారయేట్లు లేదు. సెలెక్టు కమిటీలో కూడ సమాధానం చెప్పలేదు. ఇప్పుడు ఏమిచెబుతారో తెలియదు. మేము ఇచ్చిన సవరణలు - ఆదాయాన్నిబట్టి భరించకలిగినరీతిగా పన్నులు వేయాలని; నెం 186 నుండి అనేక సవరణలు యిచ్చాము. మా సవరణల సారాంశం : 10 ఎకరాల లోపు భూమిని మినహాయించండి. 186 సవరణలో 10 ఎకరాల లోపు గల వ్యక్తిమీద 1% పన్ను పెంచమని చెప్పాము. కొన్ని కల్‌గా వేయవలసి వచ్చినప్పుడు 1% పెంచమని సంతృప్తిపడండి. అది వప్పుకోక పోతే 5 ఎకరాల లోపు వారికి 1% వేసి మినహాయించండి, అదీ వప్పుకోక పోతే 1 ఎకరం వారిని మినహాయించండి. 1 ఎకరం అంటే రు. 10/— లు శిస్తు కట్టుకునేవారు surcharge principal లో రు. 10/— ల వారిని మినహాయించారు. 1954 వ సం॥ లో అసలు రు. 10/— ల శిస్తు రద్దుచేస్తామన్నారు. దానికి అంగీకరించారా ? ఇది ఎట్లా సాధ్యం అవుతుందని, gradation వస్తుందని మినహాయింపు అంటే అందరూ వస్తున్నారని అన్నారు. నేను సెలెక్టు కమిటీలో చెప్పాను. దానికి family అంటే నిర్వచించుకోవాలని, హిందూలా అడ్డం వస్తుందని, సుప్రీంకోర్టు, కాన్‌స్టిట్యూషన్ అడ్డం వస్తాయని అన్నారు అది నేను అనుకోవటంలేదు; వాదనకోసం వస్తుంది. పోనీ ఎవరి పేరుతో ఎకరం ఉంటుందో వారిని మినహాయించండి. కుటుంబంలో ఉన్నవారే పంచుకుంటారు. కుటుంబంలో 5 గురు ఉండి పంచుకుంటే, 5 ఎకరాలు ఉంటే ఒక్కొక్కరికి 1 ఎకరం వస్తుంది. అది కాదంటే 5 ఎకరాల వారిని మినహాయించండి, అప్పుడు నూటికి 60 పాళ్లమీద పన్ను వేసుకోవచ్చును. అప్పుడు కుటుంబానికి 5 ఎకరాలు ఉంటే ఒక్కొక్కరికి 1 ఎకరం అని చెబుతారు, 10 ఎకరాలు ఉంటే 2 ఎకరాలని, 20 ఎకరాలుంటే 4 ఎకరాలని చెబుతారు. 1 ఎకరం పట్టా హోల్డతుంటే ఈ రేటు అని, రెండకరాల పట్టా ఉంటే ఈ రేటని, 3 ఎకరాల పట్టా ఉంటే ఈ రేటని వేస్తే ఎట్లా తప్పించుకుంటారు ? జాయింట్ పట్టా పద్ధతి తీసివేసి, భూమి ఎవరిపేర ఉన్నదో వారికి పట్టా యిస్తే ఆ పట్టామీద పన్ను పడుతుంది. అప్పుడు తప్పించుకొనుటకు వీలుండదు. మా మొదటి సవరణ 10 ఎకరాలలోపు వారిని మినహాయించాలని. అది వప్పుకొనకపోతే 5 ఎకరాల

వారిని, అది వప్పుకొనకపోతే 1 ఎకరం వారిని మినహాయించండి. దానికి కూడ వప్పుకొనకపోతే 1 % వేయండి, దానికి వప్పుకొనకపోతే 10 % వేయండి, అదీ వప్పుకొనకపోతే 20 % వేయండి, అదీ ఇష్టము లేకపోతే 30 % వేసుకోండి, అదీ ఇష్టము లేకపోతే 40 % వేసుకోండి, అదీ ఇష్టము లేకపోతే 50 % వేసుకోండి; అదీ ఇష్టము లేదంటే—మేము చేయగలిగింది ఏమీలేదు. అందువల్ల తక్కువ భూమి ఉన్నవారికి ఏదో రకంగా తగ్గించమని మేము సవరణలు ఇచ్చాము. ఎవరికీ పక్షపాతం చూపించము—బాగా ఆస్తి ఉన్నవారికి ఎంత వేస్తామో, లేని వారికి కూడా అదేరీతిగా వేస్తాము అనే సిద్ధాంతం అనుకుంటే—10 % అందరి మీద వేయండి, లేక 20 %, లేక 30 %, లేక 40 %, లేక 50 %, లేక మెట్టకు 75 % పెంచుతామన్నారు. కాబట్టి మాగాణికి కూడ 75 % పెంచండి నూటికి నూరుపాళ్లు పెంచుతామంటే రైతులలో సైకలాజికల్‌గా వ్యతిరేకత వస్తుంది. అది తీసేసి నూటికి 75 పాళ్లు పెంచండి. మా సవరణలు అన్నీ తీసివేస్తే, దానికైనా ప్రభుత్వం ఆలోచించమని కోరుతున్నాము. విశ్వనాధంగారు ఒక సవరణ యిచ్చారు. 1 ఎకరంనుంచి 6 ఎకరాల మధ్య ఉన్నవారికి పన్ను వేయకుండ 7 నుంచి 12 ఎకరాలవరకు ఉన్నవారికి నూటికి 10 పాళ్లు పెంచమని, 13 నుంచి 18 ఎకరాలవరకు 20 పాళ్లు పెంచమని, 19 ఎకరాల పైన 25 పాళ్లు పెంచమని — ఒక గ్రేడెడ్ చొక్కుగా పెంచమన్నారు. షెడ్యూల్‌లో చూపించిన నీటినవరులక్రింద భూములలో 100 పర్సెంట్ శిస్తు పెంచినపుడు- 20 రూపాయలలోపు- 10, 15 రు. పన్ను పడేటట్లుగా ఉంటే 10, 15 రులు గాక, మినిమమ్ 20 రు. పన్ను కట్టితీరాలని యీ బిల్లులో సూచించటము చాలా అన్యాయము. అసలు నూటికి నూరుపాళ్లు శిస్తు పెంచటమే అన్యాయం అన్నప్పుడు- నూటికి నూరుపాళ్లు శిస్తుపెంచినా 20 రు. లోపు అయినట్లయితే 20 రు.లు శిస్తుకట్టాలని అనటము మరీఅన్యాయం అవుతుందని, ఇది రైతులు ఏమాత్రం భరించలేరని చెబుతున్నాను. కనీసం పన్ను 20 రు.లు- అన్నది తీసివేయండి. కనీసం పన్ను 20 రు. అన్నది తీసివేయమని కాంగ్రెసువారుకూడ చెబుతున్నారు. నూటికినూరుపాళ్లు పన్ను పెంచి సంతృప్తిచెందండి. కనీసం పన్ను 20 రు.లు అని పెట్టినందువల్ల కొన్నికొన్ని ప్రాంతాలలో నూటికినూరుపాళ్లేకాదు: నూటికి 200, 300, 400, 500 పాళ్లుకూడ శిస్తు పెరిగేదానికి అవకాశాలు ఉన్నట్లు ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు బట్టియే తెలుస్తున్నది. ఈనాడు ఆంధ్రప్రాంతంలో పదిలక్షల ఎకరాలలో 3-8-0 నుండి 4-8-0 వరకు శిస్తుఉంది. ఇప్పుడు యీబిల్లువల్ల ఆ భూములకు పన్ను 20 రులు అయ్యేదానికి అవకాశం ఉంది. ఆ పదిలక్షల ఎకరాలలో ఆరులక్షల ఎకరాలు ఒక్క శ్రీకాకుళంజిల్లాలోనే ఉంది. వాళ్లకు 20 రు.ల దాకా పన్ను పడుతుంది. "మాప్రాంతంలో ఇంతపన్ను వేస్తున్నారు; మీరు ఇంతపన్ను వేస్తే 1967 లో మాకు తిరిగి అసెంబ్లీకి రావటానికి వీల్లేకుండా చేస్తారు. కాబట్టి యీ పన్ను పెంచింపు విషయంలో జాగ్రత్తగా ఆలోచించండి మా ప్రాంతంలో ఆరులక్షల ఎకరాలలో యీరకంగా 20 రు.ల చొప్పున పన్ను

పడబోతున్నది"— అని గున్నయ్యగారు చెప్పారు. అదికూడ ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. ఒకవేళ కాంగ్రెసుపార్టీవారు రాకపోతే పోయారు; గున్నయ్యగారు ఒకరు ఓడిపోతే మాకేమీ నష్టంలేదు—అని అనుకొంటే నేను చెప్పగలిగింది ఏమీలేదు. ఇప్పుడు ఉన్న వాస్తవ విషయాలు ఆలోచించమనే ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పటిశిస్తు నూటికినూరుపాళ్లు పెంచినతర్వాత కనీస పన్ను రేటు నిర్ణయించటం మంచిదికాదు. అది పూర్తిగా తీసివేయటానికి ఇష్టములేకపోతే కనీసపు పన్ను రేటు 20 రు.లు గాక 10 రు.లు పెట్టండి. 10 రు.లు పెడితే మరీనష్టం వస్తుంది అనుకొంటే 12 రు.లు పెట్టండి 12 రు లకు ఇష్టంలేకపోతే 14 రు.లు పెట్టండి. 14 రు.లు ఇష్టంలేకపోయినట్లయితే 15 రు. అయినా పెట్టండి. అదికూడ ఒప్పుకోకపోతే ఇక మేము చేయగలిగింది లేదు. ఈ సవరణ కాకపోతే ఒక సవరణ అయినా ఒప్పుకొంటారనే ఉద్దేశ్యంతో మేము ఇన్ని ఆల్టర్నేటివ్ సూచనలు చేస్తూ సవరణలు ఇచ్చాము. ప్రభుత్వం ఒక్కటీకూడ అంగీకరించకపోతే మేము చేయగలిగింది లేదు. మేము ఇన్ని కన్స్ట్రక్టివ్ సూచనలు చేస్తున్నప్పుడు వాటిని అంగీకరించటానికి ప్రభుత్వం ఆలోచించకపోతే ఎట్లా? ఇంతకన్నా మేము ఏమి కన్స్ట్రక్టివ్ సూచనలు చేయాలి? దేనికి ప్రభుత్వం అంగీకరించకపోతే మేము చేయగలిగింది ఏమిటి?

మాక్సిమమ్ రేటు 28 రు.లు నుండి 26 రు.లకు తగ్గించారు. 26 రు లు కాకుండా, 20 రు.లు మాక్సిమమ్ రేటు ఉంచండి. ఇప్పుడే రైతులు 15, 16 రు.లు పన్ను కట్టుకొంటున్నారు కాబట్టి ఇంకో రెండుమూడు రూపాయలు అదనంగా కట్టుకోటానికి ఇబ్బంది ఉండదు. కనుక మాక్సిమమ్ రేటు 20 రు.లు ఉంచండి. మేక్సిమమ్ పన్ను రేటు 26 రు.లకు బదులు 15 రు.లు పెట్టమని, అది ఇష్టంకాకపోతే 18 రు. పెట్టమని, అదికూడ ఇష్టంకాకపోతే చివరకు 20 రు.లు అయినా మేక్సిమమ్ రేటు ఉంచమని మేము వరుసగా సవరణలు ఇచ్చాము. దానికికూడ ప్రభుత్వం అంగీకరించకపోతే ఇక మేము చేయగలిగింది లేదు. కనీసం గరిష్టపరిమితులు తగ్గించాలి. ప్రభుత్వం 20 నుండి 26 పెట్టింది. మేము 10 నుండి 15 వరకు ఉండాలని సూచించాము. లేదా 12 నుండి 18 వరకు లేదా 15 నుండి 20 వరకు ఉండాలని మేము కోరుతున్నాము. దీనిని ప్రభుత్వం అంగీకరించినట్లయితే సముద్రతీరపు భూములలో, సైలెండ్ భూములలో మూడు నాలుగు రెట్లకు బదులు రెట్టింపుమాత్రమే యీ బిల్లువల్ల పన్ను పెరుగుతుంది. మా సవరణలు అంగీకరించకపోతే ఆభూములలో మూడునాలుగు రెట్లు పన్ను పెరిగే అవకాశముంది. వారిపై ఒక్కసారి మూడురెట్లు పన్ను పెంచితే ఒక్కసారి మూడు వుండలు చేయమంటే, రైతులు మూడు గంతులు వేస్తే, మధ్యలో కూలబడి వాళ్ళ కాళ్లు విరుగుతాయి, ప్రభుత్వం కాళ్లు కూడ విరిగే ప్రమాదం ఏర్పడుతుంది కాబట్టి కనీసం ఆ మినిమమ్ రేటు అయినా తగ్గించమని మేము సూచన చేశాము. షెడ్యూల్ను ఇంకో పర్యాయం జాగ్రత్తగా పరిశీలించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రతిపక్షం సెలక్ట్కమిటీలో గట్టిగా దెబ్బలాడి యీ బిల్లులో కొన్ని

మార్పులు తీసుకురావడానికి ప్రయత్నించింది ఆ సంగతిఏమీ మంత్రి గారు చెప్పకుండా, తామేదో రైతులకు సౌకర్యాలు కలిగిస్తూ బిల్లులో కొన్ని సవరణలు తీసుకువచ్చామన్నారు. వారు యీ బిల్లులో రైతులకు కలుగజేసిన సౌకర్యాలు ఏమిటి ? ఫలానా చెరువులు ఎనిమిది నెలలు నీరు ఉండే చెరువులని ఇదివరకే కలెక్టర్ చేత నోటిఫై చేయించారు ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న ఆరువేల చెరువులలో 79 చెరువులేకదా షెడ్యూల్ లో పెడుతున్నాము అన్నారు. అది ఒక ఘనకార్యంగా చెబుతున్నారు ఐదువేల చెరువులు మినహాయించాము కాబట్టి సంతోషపడమంటే ఏమిటిలాభం ? ఆ ఐదువేల చెరువులను కలెక్టర్స్ ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారో రుజువు చేయడానికి ప్రభుత్వం చెప్పింది తోడ్పడుతుంది తప్పితే, దానివల్ల ప్రయోజనంలేదు. ఇప్పుడు షెడ్యూల్ లో ప్రభుత్వం చేసింది మాత్రం చాలా అవకతవకగా ఉన్నదని చెప్పకతప్పదు గోదావరి డెల్టాభూము లతో-మంచి భూములలో-పండేరీతిగా అన్ని ప్రాజెక్టుల క్రింద పండుతుంది అని అనుకోడానికి వీలులేదు. కాబట్టి అన్ని ప్రాజెక్టుల క్రింద ఒకేవిధంగా పన్ను ఎట్లా వెంచుతారు ? నీరు గ్యారంటీ ఉండేటట్లు అన్ని ప్రాజెక్టుల క్రింద చేయగలరా ? షెడ్యూల్ కు మేము కొన్ని సవరణలు ఇచ్చి ఉన్నాము. మహాదేవపురం టాంక్ సిస్టమ్ అనంతపురం జిల్లా మడకసిరలో ఉంది. అక్కడ నుండి వచ్చిన రుక్మిణమ్మ గారిని అడగండి. ఈ మహాదేవపురం టాంక్ సిస్టమ్ క్రింద 15 వందల ఎకరాలు మాత్రమే సాగవుతుందని ప్రభుత్వం ఇచ్చిన లెఖలు బట్టియే తెలుస్తున్నది. 15 వందలు ఎకరాలు సాగయ్యే చెఱువు క్రింద భూములకు, 15 లక్షల ఎకరాలు సాగయ్యే చెఱువు క్రింద భూములకు ఒకే విధంగా పన్ను వేయడం ఏమి న్యాయము ? మున్నేరు చెరువు గురించి పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు గారు చెప్పారు. ఇప్పుడు అక్కడ భూమి శిస్తు రు. 6-4-0 ఉంది. రేపు ఆ పన్ను రు. 20 లకు పెంచబోతున్నారు. వినుకొండలో దొండపాడు చెఱువు ఉంది. దానిక్రింద 1504 ఎకరాలు సాగవుతుంది అన్నది యీ ప్రభుత్వం యొక్క అంచనా. దానికి కూడ కనీసం ౭0 రు పన్ను వేస్తున్నారు. జగమహేశ్వరపురం టాంక్ క్రింద 246 ఎకరాలు సాగవుతుంది. అది పల్నాడు తాలుకాలో ఉంది. 246 ఎకరాలు పారే ప్రాజెక్టు కూడ పెద్ద ప్రాజెక్టుయేనా ? దాని క్రింద భూములకు కూడ 20 రు. లు పన్ను వేయాలి అనటం ఏమి న్యాయము ? కేవలం 79 చెరువులకు గవర్నమెంట్ రెవిన్యూ ఎకౌంట్స్ తయారు చేస్తున్నారు. మిగతా చెఱువులకు యీ ప్రభుత్వంవద్ద లెక్క పత్రం లేదన్నమాట. భవనాసి టాంక్ సిస్టమ్ క్రింద 862 ఎకరాలు సాగవుతాయని, అది కేవలం వర్షంతో నిండే చెఱువులని మంత్రిగారే చెప్పారు. నెల్లూరు జిల్లాలోని ఏరూరుటాంక్ సిస్టమ్, ఆత్మకూరు టాంక్ సిస్టమ్, అనమసముద్రం, బిరాపేరు టాంక్ సిస్టమ్, కనిగిరితాలుకాలోని హోజిపురంటాంక్ సిస్టమ్ పొన్నలూరు టాంక్ సిస్టమ్-ఇవన్నీ 1009 ఎకరాల లోపల సాగయ్యే ప్రాజెక్టులు. మోపాడు ప్రాజెక్టు-పేరుగొప్ప తప్పితే ఊరు దిబ్బలాగా ఉన్నది.అక్కడ పంటలుపండేదితక్కువ. పాండువాగండి రిజర్వాయర్ రెండు సార్లు గండిపడి కొట్టుకుపోయింది, మూడవ పర్యాయము దానికి అడ్డుకడుతున్నామని

మంత్రిగారే చెప్పారు అక్కడ కూడ 20 రు. లు పన్ను వేస్తున్నారు మార్కాపురం టాంక్ సిస్టమ్ కూడ షెడ్యూల్‌లో చేర్చారు. కంబం చెరువునుండి దాని క్రింద సాగు అయిన తర్వాత, మార్కాపురం టాంక్ నిండుతుంది. అది నిండిన తర్వాత తిప్పాయపాలెం టాంక్ నిండాలి ఈ టాంక్స్ క్రింద భూములపై కూడ 20 రు. లు పన్ను పెంచటం ఏవిధంగానూ న్యాయంకాదు వెంకటాపురం టాంక్ థోన్‌లో ఉంది. అసలేఅక్కడ వర్షాలు తక్కువ, అది వెనుకబడిన తాలూకా అన్నది అందరికీ తెలిసినదే. శ్రీ సంజీవరెడ్డి గారు ఆ నియోజకవర్గం నుండి వచ్చారు వెంకటాపురం టాంక్ సిస్టమ్‌లో 945 ఎకరాలు మాత్రమే సాగవుతుంది ఆ భూమిలో యీ నాడు రు. 4-3-0 మాత్రమే వాటర్ రేటు ఉంది. ఇప్పుడు యీ ప్రభుత్వం దయవల్ల వారు 20 రు లు కట్టుకోవాలి. అదేమి న్యాయము ? సిద్ధాపురం టాంక్ సిస్టమ్ క్రింద ఇప్పుడు భూమి శిస్తు ఆరు రూపాయలు ఉంది. ఈ బిల్లు ప్రకారం వారు రేపు 20 రు. లు పన్ను కట్టవలసివస్తుంది దువ్వలేరు ప్రాజెక్టు క్రింద కూడ 20 రు. లు చొప్పున పన్ను కట్టవలసి వస్తుంది. తీగలేరు, కొల్లిమగులవాగు ప్రాజెక్టుల సంగతి ఇదివరకే మనవిచేశాను. అక్కడ పడేళ్ళ నుండి నీరు లేదని ఒప్పుదు సభాధ్యక్షులే విన్నవించారు. కొల్లిమగులవాగు రిజర్వాయరు పదిలక్షల రూపాయిలు ఖర్చుపెట్టి కట్టారు. కాని అది నాలుగైదు సంవత్సరాల కొకసారి నిండుతుంది. ఆ భూములపైకూడ 20 రు. ల చొప్పున పన్ను విధించారంటే అదంత అన్యాయమో ఆలోచించండి.నారాయణవరం ఆనకట్ట గురించి చెప్పారు. 941 ఎకరాలకు పారుతుంది గుజిలేరు అనే వాగు లేక river, దాని నుంచి నీరు వస్తుందనే పేరుతో ఆరు రూపాయలు వేశారు. 20 రూపాయలు చేయబోతున్నారు. ఎల్లనూరు tank, అప్పర్ పెన్నార్, పెన్నార్-కుముద్వతి వీటన్నిటిలో కూడ నీరు గ్యారంటీ లేదని చెపితే ప్రభుత్వం వినిపించుకోకుండా 20 రూపాయలు పెంచబోతున్నారు. చెన్నరాజస్వామిగుడి reservoir ఉన్నది దాని క్రింద సాగు అయ్యేది 1125 ఎకరాలు, క్రొత్తగా సాగులోనికి తెచ్చినది 709 ఎకరాలు, మిగిలిన 400 ఎకరాలు యిదివరకు సాగు అవుతున్నది. మల్లిమడుగు ప్రాజెక్టు ఒకటి ఉన్నది. ఈ చెరువును Irrigation మంత్రిగారు, Irrigation department, మేము స్వయంగా వెళ్ళి చూసినాము. నీళ్ళు పెట్టలేదు. నీళ్ళు పెడితే కొట్టుకు పోతుంది అని చీదితే ఊడిపోయే ముక్కు ఎంత కాలం ఉంటుంది ? ఈ పర్యాయం నీరు పెట్టి చూడండి అని చెపితే యిప్పుడు ఖర్చు చేయబోతున్నారు. పెద్ద వర్షం పడి నిండి మల్లిమడుగు ప్రాజెక్టు కొట్టుకొని పోయిందని మరుసటి సమావేశం వచ్చేలోపల మనకు వార్త వస్తే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. దానిలో 1000 ఎకరాలు మాత్రమే క్రొత్తగా సాగయ్యేది. ఇది వరకు పాత కాలవల క్రింద కొంత సాగవుతూనే ఉన్నది దానికి కూడ 20 రూపాయలు వేశారు. కాళంగి రిజర్వాయర్ క్రింద 4 35 ఎకరాలు సాగు అవుతుందని మాకు లెక్క యిస్తున్నారు. అందులో 70

ఎకరాలు తప్ప మిగిలినదంతా యిదివరకే కాలవ క్రింద సాగవుతూనే ఉన్నది. 700 ఎకరాలు అదనంగా సాగుచేశామనే పేరుతో 20 రూపాయల పన్ను వేయడానికి ప్రభుత్వం పూనుకుంటున్నది. సిరాల ప్రాజెక్టు క్రింద ఎంత rate వసూలు అవుతున్నదో చెప్పలేదు. ప్రభుత్వం మాకు యిచ్చిన లెక్కలలో ఈ ప్రణాళిక కాలంలో 3,208 ఎకరాలు దాని క్రింద సాగు కావాలని, ఇప్పుడు సాగు అవుతున్నది 820 ఎకరాలు అని యిచ్చారు ముధోలు తాలుకాకు సంబంధించిన చెరువులు 8 నెలలకు మించిన దానిలో రామసముద్రం అనే చెరువు సిరాల అనే గ్రామంలో ఉన్నది. 76 ఎకరాలు సాగవుతున్నదని, ఎకరాకు 14 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నామని దానిలో వ్రాసి ఉన్నారు. ఈ సిరాల, రామ సముద్రం రెండూ ఒకే చెరువో ఏమో తెలియదు. నిన్న శ్రీ గోపిడి గంగారెడ్డి గారు మాట్లాడిన దానిని బట్టి దాదాపు ఒకటిగానే ఉంటుందని అనుకోవలసి వస్తున్నది Light గా irrigation పెట్టి దూది పంటిని వేసుకొనేదానికి పనికి వచ్చేది ఆటువంటి వాటికి జేయడంలో అర్థం లేదు. అదేరకంగా కరీంనగర్ యాకుమ్‌పూర్, శివగామ్, బండ్లవాగు యివన్నీ ఉన్నాయి. వీటన్నిటికీ 8 రూపాయలు కట్టుకుంటూ ఉంటే 20 రూపాయలు కట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడబోతున్నది. వైరా, సింగభూపాల్, బతుపల్లి వీటన్నిటికి యిప్పటికే 13 రూపాయలు కట్టుకుంటున్నారు. Consolidated wet కాబట్టి 27 రూపాయలు అవుతుంది. తెలంగాణాలో మూసి ప్రాజెక్టు గురించి చెప్పారు. ఈ మూసి నది మీద 22 ఆనకట్టలు ఉన్నాయి సుమారు లక్ష ఎకరాలకు పైగానే ఆయకట్టు సాగు అవుతుందని చెప్పారు. హైదరాబాద్‌లో 12 లక్షల జనాభాకు నీళ్ళు లేకుండా పోయే ప్రమాదం ఉన్నది కాబట్టి మూసి నది మొదటి ప్రవాహం అంతా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లకు యివ్వకుండా ఆపు చేస్తారు. మంచి వర్షాలు పడుతున్నా కూడ మూసి దగ్గర మురుగు నీరు పోతూ ఉంటుంది గాని పైనుంచి వచ్చే నీరు ఎక్కడా కనబడదు. మొన్న వెళ్ళినప్పుడు కూడ నాకు మురుగు నీరు కనబడింది తప్పితే క్రొత్త నీరు వచ్చినట్లు కనబడలేదు. వర్షాలతో లక్ష ఎకరాలు మూసి క్రింద సాగు అవుతుంది. అందు చేత ఈ రోజు 5 రూపాయలు, 6 రూపాయలు, 8 రూపాయలు, 7 రూపాయలు కట్టుకొనే చోట 20 రూపాయలనుంచి 27 రూపాయల దాకా చేసే పద్ధతి చాల పొరపాటు పద్ధతి అవుతుందనే సంగతి ప్రభుత్వానికి చెప్పాల్సి ఉంటుంది. అసిఫ్‌నగర్ ప్రాజెక్టు అట్లానే ఉన్నది. తెలంగాణాలో ఈ ప్రాజెక్టుక్రింద 8½ నుంచి 13 రూపాయలవరకు కట్టుకొంటున్నవి అన్ని రేపు 20 నుంచి 26 రూపాయలవరకు కట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది రామప్ప, లక్నారం, పాకాల చెరువులక్రింద యిదివరకు 6 రూపాయలు కట్టుకుంటూవుంటే, దానిని మరమ్మతు చేయించకుండా, పూర్తిగా సాగులోనికి తీసుకురాకుండా 20 రూపాయలు పెంచుతున్నారు. గోగిలాపురం tank, అర్జునపట్ల tank యివన్ని 'restored recently' అని వ్రాశారు. గోగిలాపురం tank లో సాగు అయ్యేది 68½ ఎకరాలు. అది కొట్టుకుపోతే తిరిగి ఏర్పాటు చేశాము కాబట్టి దానికి

20 రూపాయలు వేయాల్సిందే. అర్జునపల్ల old breathe tank restored in 1957 ఎప్పుడో పాతకాలం చెరువు. కట్ట తెగిపోతే కట్ట పోశాము. దానిలో సాగు అయ్యేది 1227 ఎకరాలు. ఈరోజు 5 రూపాయలన్న నగ్గున కట్టుకున్నప్పటికి 20 రూపాయలు కట్టుకోవాలని చెపుతున్నారు. అసలు వీటన్నింటినీ ఈ ప్రాజెక్టునుంచి తీసివేయాల్సి వస్తుంది. మంత్రిగారు ఒక సవరణ యిచ్చారు. అది న్యాయమా అని మంత్రిగారిని అడుగుతున్నాను. మొదట యిచ్చిన schedule లో item (7), item (10), item (26), item (74), అంటే అర్థం ఏమిటి? Item (7) అంటే—Godavari Anicut system. tanks fed by the system అని, item (10) అంటే—Krishna Anicut system and the tanks fed by the system అని, item (26) Thungabhadra project and tanks fed by the project, item (74) అంటే—Nizamsagar Project and the tanks fed by the project అని ముందు యిచ్చారు. వీటన్నింటిలో and the tanks fed dy the project అనేది కొట్టేస్తే సవరణ చూడకుండా మంత్రిగారికి రైతులమీద దయ వచ్చి కొట్టేశారనుకున్నాను. "Tanks fed by the project" అని 4, 5 మాత్రమే అనడం ఎందుకు, ఈ 79లో ఏ చెరువునుంచి యింకో చెరువుకు నీరు పోయినాసరే ఆ చెరువులన్నిటికి 20 రూపాయలు పడాలని సవరణ తీసుకు వచ్చారు. అది ఏమి న్యాయం? గోదావరి, కృష్ణా, పెన్నా, నిజాంసాగర్ యిటువంటి Major Projects నుంచి చెరువులు నింపితే వాటికి వేయడం అర్థం వున్నదిగాని సిద్ధాపురం చెరువునుంచి, మార్కాపురం చెరువునుంచి యింకో చెరువుకు నీళ్ళు పోతున్నాయని, చెరువులను చేర్చడమే అన్యాయం అంటూఉంటే ఈ చెరువునుంచి యింకోచెరువుకు పోతున్నాయని ఆ చెరువులక్రిందకూడా 20 రూపాయలు వేయాలని మంత్రిగారు సవరణ తీసుకురావడం న్యాయంకాదు. కనీసం ఆ సవరణనైనా ఉపసంహరించుకోవలసిందని కోరుతున్నాను. ఈ provisionలో నేమ ఒక సవరణ పెట్టాను. "In the case of double crop wet land". substitute the words "if a second wet crop is raised". అని నేను సవరణ యిచ్చాను. అది మంత్రిగారు తప్పకుండా అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. రెండో పంట పండితేనే మేము అదనంగా 18 రూపాయలు తీసుకుంటాము లేకుంటే 10 రూపాయలు తీసుకుంటాము అంటున్నారు, అదే నేను చెప్పాను. "Second wet crop is raised "రెండో మాగాణి పంట పండిస్తేనే 50% తీసుకొనేదానికి సరిపోతుంది అని మంత్రిగారు దానిని ఒప్పుకుంటారో లేదో తెలియదు. ఎందుకు ఒప్పుకోకూడదు అంటే—మా ఆఫీసర్లు చెప్పారు. Double crop wet అని register లో నమోదు అయితే మేము నీళ్లు యిచ్చిన సంవత్సరం అక్కడ ఉన్నరైతు పెట్టుకోకపోతే అతని తప్పు, పండకపోతే అతని తప్పు మా తప్పు ఏమికాదు, పన్ను యిచ్చుకొని తీరాలి double crop wet అని మేము register చేసినప్పుడు, కరువు వచ్చిన సంవత్సరం నీళ్లు లేకుండా పోతే తప్ప నామ మాత్రం నీళ్లు వదిలినా అతను పెట్టుకోవాలి. పండించుకున్నా పండించుకోకపోయినా పన్ను యిచ్చుకోవలసి ఉంటుంది అని ఉన్నది. ఇదే

నిజమైన ఉద్దేశ్యం అయితే, నీరు పెట్టుకున్నా పెట్టుకోకపోయినా, రెండో పంట పండినా పండకపోయినా register అయినదని అదనంగా 100 కి 50 పాళ్ళు కట్టుకోవాలని, యిటువంటి rule ఉన్నట్లయితే అది చాల తప్పు. గదివరకు ఆరకంగా చేస్తూ ఉంటే దానిని మానివేసి 'in the case of double crop wet land,' అనేబదులు "if a second wet crop is raised" అనేది clear గా ఉంటుంది దానిని అంగీకరించాల్సి ఉంటుంది. Minimum, maximum పెట్టినప్పటికీ ఎక్కడైన కొన్నిచోట్ల యిదివరకే అదనంగా ఉంటే ఆ maximum నకు తగ్గించబడుతుందని మంత్రిగారు చెపుతున్నారు. ఆర్థికమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు మా ఉద్దేశం యిదేనని పదేపదే చెప్పినప్పుడు నిజమే కాబోలుననుకున్నాను నేను. కాని, యిందులో ఆ అవకాశమేమిలేదు. ప్రభుత్వంయొక్క ప్రాపర్టీసుకూడా అది కాదని చెప్పవలసి వస్తుంది. అదనంగా పెంచిన పన్నులవల్ల ఎక్కడయినా 26 రూపాయలకు మించితే అది అక్కడితో ఆగిపోతుంది. మినిమమ్ 20 రూపాయిలు వున్నది. మినిమమ్ విషయంలో అంతకంటే తగ్గుతుందని మాకు గ్యారంటీ ఏమిటి? 26 రూపాయిల వరకు పెరిగితే అక్కడితో ఆగుతుంది అన్నారు. అప్పటికి 26 రూపాయిలు వుంటే వీటి సంగతేమిటి? ఎక్కడా ఆది తగ్గాలని లేదు. అందువలన ప్రభుత్వం యిప్పుడే—Whereever the exsting rates are beyond the maximum rate, they shall be reduced to this maximum rate అని పెడితే వారు మాకు యిచ్చిన వాగ్దానం ప్రకారం కొంతవరకు చేసినట్లు అవుతుంది. సెలెక్టు కమిటీలో వారు యిచ్చిన వాగ్దానం ప్రకారం యీ సమయంలోనైనా సరే యీ సవరణను ఒప్పుకోనడానికి అవకాశముంది. కనుక ఆవిధంగా చేయవలసిందిగా తమద్వారా వారిని కోరుతున్నాను.

(Mr. Speaker in the Chair)

వారు యిప్పుడు ఒప్పుకోవడం తమ prestige కు భంగకరమని అనుకొనవలసిన అవసరంలేదు, మరొక విషయం. ఇష్టం వచ్చినట్లుగాని ఏచెరువును బడితే ఆచెరువును డిస్లోర్ చేయకుండా శాసనసభయొక్క ఆమోదం పొందాలనే ప్రిన్సిపుల్ అంగీకరించినందుకు సంతోషం. అయితే పనికిమాలిన చెరువులన్నీ దీని క్రింద చేర్చడం న్యాయం కాదు. గరిష్ట పరిమితి 15 నుండి 20కు అంగీకరించమనండి. అలాగే యీ షెడ్యూలు నుండి ఏమైనా తీసివేయ దలచుకుంటే, తన యిష్టం వచ్చినప్పుడు తీసివేసి, కలపవలసి వచ్చినప్పుడు మాత్రం శాసనసభ ముందుకు వస్తే బాగుంటుంది. దీనిని ఒప్పుకొనడానికి ప్రభుత్వానికీ అభ్యంతరం వుండవలసిన అవసరంలేదు. ప్రభుత్వం యీ సవరణలలో కొన్నింటిని అయినా ఒప్పుకొనవచ్చును. దానివల్ల ప్రజలలో వారికి గౌరవం పెరుగుతుంది గాని తగ్గదు. అందువలన వారికి యిష్టం వచ్చిన వాటిని అంగీకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, నాలుగవ క్లాజుకు సంబంధించిన సవరణపై 18 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. చాలా విషయాలు చెప్పారు. కాని వారి ఉపన్యాసాల్లో repetition ఎక్కువగా కనిపిస్తున్నది

కొత్త విషయాలు అక్కడక్కడ చెప్పారు. నేను వారికి సమాధానం చెప్పేటప్పుడు కొంత repetition జరుగుతుందనుకుంటాను ఓనుక గౌరవ సభ్యులు నేను చెప్పిన విషయాలనే తిరిగి చెబుతున్నట్లుగా భావించకూడదు.

మిస్టర్ స్పీకర్ .— Repetition ను సాధ్యమైనంతవరకు avoid చేయడానికి ప్రయత్నించండి.

Please try to avoid repetition Meet some of the new points raised in the discussion

Sri T Nagi Reddy:— He did not give us a chance for new points to be raised.

Mr. Speaker — As far as possible, you avoid repetition,

Sri N Ramachandra Reddy:— Most of the amendments were discussed threadbere during the discussion at the Select Committee and even before also all those amendments were discussed.

షెడ్యూల్సులో చేర్చిన స్టోర్సుల గూర్చి చెప్పారు. అవి సక్రమంగా లేవని చెప్పారు నేను యిదివరకే మనవి జేశాను. ఎవరి ప్రాంతాలకి సంబంధించిన వాటిని వారు delete చేయమని అడగడం సహజం. సెలెక్ట కమిటీ చర్చలలో సుందరయ్యగారు assured water supply గూర్చి చెప్పారు. దానికి నేను సమాధానం చెప్పాను. అప్పుడు సుందరయ్యగారికి సంతృప్తి కలిగిందని చెప్పక తప్పదు. అయితే వారికి కలగవలసినంత కలగకపోతే కలగకపోవచ్చు గాని, కొంతవరకు కలిగిందని మాత్రం చెప్పగలను. ఐదారువేల సోర్సెస్ ఫస్ట్ క్లాసిఫికేషనులో వచ్చే వాటినికూడ తీసి రెండవ క్లాసిఫికేషనులోను, మూడవ క్లాసిఫికేషనులోను చేర్చడానికి ఏర్పాటు చేసుకున్నాము.

శ్రీ పి సుందరయ్య —అవి ఫస్ట్ క్లాస్ సోర్సెస్ క్రింద రాకూడదు. అట్లా చేర్చడం తప్పని చెప్పినప్పుడు మంత్రిగారుకూడ తెలుసుకొని మానేశారు. అందుకు వారికి ధన్యవాదాలు కాని అసలు చేర్చడమే తప్పు అనేదానికి సమాధానం ఏమిటి ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి —బిల్లు తయారు చేసేటప్పుడే ఏమీ లొసుగులు లేకుండా చేయాలంటే కష్టం, ఇప్పుడు బిల్లు పూర్తి కాలేదు. అన్నీ ఒక్కసారే చేయాలంటే సెలక్టు కమిటి అక్కరలేదు, వేరే అమెండుమెంట్సు కూడ అక్కరలేదు. వివిధ స్టేజెస్‌లో ప్రభుత్వం కన్విన్స్ అయినప్పుడల్లా అమెండుమెంట్సు తెచ్చుకోడానికి అవకాశం వుంటుంది. ఫస్ట్ రీడింగులో కావచ్చు. సెకండు రీడింగులో కావచ్చు. లేక, సెలక్టు కమిటిలో కావచ్చు. క్లాసిఫికేషనులో వున్నవాటిని చాలవరకు తీసేయాలని చెప్పారు. షెడ్యూల్సులో 79 మాత్రం చేర్చడం జరిగింది. కాపిటల్ అండ్ రెవిన్యూ అక్కౌంట్స్ మెయిన్‌టెయిన్ చేసిన తరువాత, అస్యూర్డ్ వాటర్ సప్లయి వుంటుందనుకున్న చోట — అటువంటివే చేర్చడం జరిగింది. అస్యూర్డ్ వాటర్ సప్లయి

వున్నప్పటికికూడ కొన్ని చేర్చలేదని ప్రతినియోజకవర్గానికి చెందినవారు చెబుతున్నారు. వాటినికూడ చేర్చుకోడానికి అవకాశం వచ్చినప్పుడు చేర్చడం జరుగుతుంది. తీసేయడానికి ప్రభుత్వానికి అధికారం యివ్వాలని ప్రతిపక్ష నాయకులు చెప్పారు. ఇదివరకే నేను అమెండుమెంటు తయారు చేయించాను. వారు సూచన యిచ్చివా, లేకపోయివా ప్రభుత్వమే ఆ అమెండుమెంటు తీసుకువస్తున్నది నిన్న ముఖ్యమంత్రిగారు, నేను కూడ హార్డ్‌షిప్ వున్నప్పుడు రిక్సిడర్ చేయడానికి అవకాశం వుంటుందని చెప్పాను. ఏదో రిబిడిగా శాసనం చేసుకుంటున్నాము, ఒక్క అడుగు అటూ యిటూ పోవడానికి వీలులేదు అనుకోడానికి అవకాశం లేదు. ఎప్పటికప్పుడు మార్పులు చేసుకోడానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వానికి షెడ్యూలులో చేర్చడానికి అధికారం అక్కరలేదు, తీసేయడానికే అధికారం కావాలన్నారు. దానికి కూడ ఒప్పుకుంటాం, ఫరవాలేదు. చేర్చుకొనేటప్పుడు కాగా ఆలోచించుకున్న తరువాతనే చేర్చుకొనే అవకాశం వుంటుంది. తీసేయడానికి సెటిల్‌మెంట్స్‌లో డిఫికల్టీస్ వున్నాగాని, హార్డ్ కేసెస్ వున్నాయనుకొన్నప్పుడుగాని ప్రభుత్వం ఆలోచించి సూనాయాసంగా చేయడానికని అమెండుమెంటుకూడ తయారు చేయించాము. ఆ సందర్భం వచ్చినప్పుడు నేను మూవ్ చేస్తాను.

ఒరిజినల్ బిల్లుకు సెలక్టుకమిటీనుంచి వచ్చిన బిల్లుకు తేడా—మొదట 28 రూపాయలుండేది 26 రూపాయలకు తగ్గినదా లేదా అనేది కూడ చూచుకోవాలి. దీనివల్ల మొత్తం ఎన్ని లక్షలు తగ్గిపోయిందో చూడాలి. కె. రామచంద్రా రెడ్డిగారో ఎవరోగాని కొన్ని లెక్కలు చెప్పారు ప్రతి చెరువు క్రింద ఇంత తగ్గింది, ఇంత పెరుగుతున్నది, యీ పన్నులు వేసినందు వల్ల ఇంత పెచ్చుగా పెరుగుతోంది అని లక్షలకొలదీ లెక్కలు చూపించారు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఎక్కాలతో—గుణించి పది ఏండ్లకు ఎంత పెరుగుతుందో చెప్పారు. దీనికి నేను ప్రత్యేకంగా చెప్పవలసినదేమీ లేదు పరిశ్రమలోని కార్యక్రమాల కొనసాగింపు గురించికూడ వేరే చెప్పనక్కరలేదు. దీనిని గురించి స్ట్రెస్ చేయవలసిన అవసరం లేదు. విశ్వనాధంగారు పన్ను భూమిపై వేస్తున్నారా లేక మనిషిమీద వేస్తున్నారా అన్నారు. ఎబిలిటీ టు పే అనేది చూచి వేస్తున్నారా అనికూడ అన్నారు. మనం పన్ను వేసేటప్పుడు అన్నీ కలిపే చూచుకోవలసి వుంటుంది. ఒక్క భూమే వుండి మనుషులు లేకపోతే కార్యక్రమం జరుగదు. అట్లాగే మనిషి వుండి భూమి లేకపోయినా జరుగదు. మనిషి శక్తి సామర్థ్యాలు కేంద్రీకరించి వ్యవసాయం చేస్తేనే ఫలితాలు వస్తాయి. గ్రేడెడ్ టాక్సేషనులో వుండే చిక్కులు, ఎగ్జంప్షన్‌లో వుండే చిక్కులు యిదివరకే మనవి చేశాను. అన్ని ఫాక్టర్స్‌కూడ ఆలోచించి వేసుకోవలసి వుంటుంది. మెట్ట భూములలో పంటలు పెచ్చుగా లేవన్నారు. మాగాణి భూముల విషయంలోకూడ అదే విషయం చెప్పి దానికి వేరే వాదన చేయడం న్యాయం కాదు. మాగాణి భూములలో కెమికల్ ఫర్టిలైజర్స్ మున్నగునవి వేసినప్పుడు పంటలు ఎక్కువగా పండుతాయనే విషయం అందరికీ తెలిసినదే. పంటలవల్ల 1956 నుంచి 1962 వరకు

నికరాదాయం లెక్కవేసుకుంటే పెరిగిందో లేదో తెలుస్తుంది. కాస్ట్ ఆఫ్ కల్టివేషను పెరిగిందన్నారు. వాస్తవమే. భూముల ధరలు పెరిగాయన్నారు వాస్తవమే. కాని నికరాదాయం పెరగలేదని ప్రతిపక్షంనుంచి వాదన వస్తోంది. సీడ్ ఫారం పెట్టడానికి ఒక్క ఎకరం భూమి కావాలంటే—800 రు లు ఆదాయం యిచ్చినా—ప్రభుత్వానికి లీజుకు యివ్వడం లేదు. జబ్బు భూములైతే ఏ రెండు వందల రూపాయల నికరాదాయమో వచ్చే పరిస్థితి నిజంగా వుంటే 800 రూపాయలు యిచ్చే ప్రభుత్వానికి సీడ్ ఫారం పెట్టుకోడానికి ఎందుకు యివ్వరు? డెల్టా ప్రాంతంలో ఒక ఎకరంకూడ దొరకడం లేదు. ఫిగర్సు చూస్తే నికరాదాయం పెరిగినట్లు తప్పకుండా తెలుస్తుంది. అన్ని రాష్ట్రాలకంటె మన రాష్ట్రంలో మాగాణి భూములకు సంబంధించినంతవరకు పంటలు పెరిగాయి, నికరాదాయం పెరుగుతోంది. పశ్చిమగోదావరి జిల్లాలో ఐ. ఎ. డి. పి. స్కీము వున్నది. ఒక రైతు మామూలుగా ఖర్చు చేసేదానికంటె కొంత ఎక్కువగా ఖర్చు చేసినట్లయితే ఎంత ఎక్కువ ఖర్చు పెడుతున్నాడో అంతకంటె ఎక్కువ ఆదాయం వచ్చినప్పుడు మాత్రమే అతను ఆ కొంత ఎక్కువైనా ఖర్చుపెట్టడానికి యిష్టపడతాడు. లేక అంతే ఆదాయం వస్తే హెచ్చుగా ఖర్చు పెట్టడు. కొద్దిమొత్తం ఎక్కువ ఖర్చు పెట్టితే ఆ రేషియోకంటె ఎక్కువ ఆదాయం వచ్చినప్పుడే మెన్యూర్స్ అవి 90 రు. లు, 110 రు. లు పెట్టి బ్లాక్‌లో కొని వాడతారు లేకపోతే అట్టి ఆసక్తి రైతులకు వుండదు. అది స్వాభావికం. తప్పకుండా నికరాదాయంలో మార్పు వస్తుంది, అన్నప్పుడే వేస్తారు. 1950 నుంచి 1951 వరకు పాడి కల్టివేషనుకు సంబంధించిన లెక్కలు చూస్తే దాదాపు 200 పాయింట్లు పెరిగినట్లు కనిపిస్తోంది. పాడీకి సంబంధించినంతవరకు ఆల్ ఇండియా ఎవరేజ్‌కంటె మన రాష్ట్రం ఏవరేజి పెరిగింది. మన రైతులు చక్కగా వ్యవసాయం చేస్తారనే ప్రతీతి వుంది. మాక్జిమంలో రెండు రూపాయలు తగ్గించారు కాని మినిమం ఎందుకు పెట్టారు. 20 రూపాయలు అనేదికూడ లేకపోతే బాగుండేది అన్నారు. 20 రూపాయలు అన్నప్పుడు సుందరయ్యగారు ఎన్నో గ్రేడెడ్ అమెండుమెంట్సు పెట్టారు. పది రూపాయల నుంచి ప్రారంభించి పెంచుకుంటూ 19 రూపాయల వరకు వచ్చారు 19 రూపాయల నేరైనా ఒప్పుకుంటే కనీసం ఒక్క రూపాయైనా తగ్గించామని చెప్పుకోడానికి వారికి వీలుంటుందనే ఉద్దేశంతో చేసినట్లుంది. వాదనకు బాగానే కనిపిస్తుంది. మొదటే మేము 15 రూపాయలు అని పెట్టితే, 14 రూపాయలకు ఒప్పుకోండి, కనీసం ఒక రూపాయైనా తగ్గించండి అనడానికి ఎప్పుడైనా అవకాశం వుంటూనే వుంటుంది. వారేకాదు, వారి స్థానంలో వుండే ప్రతివారు ఆ విధంగా వాదించవలసి వుంటుంది టాక్సేషను అన్‌ప్లజంట్ మెజర్ అనేది కనిపిస్తూనే వుంది. ఇది ఒప్పుకోకపోతే అది, అది ఒప్పుకోకపోతే ఇది అని చాల అమెండుమెంట్సు సుందరయ్యగారు తెచ్చారు. చిన్నవారిపై పన్నులు వేయాలి, పెద్దవారికి తగ్గించాలి అనే ప్రయత్నం చేశారనే వాదన చేశారు. డైరిలాండ్స్ విషయంలో పూర్తిగా స్పష్టం చేశాను.

Indebtedness ఎక్కువై పోయింది, మోసే శక్తి లేని రైతులపై వేయడం జరుగుతోందని చెప్పారు. దానికి కారణాలు నిన్న చెప్పాను ఈ డబ్బు అంతా ఎక్కడకు పోతోంది, రైతులకు సౌకర్యాలు ఇవ్వడానికే ఖర్చు అవుతోందని మనవి చేస్తున్నాను Poorer sections విషయమే తీసుకుంటే రైతులకంటే ఇంకా poorer sections ఉన్నాయి కూలీలున్నారు, ఎన్నోరంగాలలో వెనుకబడిన వారున్నారు. విద్యలేకుండా, ఇండ్లులేకుండా ఉన్నవారున్నారు. వారందరికి సౌకర్యాలు కలుగజేయాలి Socialistic pattern of society ని దృష్టిలో ఉంచుకునే వెనుకబడ్డ వర్గాలను ప్రాంతాలను అభివృద్ధి చేయాలంటే కొంతడబ్బు అవసరం. ప్రణాళికా కార్యక్రమాలు కొనసాగించాలంటే కొంత భారం వహించవలసి వస్తుంది. నిన్న ఈ వేళ పార్లమెంటు సభ్యుల సమావేశాలు జరుగుతూనేవచ్చాయి Self-generating economy కావాలని పరిస్థితులు బాగుచేసుకోవాలని ఆ సమావేశంలో అందరూచెబుతూనే వచ్చారు అన్ని సెక్టర్లపైన కొద్దో గొప్పో భారం వేసుకుని ఇంకా ఎక్కువ సౌకర్యాలు కలుగజేస్తేనే వ్యవసాయంలోను, అన్నిరంగాలలోను అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. 1956 నుంచి 1961 వరకు తెక్కవేసుకుంటే రెవిన్యూ account క్రిందనే Agriculture loans 10 కోట్ల రూపాయల వరకు ఇవ్వడం జరిగింది. ఇంకా co-operative loans ఉన్నాయి ఇతర డిపార్టుమెంటుల loans ఉన్నాయి. ఇవన్నీ ఎక్కడ నుంచి వస్తున్నాయి? ఇదివరకు షావుకార్లనుండి అధిక వడ్డీలకు అప్పు తెచ్చుకునే వారు ఈ విధంగా అప్పులు పొంద గలిగారు. రైతులు ఇబ్బందులు పడడం లేదని షావుకార్ల నుండి అధిక వడ్డీలకు అప్పులు తీసుకోవడం లేదని, అంతా మనమే సరఫరా చేస్తున్నామని నేను వాదన చేయడంలేదు. కాని కొంత వరకైనా స్థాయి పెరుగుతూ వచ్చింది. రైతులకు సౌకర్యాలు కలిగించడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రయత్నం చేస్తూనే ఉంది. దానిని అనుసరించే ఏ సంవత్సరాలలో పదికోట్ల రూపాయలు తక్కావి అప్పులు ఇవ్వడం జరిగింది. ఇంకా పెచ్చుగాసౌకర్యాలు కలుగజేయాలి క్రొత్త implements వస్తున్నాయి. వ్యవసాయ పద్ధతులలో వస్తున్నాయి మార్పులు కొద్దో గొప్పోమనం భరించక తప్పదు. అన్నిరాష్ట్రాలలోను ఆ విధంగా ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. దానిని అనుసరించే మనంభారం కొంతవరకైనా వహించవలసొంది. అన్నింటి కంటె ముఖ్యంగా నికరాదాయంలో మార్పువచ్చింది, అందుచేత వెనుకటి విధంగా resettlement ప్రకారం వేసుకున్న రేట్లలోమార్పు తీసుకురావాలి. కాలువకుమొదటనున్న భూములున్నాయి,tail-endలో ఉన్నాయి, డెల్టా క్రిందనేఉన్నవి ఉన్నాయి, saline lands ఉన్నాయి, perennial, non-perennial sources క్రింద ఉన్నాయి—అన్నింటికి ఇంత percentage increase చేస్తున్నామని అన్నారు, కొన్ని చోట్ల 400 %, 500 % increase అవుతోంది అనే వాదన తెచ్చారు దానికి సమాధానం చెప్పాను. సుందరయ్యగారు మరల repeat చేసారు. నేను మరల repeat చేయవలసి వస్తోంది. ఇదివరకు under-tax కాబడి ఏ మూడురూపాయలో ఉన్నవారికి రు 20 లు అవుతుందని అనుకుంటే నిజంగానే కనిపిస్తుంది. కాని under-tax ఉన్నప్పుడు wet land cultivate చేసుకొంటున్నప్పుడు, అందులో ఎంతలాభం

వచ్చినా 10 బస్తాలు పండినా 20 బస్తాలు పండినా ఇన్నిరోజులనుంచి under tax ఉన్నపుడు minimun కు పెంచేసరికి మనస్సుకు మరి కష్టంగానే కనిపిస్తుంది, దానికి దీనికి పోలిస్తే నేనేమీ సమాధానం చెప్పవలసిన అవసరం ఉండదు. R. tionalizalion చేయాలంటే 100 % చేయాలన్నా కొన్ని చిక్కులు లేకపోలేదు. ప్రయత్నం చేస్తూనే ఉన్నాము తెలంగాణా ప్రాంతంలోకూడ 100 % వేస్తున్నామని అంటే 100 % effect లోనికి వస్తుందా అనేది ఆలోచించాలి. రు 8 ల నుంచి రు. 22 లు వరకు రేట్లు తెలంగాణా ప్రాంతంలో ఉన్నాయి రు. 8 లు వుంటే మూడవ క్లాసిఫికేషన్‌లో వస్తే రు 12 లు పరకు పోతుందికాని రు. 12లకు దాటిపోయే అవకాశం లేదు-20 ఎకరాలులోపు ఆయకట్టు ఉండే చెరువులకు, రెండవ category చూస్తే నిజమాబాదు ప్రాంతంలో 17, 18 రూపాయలు కడుతున్నారు 100 % increase కావాలంటే రు. 34 లు కావాలికాని రు 26 లు వరకే పోతుంది. Tail end భూములు ఎన్నో ఉంటాయి. వాటికి ఆయకట్టు deve'opఅయితే మధ్యలోనే వస్తాయి. లేకపోతే tail end భూములకు మిగతా భూములను sluices పెట్టి regulation ఎందుకు చేస్తారు? మొదటఉన్న భూములకు tail endభూములకు సమానంగా నీరుసప్లైచేయాలనే సిద్ధాంతంలోనే, అలా పంపిణీ చేయడానికే sluices నంబర్లువేసి వాటిక్రింద ఎన్ని ఎకరాలుంటాయో చూపి regulation చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది. కనుక tail end కు నీరు రాదుఅనుకోవడానికి అవకాశం లేదు. Settled ఆయకట్టులో ఉన్న భూమికి tailend అయినా సరి సమానంగా నీరు ఇవ్వాలనేదే irrigation principles ఉద్దేశం, ఎక్కడైనా కాలువలు చెడిపోయో floods వచ్చో కొన్నింటికి నష్టం వస్తేరావచ్చును. వాటిని remodel చేసుకోవడం అనేది—

(శ్రీ) తెన్నేటి విశ్వనాధం —Tail end land కు మొగను ఉన్న lands కు yield లో ఎంత difference ఉంటుందో average చెప్పగలరా?

(శ్రీ) ఎన్.రామచంద్రారెడ్డి —Tail end అయినా మొదటఉన్నది అయినా, it depends upon the fertility of the land. నీరు సమానంగా ఇవ్వాలనేది ఉంది. ఎన్నో factors ఉంటాయి. వ్యవసాయదారుని శ్రమ ఉంటుంది. మొదలు నున్నవాడు సోమరిపోతుఅయి సక్రమంగా వ్యవసాయం చేయకపోతే, పెట్టుబడి పెట్టుకున్నా, పంట ఎక్కడనుండి వస్తుంది? Tail end నున్నవాడు fertilizers బాగావేస్తే తేడాకనిపించవచ్చు. It depends upon the human efforts, That is also one of the factors.

(శ్రీ) తెన్నేటి విశ్వనాధం .—అన్ని circumstances equal గా ఉంటే tail end land కు నీళ్లు వెళ్లడం ఎంత ఆలస్యం అవుతుంది? దానివల్ల yield పై ఎంత effect ఉంటుందో చెబితే బాగుంటుంది.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి —నీరు తొందరగానే పారుతుంది. సప్లై ఉంటే 10 మైళ్ల దూరం నీరు పోవాలన్నా తెల్లవారే సరికిపోతాయి కాలువలు తీసి ఉంచితే మధ్య ఆగవు అడ్డకట్టలు వేస్తేనే ఆగుతాయి. capacity, source ఉంటే తప్పకుండా పోతాయి.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం :—Theory కాదు నేనడిగేది. practice లో చెప్పండి తమరు రిపోర్టులనుబట్టి కృష్ణా గోదావరి డెల్టాల్లో మొగనున్న Lands కు tail end lands కు land similar అయినా, మనిషి similar అయినా yeild లో difference ఎంత వస్తుంది? ఏమైనా భోగట్టా ఉంటే ఇవ్వండి, లేకపోతే పరవాలేదు!

(శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి —భోగట్టా ఏమిటి? principle ప్రకారమే మనం ముందుకు పోతున్నాము. Practical గా అంటే ఏమిచెప్పను? సోమరి పోతు ఉంటే ఏమి పండుతుంది? ఎన్నో factors ఉన్నాయి; అన్నింటిని బట్టి production వస్తుంది. లేకుంటే వచ్చే అవకాశంలేదు. దానిని అనుసరించే షెడ్యూలుగో చేర్చబడిన వాటిలో మన experience లో ఏమైనా hard case వుంటే తప్పకుండా ఆలోచన చేసుకోవచ్చును దానినిఅనుసరించే అమెండుమెంటు తీసుకు వస్తున్నాము. తెలంగాణా ప్రాంతంలో ఎక్కడ హెచ్చుగా ఉన్నాయో అవి తగ్గడానికి అవకాశం సెలక్టు కమిటీలో చూపెట్టారు తరువాత దానిని clarify చేయాలని సుందరయ్యగారు అన్నారు నేను clarify చేసినపుడు వారు లేకుండ వచ్చును ఉద్దేశం అదే, That is the intention of the Government. మరల examine చేయిస్తాను. అవసరమయితే మూడవ రీడింగ్‌లో నైనా సవరణ తేవడానికి అభ్యంతరం లేదు Executive instructions ఇవ్వాలన్నా భేదాభిప్రాయం లేదు. షెడ్యూలులో వున్న maximum-rates కే పోయేటప్పుడు హెచ్చుగా ఉన్నవి తప్పకుండా తగ్గించబడతాయి.

(శ్రీ పి. సుందరయ్య —మీరు explanation ఇచ్చారు నా ఉపన్యాసం లోను చెప్పాను. ఆర్థిక మంత్రిగారు హామీఇచ్చారు. గోదావరి డెల్టాలో కొన్ని చోట్ల 37½ % పెంచినపుడు రు. 14-25 లు ఉంటూ వచ్చింది. అప్పటికి existing rate రు 12.25 లు ఉంది. అంటే though in the Act it was specifically stated that the maximum shall not exceed Rs. 13-50 హామీలు ఏమిఉన్నా law ప్రకారం additional assessment వేస్తే రు. 26 లు కంటె పెరుగకూడదు కాని అదివరకే ఎక్కువ వుంటే అట్లాగే ఉంటుందని interpretation వస్తుంది. Executive instructions కాకుండా ఇక్కడే సవరణ చేస్తే—

Sri N. Ramachandra Reddy .— I have no objection I will get it examined and see if there is any anomaly. There is no difference of opinion in that respect.

ఈ విధముగా వీటన్నిటి గురించి (శ్రీ లక్ష్మణదాసుగారు చెబుతూ వచ్చారు. మరమ్మత్తులకు ఎంత ఖర్చు పెట్టారో ఎవరూ చెప్పడంలేదు. అనంతపురం విషయం చెప్పినారు. Tanks ఉన్నాయి. వర్షంరానిదే చెరువునిండదు. చెరువు నిండనప్పుడు పంట పండనప్పుడు రెమిషన్సు ఇస్తూనే ఉన్నారు. ప్రత్యేకంగా రేట్లు వేసినంతమాత్రానపడదు. వ్యవసాయం చేసుకున్నప్పుడే పడుతుంది, చేయనప్పుడు పడదు. ఇంక maximum 26 రూపాయలు వున్నప్పుడు

దానిని దాటిపోవడానికి వీలులేదు. Second crop వేసినప్పుడు additional 1½ times అనగా 26 + 13 = 39 అవుతుంది గాని లేకుంటే వేస్తారా ఏమిటని అడిగితే నిన్ననే స్పష్టం చేశాము Maximum rate దాటిపోవడానికి అవకాశంలేదు. కనుక ఆ రేట్లు ఆవిధముగానే ఉంటాయి. చిన్న tanks విషయం వచ్చినప్పుడు గౌరవ సభ్యులు చెప్పారు, 12 + 6 = 18 ఒకేసారి చార్జి చేస్తారని. Maximum దాటిపోవడానికి వీలులేదు. రెండవ పంట పండించుకుంటే నే అదనపు 6 రూపాయలుగాని 18 రూపాయలుగాని 7½ times of the charge చేయడం జరుగుతుందిగాని వేరేవిధముగా జరుగదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) పి. సుందరయ్య.— నేను specific గా raise చేశాను Double crop wet అని రిజిష్టరు అయివుంటే నీరు మామూలుగా వదిలితే చాలు, సక్రమంగా పూర్తిగా పరిపోతుందా లేదా అనే విచక్షణ లేకుండా నీరు పైరులు పెట్టుకునే పరిస్థితి ఉన్నా లేకపోయినా రెండవ పంట పండినా పండకపోయినా double crop wet అని నమోదు అయితేచాలు తప్పనిసరిగా రెండవరేటు కట్టుకోవాలని interpretation ఉంది కాబట్టి instead of double crop wet you say "if second wet crop is raised" అనే సవరణ పెట్టాను మంత్రిగారి అభిప్రాయం అదే అయితే సవరణ అంగీకరించవచ్చు. కొంతమంది రెవిన్యూ ఆఫీసియల్సును అడిగినప్పుడు దానియొక్క అర్థం యిది. "Double crop అని రిజిష్టరు అయితే నీళ్ళు తీసుకున్నా మానినా తప్పకుండా పన్ను యిచ్చితీరాలి" అన్నారు రెండవ crop పండించుకున్నప్పుడు 50% అదనంగా యివ్వాలని సవరణ యిచ్చాను. మంత్రిగారి అభిప్రాయం అదే అయితే నా సవరణ అంగీకరించకపోయినా వేరే సవరణ తీసుకురావచ్చు.

(శ్రీ) యన్. రామచంద్రారెడ్డి.—ప్రాక్టీసులో కొన్ని చిక్కులుంటాయి. పండించుకోడానికి నీరే లేకుంటే అది వేరేసంగతి. లోకలైజేషను అయినప్పుడు క్రిందివారందరు, పైవారందరు పండించుకున్నప్పుడు మధ్య నేను చేయ లేదంటే ఎట్లా న్యాయం ఉంటుంది. దానిని తప్పకుండా చేసుకోవలసిన బాధ్యత కూడా ఉంటుంది నీరేలేదు, classification లేదు, పండించనేలేదు అన్నప్పుడు వేయరు. క్రిందివారు పైవారు పండించుకుంటున్నప్పుడు మధ్యవారుమాత్రం చప్పిడిగా కూర్చుంటే క్రిందినీరు పైనీరు పోతుంటే మధ్యవారు వ్యవసాయం చేయలేదు కనుక పన్ను వేయవద్దనడం అన్యాయం.

(శ్రీ) పి. సుందరయ్య — ఈరోజు ఏపైరుకూడా నీరు పెట్టుకోకుండా భూమిని బీడుగా పెట్టేవారు చాల అరుదు ఎందుకంటే అయకట్టు లోకలైజు చేసిన తరువాత పిల్లకాలువలు లేకపోనచ్చు భూమి soil సరిగా లేకపోవచ్చు. వ్యవసాయం చేసుకోలేక పోవచ్చు. ఇవన్నీ consider చేయకుండా రెండవ crop wet అయినది కాబట్టి తప్పకుండా పన్ను వేస్తాం అనే సిద్ధాంతం పోతుంది. రెండవ crop పెట్టుకుంటేనే వేసుకోవచ్చునని నా సవరణ.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి — ఉద్దేశ్యంలో భేదంలేదు. జమా బందీలు అవుతూ ఉంటాయి. కాలువలు లేకుండా వేయాలని ఉద్దేశ్యముకాదు. సక్రమంగా facilities ఉంటే పన్ను పడుతుంది. నేద్యం చేసుకోవలసిన బాధ్యత అతనిమీద ఉంటుంది అదనంగా నేద్యం చేసుకున్నప్పటికీ పడుతుంది. ఆఖరుకు fallow గా ఉంచినప్పుడు తప్పకుండా పన్ను పడుతుంది. అయితే యింకో విషయం శ్రీ సుందరయ్యగారు నెలచిచ్చారు. శ్రీ నారాయణ రెడ్డిగారుకూడా అదేచెప్పినట్లు కనబడుతోంది. Dry component, Consolidated wet ఉంది, Irrigated dry వేరే ఉంది; అనంతరామన్ కమిటీ సిద్ధాంతాల ప్రకారం మొత్తం Consolidated wet ను split up చేస్తే బాగుంటుంది అన్నారు. అనంతరామన్ కమిటీ రిపోర్టు principle ను అందరూ ఒప్పుకోవచ్చు. దానికి ఉండే శ్రమకు తగిన లాభంలేదు. కాలయాపనచేయడం అవుతుంది. ఎన్నో రిజిస్టర్లను, నేశ్వారీలను పూర్తిగాతిప్పించాలి. ఇవన్నీ administrative difficulties ఉన్నాయి కనుక కేవలం యిప్పుడు దానిని అమలులో పెట్టడానిని అవకాశంలేదు. ముందు ముందు జాయింటు పట్టాల విభజన కార్యక్రమాలున్నాయి. ముందు ముందు చేసుకొనడానికి అవకాశం తప్పకుండా ఉంటుంది. Principle ప్రకారం అక్కడక్కడ లోపాలుంటే సరిదిద్దే ప్రయత్నం చేసుకోవచ్చు. అయితే ఒకచోట చెరువు క్రింద irrigated dry ఉండి వేరే consolidated wet ఉండి డెల్టాస్ కాని వేరే చెరువుల క్రింద ఉన్నప్పుడు differentiation కనబడుతుంది. ఎట్లా దీనికి సమాధానం చెప్పాలి. శ్రీ సుందరయ్యగారు dry rate ఎంత ఉన్నప్పుడు ఏ విధముగా calculate చేస్తారు. 4 రూపాయలు ఉంటే 75 % increase అంటే 7 రూపాయలవుతుంది. దానికి 15 రూపాయలు water rate కలుపుతే ఎంత అవుతుంది. Dry rate మీద ఆధారపడి ఉన్న anomalies ఉన్నాయి. అంటే యిప్పుడుకూడా anomalies లేకపోలేదు. గ్రామ కక్షలు దానినుంచి పెరుగుతాయంటే గ్రామ కక్షలు పెంచదలచుకున్నప్పుడు ఎప్పుడయినా పెరుగుతాయి. కేవలం దానినుంచే కాదు. క్రొత్త anomalies వస్తున్నాయంటే పాత anomalies కూడా ఉన్నాయి. Irrigated dry లోను cognsolidated wet లోనూ anomalies యిప్పటికీ ఉండనే ఉన్నాయి. 4 రూపాయలు dry rate, 75 % increase కలిపి 7 రూపాయలు అయినప్పుడు దానికి water rate 6½ ఉన్నది 13 రూపాయలు అయినది 13 + 7 = 20 రూపాయలు రానేవస్తాయని minimum ఆ విధముగా dry కూడా 20 రూపాయలవరకు పోవడానికి అవకాశం ఉంది Dry component పూర్తిగా తక్కువ ఉన్నప్పుడు anomalies కొంతవరకు కనిపిస్తున్నది. 4 రూపాయలుగాని dry rate 8 అణాలున్నప్పుడు 75 % increase అయితే 15 రూపాయలు water rate కలుపుకొంటే కొన్నిచోట్ల anomalies కనిపించవచ్చు. Anomalies యిప్పుడుకూడా ఉన్నాయి. 20 రూపాయలు పెట్టడానికి కారణం ఏమిటి, 20 రూపాయలు minimum తీసిపారేయండి, 100 % increase అంటే అప్పటికికూడా ప్రభుత్వం తృప్తిపడలేదు, minimum తీసిపారేయండి అంటే సిద్ధాంతం ప్రకారం బాగానే ఉంది. క్రొత్త ప్రాజెక్టుల

కట్టుకుంటున్నాం వాటికి water rate 15 రూపాయలు యిప్పుడు charge చేయిబోతున్నాం, ఈ మధ్య execution లో ఉన్న ప్రాజెక్టులకు water rate 15 రూపాయలు తీసుకుంటూనే ఉన్నాం. Tail end lands ఉన్నాయి. 50 సంవత్సరాలనుంచి పండించుకొనే భూములున్నాయి వాటికి మూడు రూపాయలు ఉంచండి అంటే న్యాయం ఎక్కడ ఉంది దీనికి దానికి పోల్చడానికి అవకాశంలేదు. Salinity ఉంది. దానిని తగ్గించడానికి ఏమి ప్రయత్నం చేసుకుంటున్నామా, పంటలు పండుతున్నాయా, లేదా, salinity తీసిపారేయడానికి అవకాశంలేదా, salinity అట్లానే ఉందా, 8 బస్తాలు పండేవి అట్లానే ఉంటున్నాయా, ఎక్కువగా పండుతున్నాయా అని ఆలోచన చేస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. 15 రూపాయలు మనం క్రొత్త ప్రాజెక్టుల క్రింద వేసుకుంటున్నాము, దానిని అనుసరించే యిప్పుడు వేరే యీ బిల్లుకి సంబంధం కాకపోయినా irrigated dry లో objections ను call for చేస్తూ notification చేశాము 15 రూపాయలు maximum పెట్టకూడదా అనుకున్నాము Tail end lands ఇన్ని సంవత్సరాలనుండి వ్యవసాయం చేసుకుంటున్నప్పుడు కనీసం 20 రూపాయలు వేయడానికి justification ఉందా లేదా ఆలోచించాలి కొంత under-taxed land ఉంది, దానిని పైలెవెలుకు తీసుకొని రావడానికి rationalize చేసుకున్నప్పుడు అనంతరామన్ కమిటీ రిపోర్టు గురించి శ్రీ నారాయణరెడ్డిగారు quote చేసినారు. తెలంగాణా పరిస్థితి చెప్పినారు. అక్కడ 20% పెంచు చేయండి, 100% అంటే effect లో లేదు కొన్ని ప్రాజెక్టుల క్రింద ఫస్టు క్లాసులో వచ్చినవాటికి వస్తుంది కాని మిగతావాటికి 100% రావడంలేదు. Maximum 30%, 40%, 50% వస్తుంది గాని 100% effect లోకి రావడంలేదు. ఆంధ్ర ప్రాంతంలో తరాలు తక్కువ తరాలు 100% increase అన్నారుగాని minimum పెట్టినా 300% లేకుంటే 400% increase అవుతుందనే వాదన వాదనకు బాగానేఉంది కాని ఇవన్నీ చూసుకొన్నప్పుడు తప్పకుండా minimum reach అయితే కొంత న్యాయం లేకపోలేదా, ఉంది అన్నవిషయం ఆలోచించిన తరువాతనే minimum ఏర్పాటు చేయడం జరిగింది మిగతా sources కష్టం అనుకున్నవి, water supply సక్రమంగా లేవు అనుకున్నవి తీసివేసి రెండు classifications బదులు మూడు classifications ఆ విధముగా చేర్చడం జరిగింది. పెడ్యూలులో ఆ విధముగా 79 sourcess చేర్చడం జరిగింది. దానిలో 200 ఎకరాలున్నాయి. 60 ఎకరాలున్నాయని చాలామంది చెప్పారు. ప్రాజెక్టులు అయినవి చేర్చినాము. Process of development లో ఉండి కొన్ని projects ఈ మధ్యనే అమలులోకి వచ్చాయి ప్రతిచెరువుకు ఎంత ఆయకట్టువుంది. ప్రతిప్రాజెక్టుక్రింద ఎంత ఆయకట్టువుంది; ఎంత develop అయినది అన్ని వివరాలు ఇచ్చాము. కొత్తగా develop అయిన ప్రాజెక్టు దీనిలో చేర్చకూడదు అనేవిషయము న్యాయము కాదు. ఎట్లా అయితే Water charge రు. 15 లు చేసుకొంటున్నామో ఆ దృష్టితోనే

ఆలోచించి Schedule లో చేర్చడం జరిగింది, Schedule లో hard cases వున్నవి అనుకొంటే మార్పుచేసుకొనడానికి అవకాశము వుండనే వుంటుంది. గోదావరి, కృష్ణా, K C. Canal అటువంటివి 4, 5 తప్ప మిగిలినవన్నీ Schedule లోనుంచి తీసివేయాలని చెప్పారు. Tai lend lands ను ఇందులోనుంచి తీసివేయాలని అన్నారు. అందరి వాదముకూడ మొత్తము తీసివేయాలనే చోటకు వచ్చింది అది ఎట్లా సాధ్యము అవుతుంది. రెండవ తరగతిని, మూడవ తరగతిని పెట్టుకొన్నాము. Resources ను పెంచుకొన్నప్పుడు కొంతయినా భారము వహించవలసి వుంటుంది కాబట్టి గౌరవ సభ్యులు ఇచ్చిన అమెండు మెంట్సు అన్నింటిని withdraw చేసుకోవాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

(శ్రీ తెన్నేటి విశ్వనాధం:—మంత్రిగారు చెప్పినది ఏమాత్రం సంతృప్తికరముగా వున్నా తప్పకుండా withdraw చేసుకోడానికి సిద్ధమే. కాని మా పాట అంతా ఒక విధముగా వుంది ఆయన పాట అంతా ఒక విధముగా వుంది. ఎనిమిదవ తరము, 14వ తరము under taxed అంటున్నారు. కాబట్టి 8వ తరము tax కు upgrade చేస్తున్నారు. 14వ తరము భూమికి రు. 8/— లుంచే, మొదటి తరము భూములకు రు. 18/— లు వుంది. 14 వ తరం under taxed అనే ఒక కొత్త సిద్ధాంతము వచ్చింది. ఏ మాత్రం withdraw చేసుకొనడానికి ఇష్టము లేదు.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మంత్రిగారు బిల్లును withdraw చేసుకొంటే మేము amendments ను withdraw చేసుకొంటాము

Mr Speaker:—It is easy for a man to lead a horse to the pond, but it is difficult to make it drink when it does not want to drink. It applies to both. You are not prepared to be convinced, they are not prepared to be convineed. Let them be put to vote and decided. I am putting the amendments to the vote of the House.

The question is.

Add the following explanation to the proviso to clases 8 —

"An additional assessment only at the rate of ten percent shall be levied in the case of wet lands under the irrigation resources receiving supply of water only for 8 months in Telangana region and in the case of wet lands under the projects constructed after 1947 and the wet lands in the case of which enhancement of assessment have been made during that period in the Andhra region"

The amendment was negatived

Mr Speaker:—The question is.

"Delete sub-clause (*i*) and proviso in Clause

The amendment was negatived.

Mr Speaker: The question is for sub-clause (*i*) substitute the following:

"In the case of Wet land which receives supply of water from any Government source of irrigation specified in the Schedule, in lieu of the standard or land revenue assessment as the case may, be the dry rate of assessment of similar classification in the local area shall be calculated and the provisions of section 3 shall be applied hereto.

Provided that where such land is a single crop wet land an additional water rate of Rs 15/— per acre and in the case of a double crop wet land an additional water rate of Rs. 22 50 per acre shall be levied and collected from the person liable to pay the assessment so, however, that in the case of single crop wet land the additional assessment together with the assessment calculated as per the main clause shall not exceed Rs 23 per acre and in the case of double crop wet land shall not exceed Rs 34.50 np per acre"

The amendment was declared to have been negatived

Sri K Narayana Reddy pressed for a division.

The House dedvided Ayes—69,Noes—135, neutrals nil.

The amendment was negatived.

Mr Speaker —The question is

"In sub-clause of (*i*) of Clause 4 after words 'from any Government source of irrigation' insert the words 'except in cases where dry-cum wet cultivation is undertaken'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute the figures and words "1% on 10 acres

The amendments were negatived.

Mr Speaker ·--The question is ·

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute the figures and words "1% on 5 acres'.

The amendment was declared to have been negatived.

Sri P Sundadarayya pressd for a division.

The House divided, Ayes 19, Noes.—135 neutrals nil.

The amendment was negatived.

Mr. Speaker ·—The question is:

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute the figures and words "1% on 2 acres".

The amendment was negatived

Mr. Speaker:—The question is

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute the figures and words '1% on 1 acre''

The amendment was declared to have been negatived

Sri P Sundarayya Presed for a division.

The House divided Ayes—70 Noes 136, neutrals Nil.

The amendment was negatived.

Mr Speaker —The question is .

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '10% on 100 acres'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '10% on 5 acres'

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '10% on 2 acres.'

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '10% on 1 acre '

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '20% on 10 acres'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '20% on 5 acres'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '20% on 2 acres'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '20% on 1 acre'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '25% on 10 acres.'

In sub-clause (*i*) for the words (One hundred per cent' substitute he figures and words '25% on 5 acres'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '25% on 2 acres'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '25% on 1 acre'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '33 1/3% on 10 acres'

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '33 1/3% on 5 acres'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '33 1/3% on 2 acres'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '33 1/3% on 1 acre".

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '50% on 10 acres'.

In sub-clause (*i*) for the words 'One hundred per cent' substitute he figures and words '50% on 5 acres'.

In sub-clause (i) for the words 'One hundred per cent' substitute the figures and words '50% on 2 acres'.

In sub-clause (i) for the words 'One hundred per cent' substitute the figures and words '50% on 1 acre'.

The amendments were negatived

Mr. Speaker —The question is

In sub-clause (i) for the words 'One hundred per cent' substitute the figures and words '50% '.

The amendment was declated to have been nagatived Sri P Sundarayya pressed for a division

The House divided Ayes 70 Noe 136,neutrals · nil,
The amendment was negatived.

Mr. Speaker :—The question is ·

In sub-clause (i) for the words 'One hundred per cent' substitute the figures and 'words 75 .'

The amendment was negatived·

Mr Speaker :—The question is

In sub-cause (i) Clause 4 delete the words 'after the word 'schedule' and substitute the following :

"at rates not exceeding the following .

Size of holding.		*Additional enhancement.*
for holdings between 1 and 6 acres	..	Nil
for holdings between 7 and 12 acres	..	10 per cent.
for holdings between 13 and 18 acres	..	20 per cent.
for holding over 19 and above	..	25 per cent.

Tne amendment was declared to have been negatived.

Sri T. Viswanatham prassed for a division.

The House divided.

Ayes 70 , Nos. 137 ; Neutrals—Nil.

The amendment was negatievd.

Mr. Speaker The question is .

For the words ' One hundred per cent ' substitute the words Twenty-five percent '.

For the words ' One hundred per cent ' substitute the words fifty pyer cent '.

For the words 'One hundred per cent' substiute the words 'twenty per cent'.

For the words 'One hundred per cent' substitute the words, 'thirty three and one third per cent'.

For the words 'One hundred per cent', substitute the words, 'forty per cent'.

For the words 'One hundred per cent', substitute the words 'thirty seven and half per cent'

For the words 'One hundred per cent', substitute the words 'Seventy-five per cent'.

For the words 'One hundred per cent', substitute the words, 'ten per cent'.

For the words 'One hundred per cent', substitute the words, 'twenty per cent'.

For the words 'one hundred per cent' substitute the words 'twenty five percent.'

For the words 'one hundred per cent' substitute the words 'thirty percent'

For the words 'one hundred per cent' substitute the words 'forty percent.'

For the words one hundred per cent, substitute the words 'fifty percent'

For the words 'one hundred per cent' substitute the words 'sixty percent.'

For the words one hundred per cent' substitute the words 'seventy percent.

For the words 'one hundred per cent' substitute the words 'seventy five percent.'

For the words 'one hundred per cent' substitute the words 'eighty per cent.'

For the words 'one hundred per cent' substitute the words 'ninety per cent.'

In clause 4 delete sub-clause (1) and the proviso.

In sub-clause (1) of Clause 4 for the words 'one hundred per cent' substitute the words 'thirty three and one third.'

The amendments were negative.

Mr. Speaker. The question is:

In the proviso to sub-clause (i) of Clause 4 for the words "rupees twenty" substitute the words 'rupees ten."

The amendment was declared to have been negatived. Sri P. Sundarayya pressed for a division. The House divided. Ayes. 70, Noes: 187; Neutrals· Nil.

The amendment was negatived.

Mr Speaker :—The question is :

In the proviso to sub-clause (1) of Clause 4 for the words 'rupees twenty', substitute the words " twelve "

The amendment was negatived.

Mr. Speaker —The question is :

In the proviso to sub-clause (1) of Clause 4 for the words ' rupees twenty " substitute the words ' rupees fifteen "

The amendment was declared to have been negatived

Sri P. Sundarayya pressed for a division.

The House divided. Ayes. 70, Noes· 137; Neutrals Nil.

The amendment was negatived.

Mr Speaker ·—The question is ·

In the proviso to sub-clause (1) of Clause 4 for the words " rupees twenty " substitute the words " rupees eighteen "

Mr Speaker —The question is :

The amendment was negatived.

In the proviso to sub-clause (1) of Clause 4 for the word "twenty six," substitute the words " rupees fifteen."

The amendment was declared to have been nagatived.

Sri P. Sundarayya pressed for a division.

The House divided.

Ayes · 70, Noes . 137, Neutrals . Nil.

The amendment was negatived.

Mr. Speaker —The quest on is .

In the provise to sub-clause (1) of Clause 4 for the words " rupees twenty-six " substitute the words ' rupees eighteen."

The amendment was nagatived

Mr. Speaker ·—The question is:

In the proviso to sub clause (1) of clause 4 for the words rupees twenty six " substituce the words " rupees twenty "

The amendment was declared to h ve been negatived.

Sri P. Sundarayya pressed for a division.

The House divided.

Ayes· 70; Noes 137; Neutrals: Nil.

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

In the proviso to sub-clause (i) of Clause 4 for the words "rupees twenty-six" substitute the words "rupees twenty two"

In the proviso to sub clause (ii) of Clause 4 for the words "rupees twenty-six" substitute the words "twenty four".

Delete the proviso in sub-clause (i) of Clause 4

For sub-clause (i) of Clause 4, substitute the following —

"The maximum additional assessment should be fifty in the case of single crop wet land and rupees twenty-five in the case of double crop wet land"

To the proviso sub-clause (i) of Clause 4, substitute the follwoing :—

"In the case of wet land which receives supply of waters from any Government source of Irrigatoin specified in the Schedule at the rate of fifty per cent of the standard assessment or the Land Revenue Assessment as the case may be payable for the fasli year for that land"

"Provided further that in all cases the total land tax shall always accord in proportion to the tax which he would be liable to pay if his surplus net income were income subjected to tax under the income-Tax Law"

In the proviso to sub-clause (*i*) of clause 4 for the words "less than Rs 20 or exceed Rs 26" substitute the words "less than Rs 15 or exceed Rs 20"

In the proviso to sub-clause (*i*) of clause 4 for the words "Rs 20 or exceed Rs. 26" substitute the words "Rs 14 or exceed Rs. 18".

In the proviso to sub clause (*i*) of clause 4 delete the words "be less than Rs 20 or"

In the proviso to sub-clause (*i*) of clause 4 for the words "be less than Rs 30 or exceed Rs 39" substitute the words "be less than Rs 20 or exceed Rs. 25".

In the proviso to sub-clause (*i*) of clause 4 for the words "be less than Rs 30 or exceed Rs 39" substitute the words "be less than Rs 21 or exceed Rs 27"

Add the following at the end of the proviso to sub-clause (*i*) of clause 4 "inclusive of the cess like land cess and Educational cess etc."

In the proviso to sub-clause (*i*) of clause 4 for the words "be less than Rs 30 or exceed Rs. 39" substitute the word "be less than Rs 25 or exceed Rs 30"

The amendments were negatived.

Mr. Speaker :—The question is :

In item (*i*) after the words " from any Government source of irrigation" specified in the schedule, insert the words, for from any tank fed by such source."

The Motion was adopted

Th House divided : Ayes: 137; Noes: 70; Neutrals: Nil.

The Motion was adopted.

Mr. Speaker:—The question is :

In the proviso to sub-clause (*i*) of Clause 4 for the words " in the case of double crop wet land ", substitute the words " of a second wet crop is raised "

The amendment was declared to have been negatived

Sri P Sundarayya —Pressed for a divison. The House divided, Ayes 70; Noes 137, Neutrals Nil.

Sub- Clause (*ii*) of clause 4

The amendment was negatived.

Sri A Venkateswara Rao:— I beg to move :

Delete sub-clause (*ii*) of clause 4

Mr Speaker —Amendment moved.

Sri Tenneti Viswanatham :—I beg to move.

For sub-clause (*ii*) of clause 4 substitute the following:

" In the case of wet land other than that specified in clause (*i*(or clause (*iii*) at rates not exceeding the following.

Size of holding		*Additional enhencement*
For holdings between 1 to 6 acres	..	Nil.
For holdings between 7 and 12 acres	..	5%
For holdings between 13 and 18 acres	..	10%
Over 19 acres and above	..	15% and above.

Mr. Speaker :—Amendment moved.

Sri K. V. Narayana Reddy :—I beg to move

For the existing sub-clause (*ii*) of clause 4, substitute the following:—

" In the case of wet land other than that specified in clause (*i*) or clause (*iii*) in lieu of the standard assessment or land Revenue

assessment, as the case may be, the dry rate of assessment of similar classification of dry lands in the local area shall be calculated and the provisions of section 3 shall be applied thereto

" Provided that where such land is a single crop wet land an additional water rate of Rs 7 per acre and where land is a double crop wet land an additional water rate of Rs 10 50 np shall be levied and collected from the persons liable to pay the assessment So, however, that in the case of single crop wet land the additional assessment together with the assessment calculated as per the main clause shall not exceed Rs 12 per acre and in the case of double crop wet land shall not exceed Rs. 18 per acre "

Mr Speaker —The Amendment moved.

Sri P Sundarayya — I beg to move

In sub-clause (*ii*) of clause 4 for the words "one hundred percent" substitute the figures and words " 1 percent on 10 acres "

Mr Speaker '— Amendment moved

Sri P Sundarayya — I beg to move

In sub-clause (*ii*) of clause 4 for the words "one hundred percent" substitute the figures and words " 1 percent on 5 acres "

Mr Speaker.— Amendment moved.

Sri P Sundarayya — I beg to move

In sub-clause (*ii*) of clause 4 for the words "one hundred percent" substitute the figures and words " 1 percent on 2 acres "

Mr. Speaker.— Amendment moved

Sri P Sundarayya.— I beg to move

In sub-clause (*ii*) of clause 4 for the words "one hundred percent" substitute the figures and words " 1 percent on 1 acre "

Mr Speaker:— Amendment moved

